


www.aksharamtelugudaily.com

# సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

శనివారం 27 జనవరి 2024 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 06 సంచిక : 311 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## పల్లా రాజేశ్వర్ రెడ్డి కుటుంబంపై భూ కబ్జా కేసు నమోదు



2లో..

# ప్రజలే పాలకులు

## జవాబుదారీతనంతో పని చేస్తాం..రేవంత్ రెడ్డి

హైదరాబాద్, జనవరి 26 (అక్షరం న్యూస్)

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాసంలో రిపబ్లిక్ డే వేడుకలు నిర్వహించారు. సీఎం రేవంత్‌రెడ్డి జాతీయ జెండాను ఎగరేశారు. 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశం మొత్తం గణతంత్ర దినోత్సవ శోభతో కళకళలాడుతోందని అన్నారు. రాజధాని ఢిల్లీతోపాటు ప్రధాన నగరాలన్నీ విద్యుత్ కాంతుల్లో వెలిగిపోతున్నాయ్ అని తెలిపారు. ప్రజాస్వామిక పాలన ద్వారానే రాజ్యాంగం ఆశించిన లక్ష్యాలు అన్ని వర్గాల ప్రజలకు అందుతాయని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి అన్నారు. స్వేచ్ఛా స్వాతంత్ర్యం, సౌభ్రాతృత్వంతో పాటు అందరికీ న్యాయం అందాలనే మన భారత రాజ్యాంగ స్ఫూర్తి ఇప్పటికీ, ఎప్పటికీ ప్రపంచ దేశాలకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజున జరుపుకునే ఈ పండుగను ప్రజలందరూ సగర్వంగా జరుపుకోవాలని అన్నారు.

మిగతా 2లో..



## ప్రజా ప్రభుత్వం పని తీరు భేష్

### రేవంత్ సర్కార్ కు గవర్నర్ ప్రశంసలు



● 2లో

# గవర్నర్ పక్షపాత వైఖరిని ప్రజలు గమనిస్తున్నారు

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

హైదరాబాద్, జనవరి 26 (అక్షరం న్యూస్)

గవర్నర్ వ్యవహరిస్తున్న పక్షపాత వైఖరిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమం కోసం కొట్లాడిన దాసోజు శ్రవణ్, ఎరుకల సామాజిక వర్గానికి చెందిన సత్యనారాయణను గత ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తే.. రాజకీయపరమైన సంబంధాలు ఉన్నాయని చెప్పి వారి అభ్యర్థిత్వాన్ని గవర్నర్ తిరస్కరించారని విమర్శించారు. కానీ ఇప్పుడు ఒక పార్టీ అధ్యక్షులుగా ఉన్న కోదండరాంను ఎలా ఆమోదిస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వం నుంచి లెటర్ రాగానే ఆగమేఘాల మీద ఎలా సంతకం చేశారో గవర్నర్ చెప్పాలని డిమాండ్ చేశారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా తెలంగాణ భవన్‌లో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న శ్రవణ్, సామాజిక ఉద్యమంలో పాల్గొన్న సత్యనారాయణకు

మిగతా 2లో..



## టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మహేందర్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 26 (అక్షరం న్యూస్)

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్‌రెడ్డి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు సెక్రెటరీ అనితారామచంద్రన్ శుభా కాంక్షలు తెలిపారు. అనంతరం సభ్యులుగా పాల్వాయి రజనీకు మారి, అనితారాజేంద్రతో మహేందర్‌రెడ్డి

మిగతా 2లో..




## రిపబ్లిక్ డే వేడుకల్లో అపశృతి..

### విద్యుత్ వైర్లు తగిలి ఇద్దరు యువకులు మృతి

ములుగు, జనవరి 26 : గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విషాదం చోటు చేసుకుంది. పతాకా విష్క రణ చేస్తుండగా జెండా పైపునకు విద్యుత్ వైర్లు తగిలి ముగ్గురు యువ కులు విద్యుత్ షాక్ కు గురయ్యారు. వారిలో ఇద్దరు మృతిచెందగా, మరొకరు మృత్యువుతో పోరాడుతున్నారు.

మిగతా 2లో..



## 231 మంది ఖైదీలకు విముక్తి



● 2లో

## రెండున్నర నెలల్లో 13 పులులు మృతి

మహారాష్ట్ర, తెలంగాణ అటవీ అధికారుల్లో కలవరం
స్థానికులు విషప్రయోగాలకు దిగడంపై ఆందోళన
ఉమ్మడి కార్యాచరణతో అడ్డుకోవాలని నిర్ణయం

● 2లో



## ఇటు.. రాజ్‌భవన్‌లో 'ఎట్ హోం'.. అటు మాటల యుద్ధం..!

హైదరాబాద్, జనవరి 26 (అక్షరం న్యూస్)

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మొదటిసారి రాజ్‌భవన్‌లో ఎట్ హోం కార్యక్రమం జరుగుతోంది. గణతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర గవర్నర్ తమిళిసై ఆతిథ్యం ఇవ్వగా.. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు, పలువురు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఏటా స్వాతంత్ర్య దినోత్సవం, గణతంత్ర దినోత్సవం రోజున రాష్ట్రంలోని ప్రముఖులను గవర్నర్ రాజ్‌భవన్‌కు ఆహ్వానించి తేనీటి విందు ఇవ్వడం ఆనవాయితీగా వస్తోందన్న విషయం తెలిసిందే. అయితే ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ గానీ..

మిగతా 2లో..



## త్వరలోనే నేనూ ప్రజల్లోకి వస్తా.. : కేసీఆర్

హైదరాబాద్, జనవరి 26 (అక్షరం న్యూస్)

త్వరలోనే ప్రజల్లోకి వస్తానని భారత రాష్ట్ర సమితి అధ్యక్షుడు కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రకటించారు. కేసీఆర్ అధ్యక్షతన ఎర్రవెల్లిలోని వ్యవసాయక్షేత్రంలో శుక్రవారం బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరిగింది. ఈ నెల 31 నుంచి పార్లమెంట్ సమావేశాలు జరుగనున్న విషయం తెలిసిందే. ఫిబ్రవరి ఒకటిన కేంద్రం పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశపెట్టనున్నది. ఈ సందర్భంగా కేసీఆర్ బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం నిర్వహించారు. భేటీకి రాజ్యసభ, లోక్‌సభ ఎంపీలతో పాటు వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరయ్యారు. సమావేశాల్లో అనుసరించాల్సిన

మిగతా 2లో..



## జగన్ అన్న పాలనను ఎండగడతా

### ఏపి రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



● 2లో

# ప్రజా ప్రభుత్వం పని తీరు భేష్

తెలంగాణ అభివృద్ధిలో ప్రపంచంతో పోటీ పడేలా, సంక్షేమంలో సరికొత్త అధ్యాయాన్ని లిఖించేలా రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పట్టుదలతో ముందుకు సాగుతోందని గవర్నర్ తమిళిసై అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా హైదరాబాద్ నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో జాతీయ పతాకాన్ని ఆమె ఎగురవేశారు. అంతకుముందు గవర్నర్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి, అధికారులు స్వాగతం పలికారు. పోలీసులు, సైనికుల నుంచి గవర్నర్ గౌరవ వందనం స్వీకరించారు.

అనంతరం ఆమె మాట్లాడుతూ, " ప్రజా ప్రభుత్వం కొలువుదీరిన క్షణం నుండి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యాచరణ మొదలైంది. ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలు ఇప్పటికే అమలులోకి వచ్చిన విషయం మీకు తెలుసు. దీనిలో భాగంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో ఇప్పటి వరకు 11 కోట్ల పైబడి మహిళా సోదరీ మణులు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని ఉపయోగించుకోవడం ఎంతో సంతోషకరం. మిగిలిన గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేసి ప్రజల మొఖాలలో ఆనందం చూడాలన్నది ప్రభుత్వ లక్ష్యం. గత పాలకుల నిర్వాకంతో ఆర్థిక పరిస్థితి చిన్నాభిన్నంగా మారినా, వ్యవస్థలు గాడి తప్పినా అన్నింటినీ సంస్కరించకుంటూ, సరిదిద్దుకుంటూ ముందుకు వెళుతున్నాం. ప్రజా ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ప్రజా సంక్షేమమే. . ప్రజల ఉద్యమ ఆకాంక్షలే ఈ ప్రభుత్వ ప్రాధాన్యాలు. ప్రతి అర్హుడికి సంక్షేమ ఫలాలు అందించడం ప్రభుత్వ బాధ్యత.. అని పేర్కొన్నారు.

## 231 మంది ఖైదీలకు విముక్తి

హైదరాబాద్ : వివిధ జైళ్లలో సుదీర్ఘకాలంగా శిక్ష అనుభవిస్తున్న ఖైదీల్లో సత్ప్రవర్తన కలిగిన 231 మంది ఖైదీలను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ సిఫారసు మేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. జైలు నుంచి విడుదల కానున్న వారిలో 212 మంది జీవితకాల ఖైదీలు ఉండగా.. ఇతర శిక్షలు అనుభవిస్తున్న ఖైదీలు 19 మంది ఉన్నారు.

గణతంత్ర దినోత్సవం సందర్భంగా తీసుకున్న ఈ నిర్ణయం 231 మంది కుటుంబాల్లో సంతోషాన్ని నింపింది. క్షణికావేశాలకు లోనై.. నేరాలు చేసి, జీవితకాలంగా జైలులోనే మగ్గుతున్న వారిని విడుదల చేయాలని కోరుతూ పలువురు ప్రజా నిధులు, స్వచ్ఛంద సంస్థలు, ఖైదీల కుటుంబసభ్యులు కోరుతున్నారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది

## ప్రజలే పాలకులు

రాజ్యాంగ నిర్మాతలను, దేశాన్ని సమున్నతంగా నిలబెట్టిన మహనీయులను గుర్తు చేసుకోవాలని అన్నారు. ప్రజల పోరాటంతో పాటు రాజ్యాంగం ఇచ్చిన హక్కుల ద్వారానే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అన్నారు. తెలంగాణలో కొలువు దీరిన కొత్త ప్రభుత్వం రాజ్యాంగ ఆశయాలు, లక్ష్యాలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉంటుందని అన్నారు. అధికారం చేపట్టిన మొదటి రోజు నుంచే తమ ప్రభుత్వం ప్రజా పాలనకు శ్రీకారం చుట్టిందని, ప్రజలే పాలకులనే జవాబుదారీతనంతో పని చేస్తుందని అన్నారు. నియంత పోకడలను పాతర పెట్టి, రాజ్యాంగబద్ధమైన విలువలు, విధానాలు, పద్ధతులను పునరుద్ధరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా తమ ప్రభుత్వం తెలంగాణ పునర్నిర్మాణానికి సిద్ధపడిందని అన్నారు. అంతకు ముందు వీరుల సైనిక్ స్మారక్ వద్ద యుద్ధ వీరులకు నివాళులర్పించారు రేవంత్ రెడ్డి.

## టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మహేందర్‌రెడ్డి

ప్రమాణం చేయించారు. రెండురోజుల కిందట టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా నియమిస్తూ గవర్నర్ ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. కొత్తగా చైర్మన్ నియమితులైన మహేందర్‌రెడ్డి ఆ పదవిలో 11 నెలల పాటు కొనసాగనున్నారు.

టీఎస్‌పీఎస్‌పీ నిబంధనల ప్రకారం చైర్మన్‌గా.. కమిషన్ సభ్యులుగా నియమితులైన వారు 62 ఏండ్లు వచ్చేవరకు మాత్రమే పదవిలో కొనసాగేందుకు అవకాశం ఉంది. అలాగే ఆరేళ్ల పాటు మాత్రమే ఆ పదవిలో కొనసాగాల్సి ఉంటుంది. 1962లో డిసెంబర్3న జన్మించిన మహేందర్‌రెడ్డికి ప్రస్తుతం ఆయనకు 61 సంవత్సరాలు. ఇంకో 11 నెలలు ఆయనకు 62 సంవత్సరాలకు చేరుతుంది. ఈ నేపథ్యంలోనే ఆయన 11 నెలల పాటు పదవిలో కొనసాగనున్నారు.

## రిపబ్లిక్ డే వేడుకల్లో అపశృతి..

పరిస్థితి విషమంగా ఉండడంతో ఆసుపత్రికి తరలించారు. విషయం తెలిసిన వెంటనే మంత్రి సీతక్క సహాయక చర్యల్లో నిమగ్నమయ్యారు. ఈ విషాద సంఘటన ములుగు జిల్లా కేంద్రంలోని దళితవాడలో జరిగింది. స్థానిక యువకులకు జెండా ఆవిష్కరణ కోసం ఐరన్ పైప్ తో జెండా కడుతున్నారు. ఈ క్రమంలో ఇనుప పైప్ నకు విద్యుత్ వైర్లు తగిలాయి. జెండాకు విద్యుత్ వైర్లు తాకడంతో విజయ్, చక్రి, అజిత్ అనే ముగ్గురు విద్యుత్ షాక్ కు గురయ్యారు. ఈ క్రమంలో వారిని వెంటనే ములుగు జిల్లా ఆస్పత్రికి తరలించారు. కానీ ఫలితం దక్కలేదు.

చికిత్స పొందుతూ అజిత్, విజయ్ అనే ఇద్దరూ మృతిచెందారు. మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. విషయం తెలిసిన వెంటనే ఆస్పత్రికి చేరుకున్న మంత్రి సీతక్క తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యారు.. మృతుల కుటు%శీ%బాలను పరామర్శించిన సీతక్క గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. అవసరమైతే మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించాలని సూచించారు.

## జగన్ అన్న పాలనను ఎండగడతా

రాష్ట్రంలో ప్రతి గడపకు వస్తానని, జగన్ అన్న దుష్ట పాలన గురించి ప్రజలందరికీ వివరిస్తానని ఏపి. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తేల్చి చెప్పారు. గుంటూరులోని మెట్టు అంజిరెడ్డి కల్యాణ మండపంలో నేడు కాంగ్రెస్ నేతలు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం ఏపీలో మైనారిటీలకు కష్టకాలం నడుస్తోందని, రాష్ట్రంలో మైనారిటీలకు రక్షణలేని పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. మణిపూర్ లో క్రైస్తవులపై దాడి జరుగుతున్నా ఏపీ సీఎం జగన్ స్పందించలేదని షర్మిల విమర్శించారు. సీఎం జగన్ బీజేపీకి బానిసలా మారిపోయారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకపోయినప్పటికీ, బీజేపీకి వైసీపీ ఊడిగం చేస్తోందని మండిపడ్డారు

సొంత పార్టీ ఎమ్మెల్యేలకే సీఎం జగన్ అపాయింట్ మెంట్ ఇవ్వడంలేదని అన్నారు. సీఎం జగన్ పెద్ద పెద్ద గోడలు కట్టుకుని కోట లోపల ఉన్నారని షర్మిల ఘాటు విమర్శలు చేశారు. ఈ ఐదేళ్లలో ఒక్కసారైనా జాబ్ క్యాలెండర్ ఇచ్చారా? అని షర్మిల నిలదీశారు. ఎన్నికల వేళ జాబ్ నోటిఫికేషన్ ఇస్తే ఎప్పుడు భర్తీ చేస్తారని ప్రశ్నించారు. గుంటూరు నగరం గుంతలూరుగా మారిపోయిందని వ్యంగ్యం ప్రదర్శించారు. జీతాలు ఇచ్చేందుకే డబ్బులు లేవు%ఞా% అభివృద్ధికి ఎక్కడ్నించి వస్తాయి? అని ఎత్తిపొడిచారు.

స్వలాభం కోసం ఏపీ నేతలు రాష్ట్రాన్ని తాకట్టు పెట్టి..బీజేపీకి బీ టీంలా మారారని విమర్శించారు షర్మిల. ఒక్క సీటు లేని బీజేపీ రాష్ట్రాన్ని శాసిస్తుందన్నారు. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం బాగుపడుతుందన్నారు. పోలవరం పూర్తి చేయాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. ఏపీకి ప్రత్యేక హోదా కోసం రాహుల్ గాంధీ ఇప్పటికే తొలి సంతకం హామీ ఇచ్చారని చెప్పారు. వైఎస్సార్ పాలనకు, జగన్ పాలనకు భూమికి ,ఆకాశానికి ఉన్నంత తేడా ఉందన్నారు షర్మిల. వైఎస్సార్ హయాంలో రైతు రారాజు.. ఇపుడు జగన్ హయాంలో వ్యవసాయం దండుగ అన్నట్లు తయారయ్యిందన్నారు

## గవర్నర్ పక్షపాత వైఖరిని ప్రజలు గమనిస్తున్నారు

రాజకీయ నేపథ్యం అడ్డంకి అయితే ఎన్నికల్లో పోటీచేసిన కోదండరాంను ఏరకంగా ఆమోదించారో ప్రజలకు గవర్నర్ వివరించాలన్నారు. రాష్ట్ర ప్రజలు ఇచ్చే జీతంతో గవర్నర్ పనిచేస్తున్నారని, రాజ్‌భవన్ నడుస్తున్నదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని చెప్పారు.

గవర్నర్ సీఎం రేవంత్ రెడ్డికి బాధ్యులు కాదని రాష్ట్ర ప్రజలకు బాధ్యులనే విషయం గుర్తుంచుకోవాలని హితవుపలికారు. నాడు కనిపించిన రాజకీయ నేపథ్యానికి ఉన్న అభ్యంతరాలు నేడు ఎందుకు కనిపించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్, బీజేపీకి ఉన్న ఫెవికాల్ బంధం మేరకు నిర్ణయం తీసుకున్నారా అనే విషయం చెప్పాలన్నారు. ఈ నామినేషన్ల అంగీకారం కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కును తెలియజేస్తుందని చెప్పారు.

సర్పంచుల పదవీకాలం పొడిగించాలి..

సర్పంచుల పదవీకాలం పొడిగించాలని డిమాండ్ చేశారు. ప్రజల తరఫున ఎన్నికైన సర్పంచుల పదవీకాలం పొడగించాలి.. కానీ ప్రత్యేక ఇన్‌చార్జీలను పెట్టవద్దొన్నారు. ప్రజాపాలన అంటే ప్రజలతో ఎన్నికైన ప్రజాప్రతినిధులు పాలనచేయాలి కానీ ప్రభుత్వం నియమించిన ప్రత్యేక ఇంచార్జీలు కాదని కాంగ్రెస్ ప్రభుత్వం తెలుసుకోవాలని చెప్పారు. కరోనా సమయంలో రెండేండ్లపాటు సర్పంచుల

## రెండున్నర నెలల్లో 13 పులులు మృతి

హైదరాబాద్, జనవరి 26 తెలంగాణ, మహారాష్ట్ర సరిహద్దు అటవీ ప్రాంతాల్లో వరుసగా పులులు మృతి చెందడం అధికారులను కలవరపెడుతున్నది. గతేడాది జనవరి 1 నుంచి డిసెంబర్ 25 వరకు దేశవ్యాప్తంగా 200కుపైగా పులులు మృతి చెందినట్టు తాజా గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. కాగా, గత రెండున్నర నెలల్లో మహారాష్ట్ర, తెలంగాణలోనే 13 పులులు మృత్యువాత పడటంతో రెండు రాష్ట్రాల అటవీశాఖ అధికారులు ఆందోళన చెందతున్నారు. వాస్తవానికి మహారాష్ట్ర, తెలంగాణ అడవుల్లో పులుల సంతతి పెరిగింది. దీంతో వాటిపై ఒత్తిడి పెరిగి స్థావరాల ఏర్పాటు కోసం సమీప గ్రామాల్లోకి ప్రవేశిస్తున్నాయి. పంట పొలాల్లో సంచరిస్తూ మనుషులు, పశువులపై తరచూ దాడులకు పాల్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో వాటిని చంపేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలో ఇటీవల విషప్రయోగానికి గురైన ఓ పశువును తిని రెండు పులులు మరణించడమే ఇందుకు నిదర్శనం. ఇప్పటివరకు స్థానికుల సహకారంతో అడవులను, వన్యప్రాణులను రక్షించే

## త్వరలోనే నేనూ ప్రజల్లోకి వస్తా.. : కేసీఆర్

వ్యూహంపై ఎంపీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆశలు బీఆర్ఎస్ ఎంపీలపైనే ఉందన్నారు. అధికారంలో లేకపోయినా రాష్ట్రం కోసం పని చేసేది బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. పార్లమెంట్‌లో బీఆర్ఎస్ గళం బలంగా వినిపించాలని సూచించారు. రాష్ట్ర హక్కులు, ప్రయోజనాల కోసం పోరాడాలన్నారు. విభజనచట్టం ప్రకారం రాష్ట్రానికి రావాల్సిన వాటిపై ప్రశ్నించాలన్నారు. కృష్ణాబోర్డుకు ప్రాజెక్టులు అప్పగిస్తే తెలంగాణకు నష్టం జరుగుతుందన్నారు. ఆపరేషన్ మ్యానువల్, ప్రోట్రోకాల్ లేకుండా ప్రాజెక్టులు ఎలా తీసుకుంటారన్నారు.

బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో బలంగా ఉందని, ఎవరితోనూ సంబంధం లేకుండా గట్టిగా పోరాడుదాం అని పిలుపునిచ్చారు. త్వరలోనే తాను సైతం ప్రజల్లోకి వస్తానని చెప్పారు. సమావేశం అనంతరం రాజ్యసభలో బీఆర్ఎస్ నేత కే కేశవరావు మాట్లాడుతూ.. విభజనచట్టంలోని హామీలపై పార్లమెంట్‌లో మాట్లాడుతామన్నారు. కృష్ణాబోర్డు ప్రాజెక్టుల అప్పగింత అంశాన్ని పార్లమెంట్‌లో లేవనెత్తుతామన్నారు. రాష్ట్రానికి జరుగుతున్న అన్యాయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావిస్తామన్నారు. తెలంగాణ గళం, బలం, దళం బీఆర్ఎస్సేనని ఎంపీ రంజిత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రం కోసం ఏం చేయాలో కేసీఆర్ దిశానిర్దేశం చేశారన్నారు.

## పల్లా రాజేశ్వర్ రెడ్డి కుటుంబంపై భూ కబ్జా కేసు నమోదు

**హైదరాబాద్, జనవరి 26 (అక్షరం న్యూస్)**

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి కుటుంబంపై భూ కబ్జా కేసు నమోదయింది. ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్‌లో ఏ1 పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఏ2 .. ఆయన భార్య నీలిమా, ఏ3..

పదేళ్లుగా 200 మందిని పల్లా రాజేశ్వర్ రెడ్డి నానా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికే 300 ప్లాట్లలో 160 ప్లాట్లు తక్కువ ధరకే కొనుగోలు చేసినట్లు తెలిపారు. రోడ్లు, పార్క్ ప్లేస్ కబ్జా చేసి.. ఆయన ఆస్పత్రి నిర్మాణం చేపడుతున్నట్లు ఆరోపణలు వచ్చాయి. హెచ్ఎండీఏ, రెవెన్యూ, చివరికి కోర్టులను కూడా తప్పుదారి పట్టించారని పల్లాపై ఆరోపణలు వచ్చాయి. అనురాగ్ యూనివర్సిటీ పేరుతో వందల ఎకరాలు పొగుచేసుకున్నట్లు కూడా పల్లా రాజేశ్వర్ రెడ్డిపై ఆరోపణలు వచ్చాయి.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 26/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి మండల కేంద్రం లో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భం గా ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రా వు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జా తీయ జెండాను ఎగురవేశారు ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గణతంత్ర స్ఫూర్తిని ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన అవ సరం అందరికీ ఉందన్నారు నియోజకవర్గ ప్రజలకు 75వ గణతంత్ర దినోత్సవ శుభా కాంక్షలు తెలియజేశారు స్వాతంత్ర సమర యోధులను స్మరించుకొని వారి ఆదర్శాల కు పునరంకితం కావాలనిఆయన పిలుపు నిచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంజీవరెడ్డి శ్రీనివాస్ రెడ్డి చెన్న లక్ష్మణ సయ్యద్ ఆరిఫ్ షేక్ గయాజుద్దీన్ శఖావత్ అలి మజహర్ విద్యాసాగర్ తది తరులు వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జిపిపారిశుద్ధ కార్మికులకు బట్టలు పంపిణి చేసిన సర్పంచ్

జనగామ జిల్లా/ రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జనవరి 26 : 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద శుక్రవారం రఘునాథపల్లి గ్రామ సర్పంచ్ పోకల శివకుమార్ చేతుల మీదుగా గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ పోకల శివకుమార్ మాట్లాడుతూ పారిశుద్ధ కార్మికులకు త్వరలోనే సబ్బులు పంపిణీ చేస్తామని తెలిపారు కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి డి కవిత, ఉప సర్పంచ్ యాద రాములు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



పరిపాలన సమయం పోయిందని, కాబట్టి పదవి కాలాన్ని ఆరు నెలలు లేదా సంవత్సరం మేర పొడిగించాలని లేదా ఎన్నికలు నిర్వహించే వరకు వారి కాలాన్ని పొడిగించాలన్నారు. కేవలం మంత్రులు అందుబాటులో లేరు, కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అందుబాటులో లేరంటూ సర్పంచులు పూర్తిచేసిన కార్యక్రమాల ప్రారంభాన్ని కూడా ప్రభుత్వం అడ్డుకుంటున్నదని విమర్శించారు.

నీచ మానవులు తమ బుద్ధి మారరు..

మంచి పదవిలో కూర్చోబెట్టినంత మాత్రాన నీచ మానవులు తమ బుద్ధి మారరని పెద్దలు ఎప్పుడో చెప్పారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. రేవంత్ అహంకారం, వేకిలి వ్యవహారం చూస్తుంటే వాళ్లు ఇంకా ప్రతిపక్షంలో ఉన్నామనుకుంటున్నారని ఎద్దేవాచేశారు. బీఆర్ఎస్సే ఇంకా అధికారంలో ఉన్నామనుకొని మమ్మల్ని ఆడిపోసుకుంటున్నారని విమర్శించారు. చేతనైతే ఎన్నికల్లో ఇచ్చిన 420 అమలుపర్చాలని సూచించారు. రాజకీయాల్లో ఇలాంటి కుసంస్కారం ఉన్న వ్యక్తులు ఉన్నప్పుడు ఇలాంటి విమర్శలు తప్పవన్నారు. ప్రజల దృష్టిని మరలచే ప్రయత్నాలు ఎన్ని చేసినా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసేవరకు వెంటాడుతామని స్పష్టం చేశారు.

కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు

కాంగ్రెస్, బీజేపీ కుమ్మక్కు ప్రజలందరికీ తెలుస్తున్నదని కేటీఆర్ అన్నారు. ఒకటే రోజు రాజీనామా చేసిన ఎమ్మెల్సీలకు ఒకటే బులిటిన్ ద్వారా రాజీనామా ఆమోదించారు. ఒకటే కోటా కింద ఉన్న ఎమ్మెల్సీలకు వేరువేరుగా ఎన్నికలు నిర్వహించారని విమర్శించారు. రేవంత్ రెడ్డి ఢిల్లీలో అమిత్ షాను కలవగానే ఒకే ఎన్నిక కాకుండా వేరువేరుగా ఎన్నికలు జరిగేటట్టు నిర్వహించారని చెప్పారు. ఒకేసారి ఎన్నిక జరిగితే ఒకటి బీఆర్ఎస్‌కి, మరొకటి కాంగ్రెస్‌కి వచ్చేదని తెలిపారు. బీజేపీ జాకీలు పెట్టి కాంగ్రెస్‌కి మద్దతుగా నిలుస్తున్నదని విమర్శించారు. ఇరు పార్టీల ఫెవికాల్ బంధమని ప్రజలకు తెలుస్తుందని చెప్పారు. బండి సంజయ్ కూడా మొన్న కాంగ్రెస్ బీజేపీ కొట్లాడుకోవద్దు బీఆర్ఎస్ అంతంచేద్దామన్నారు. నిన్న గుంపు మేస్త్రి కూడా అదే మాట అన్నారని గుర్తుచేశారు. కాగా, గణతంత్ర దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

వాళ్లమని, ఇప్పుడు ప్రజలే వణ్యప్రాణులను చంపుతుండటం ఆందోళన కలిగిస్తున్నదని అటవీశాఖ ఉన్నతాధికారులు చెప్తున్నారు.

వన్యప్రాణుల సంరక్షణపై అధికారుల దృష్టి

వన్యప్రాణుల సంరక్షణపై మహారాష్ట్ర, తెలంగాణ అటవీ అధికారులు దృష్టి సారించారు. అందులో భాగంగా పులులు, ఇతర క్రూర మృగాల ఉనికిని తెలుసుకుని సంబంధిత సమాచారాన్ని ఇచ్చిపుచ్చుకునేందుకు తొలుత ఉమ్మడి సమావేశాన్ని నిర్వహించి, కార్యాచరణ రూపొందించాలన్న అభిప్రాయానికి వచ్చారు. తడోబా, కవ్వాల్ టైగర్ రిజర్వుల పరిధిలో పులుల కదలికలను పర్యవేక్షించేందుకు ఆధునిక సాంకేతికతో కూడిన వ్యవస్థను ఏర్పాటు చేయడంతోపాటు వన్యప్రాణుల సంరక్షణపై అటవీ గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయించారు.

నిరుడు 204 పులులు మృతి

జాతీయ గణాంకాల ప్రకారం 2022 నాటికి దేశంలో 3,167 పులులు ఉన్నాయి. వీటిలో 204 పులులు నిరుడు జనవరి 1 నుంచి డిసెంబర్ 25 మధ్య కాలంలో మృతి చెందినట్టు వైల్డ్‌లైఫ్ ప్రొటెక్షన్ సొసైటీ ఆఫ్ ఇండియా (డబ్ల్యూపీఎస్ఐ) వెల్లడించింది. మహారాష్ట్రలో 52, మధ్యప్రదేశ్‌లో 45 , ఉత్తరాఖండ్‌లో 26, తమిళనాడులో 15, కేరళలో 15, కర్ణాటకలో 13, అస్సాంలో 10, రాజస్థాన్‌లో 10, ఉత్తరప్రదేశ్‌లో 7, బీహార్‌లో 3, ఛత్తీస్‌గఢ్‌లో 3, ఒడిశాలో 2, ఏపీలో 2, తెలంగాణలో ఒకటి చనిపోయినట్టు వివరించింది. వీటిలో 79 పులులు వేటగాళ్లు వల్ల, 46 పులులు అంతర్గత ఘర్షణల వల్ల, 7 పులులు ప్రమాదాల వల్ల, 2 పులులు ఇతర జంతువుల దాడుల వల్ల, ఒక పులి స్థానికుల దాడిలో మృతిచెందినట్టు వివరించింది

## కన్నుల పండువగ తుర్కపల్లి లో గణతంత్ర దినోత్సవ వేడుకలు




రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-26(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండలం తుర్కపల్లి గ్రామంలో 75 వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు.. నూతన గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కాశోల్ల పద్మ దుర్గాప్రసాద్ జాతీయ జెండా ఎగురవేశారు.. అనంతరం సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు రు. 5000 వేల నగదు బహుమతులు , ట్రోఫీ ప్రధానం చేశారు..ఈ కార్యక్రమంలో వార్డ్ సభ్యులు పంచాయతీ కార్యదర్శి,అంబేద్కర్ సంఘం నాయకులు బాలయ్య , నర్సయ్య, పాఠశాల ఉపాధ్యాయురాలు, యూత్ సభ్యులు , గ్రామస్తులు పాల్గొన్నారు..

## మూగజీవాలపట్ల ప్రేమ కలిగి ఉండండి

**- జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి వి రమేష్**

**జంతు సంరక్షణ పై ఉత్తమ వ్యాసాలు రాసిన 10 మంది విద్యార్థులకు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కలెక్టర్ చేతుల మీదుగా మెమెంటో ప్రశంస పత్రాలు.**

**నాగర్ కర్నూల్ జనవరి 26(అక్షరం న్యూస్)**

జంతువుల సంక్షేమం ప్రతి ఒక్కరూ బాధ్యతగా భావించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవి రమేష్ అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జనవరి 14 నుంచి 30వ తారీకు వరకు నిర్వహిస్తున్న జంతుసంక్షేమ పక్షోత్సవాల కార్యక్రమంలో భాగంగా జనవరి 22వ తేదీన జిల్లాలోని 44 పాఠశాలల రెండువేల మంది విద్యార్థులతో జంతు సంరక్షణ పై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ఉత్తమ వ్యాసాలు రాసిన పదిమంది విద్యార్థులకు శుక్రవారం పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ చేతుల మీదుగా మెమొంటో ప్రశంసా పత్రాలను అందించడం జరిగిందని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జీవి రమేష్ తెలిపారు.

75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జంతు సంరక్షణపై ప్రత్యేక స్టాల్ ఏర్పాటు చేసి విద్యార్థులు, అధికారులు, ప్రజలకు జంతు సంరక్షణ పై అవగాహన కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.

గృహాలలో పెంపుడు కుక్కలు, ఇంటిదగ్గర పెంచుకునే ఆవులు, గేదెలు మేకలు, గొర్రెలు. కోళ్లను సంరక్షించుకోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలియ చేస్తు జంతువుల పట్ల క్రూరత్వం ప్రదర్శించేవారికి జంతు సంక్షేమ సంస్థ అధికారి ద్వారా వర్తించే శిక్షలు, జరిమానాలను గురించి ఆయన వీక్షకులకు వివరించారు.

ముఖంగా మూగజీవాల (జంతువుల) పట్ల సద్భావంతో మెలగాలని సూచించారు.

కుక్క కాటు వలన సంక్రమించే రాబిస్ లాంటి వ్యాధులకు సంబంధించి వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో ఇచ్చి జంతు సంరక్షణ తమ కర్తవ్యంగా భావించాలని కోరారు.

స్టాళ్లు ఏర్పాటు చేసిన నెల్లూరు జాతి గొర్రె పొట్టేలు, రెయిన్బో రోస్టర్ కోళ్లు, వివిధ రకాల పశుగ్రాసాలు స్టాళ్లను సందర్శించిన చూపురులను ఎంతగానో ఆకట్టుకున్నాయి.

జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ఎస్పీ వైభవ్ గైక్వాడ్ రఘునాథ్ అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ కే సీతారామారావు పశుసంవర్ధక శాఖ స్టాల్ ను సందర్శించి పశుసంవర్ధక శాఖ అధికారులను అభినందించారు

ఈ కార్యక్రమంలో డిఇఓ గోవిందరాజులు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వెంకటేశ్వర్లు జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి పశుసంవర్ధక శాఖ డాక్టర్లు అధికారులు అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.



# సమరయోధుల త్యాగ ఫలమే నేటి గణతంత్ర సంబరాలు

### గాంధీ, అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే దొంతి



వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/ జనవరి 26 అక్షరం న్యూస్/
నర్సంపేట ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధులను త్యాగమూర్తులను స్మరిస్తూ సెల్యూట్ చేసే రోజు కూడా ఇదే అమర వీరుల త్యాగాలను గుర్తు తెచ్చుకుంటూ మన గుండెల్లోలి లినిండిన దేశభక్తిని చాటుతూ సగర్వంగా మన భరతమాతకు వందనాలు తెలుపుకుందాం అని ప్రతిష్టాత్మకంగా ప్రజాపాలన కార్యక్రమం నూతన ప్రభుత్వం పారదర్శక పాలన అందించడానికి మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాపాలన కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టింది సమాజంలోని అన్ని వర్గాలకు స్వేచ్ఛ సామాజిక న్యాయం సమాన అవకాశాలు దక్కాలనేదే ప్రభుత్వ లక్ష్యం. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం 2023 డిసెంబర్ 28వ తేదీ నుండి 2024 జనవరి 6వ తేదీ వరకు, 8 రోజుల పాటు నిర్వహించింది రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను ఇప్పటికే పకడ్బందీగా అమలు చేస్తుంది ప్రజాపాలన కార్యక్రమం ద్వారా మిగతా పథకాల్కెన రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, మహాలక్ష్మి, చేయూత పథకాల కోసం ప్రజాపాలన కార్యక్రమాన్ని నిర్వహించి అర్హుల్కెన ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించడం జరిగింది ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తులను ఆన్‌ల్కెన్‌లో నమోదు చేయడం జరిగింది మహిళలకు మహాలక్ష్మి పథకం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే కార్యాచరణతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుంది మహిళా సంక్షేమంలో భాగంగా మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలు, బాలికలు, ట్రాన్స్‌జెండర్లు రాష్ట్రంలోని ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆర్.టీ.సీ. బస్సుల్లో జీరో టికెట్ ఆధారంగా ఉచితంగా ప్రయాణించేందుకు అవకాశం కల్పించడం జరిగింది అని మిగితా సంక్షేమ పథకాలు త్వరలోనే అమలు చేస్తామని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు..

# కొత్త బస్సులను ప్రారంభించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.



హనుమకొండ, పరకాల, జనవరి 26, అక్షరం న్యూస్.

పరకాల ఆర్టీసీ డిపో పరిధిలో కొత్తగా 7 ఎక్స్ప్రెస్ బస్సులను శుక్రవారం పరకాల పట్టణంలోని బస్ డిపోలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి జెండా ఊపి ప్రారంభించారు. బస్ డిపో నుండి బస్సును స్వయంగా నడుపుతూ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సందడి చేశారు. ఎమ్మెల్యే బస్ నడపడం చూసి స్థానికులు , కార్య కర్తలు ఆశ్చర్య పోయారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ రేవుల ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో అధికారంలోకి రాగానే రెండు పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిందని, డిసెంబర్ 9న అసెంబ్లీ సమావేశం అనంతరం మహిళలకు ఉచిత బస్సు సదుపాయం కల్పించే మహాలక్ష్మి పథకాన్ని అమల్లోకి తెచ్చిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో మహిళలు ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల పెరిగిన రద్దీని దృష్టిలో పెట్టుకొని ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చర్యలు చేపట్టాలని గత ప్రభుత్వం అనేక గ్రామాలలో బస్సు రూట్ లను తగ్గించడం వల్ల బస్ సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నామని బస్సు సౌకర్యం కల్పించాలని ప్రజలు చేసిన విజ్ఞప్తులను దృష్టిలో పెట్టుకొని తాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,టిఎస్ఆర్టిసి ఎండి సజ్జనార్ కు పరకాల నియోజకవర్గంలో బస్సుల సంఖ్యను పెంచాలని, కొత్తగా బస్సులను ఇవ్వాలని కోరడం జరిగిందని తన విజ్ఞప్తికి స్పందించి రాష్ట్ర ప్రభుత్వం పరకాల నియోజకవర్గ ప్రయాణికుల సౌకర్యార్థం 30 కొత్త బస్సులను ఇస్తూ ప్రస్తుతం 7 ఎక్స్ప్రెస్ బస్సులు వచ్చాయని వాటిని ప్రారంభించినట్లు త్వరలో మిగతా బస్సులు కూడా వస్తాయని అన్నారు. ఈ కొత్త బస్సులు గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని వాటిని సద్వినియోగపరుచుకోవాలని ఎమ్మెల్యే ప్రజలను కోరారు.

## ఫర్టిలైజర్ అసోసియేషన్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన నాగుర్ల.



హనుమకొండ, జనవరి 26, అక్షరం న్యూస్.
వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలో ఉమ్మడి వరంగల్ జిల్లా వరంగల్ రైల్వే స్టేషన్ రోడ్ లోని ఫర్టిలైజర్ అసోసియేషన్ ప్రధాన కార్యాలయంలో 75 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు.

## ఉత్తమ సేవలకు ప్రశంస పత్రం

### కలెక్టర్, డీసీపీ చేతుల మీదుగా జూలపల్లి ఎస్సై అప్పని వెంకటకృష్ణ స్వీకరణ




పెద్దపల్లి టౌన్ జనవరి 26 అక్షరం న్యూస్
పెద్దపల్లి జిల్లా జూలపల్లి ఎస్సైగా పనిచేస్తున్న అప్పని వెంకటకృష్ణ కు ఉత్తమ సేవలకు గాను గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రశంస పత్రం లభించింది. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో గల పరేడ్ మైదానంలో నిర్వహించిన నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, డిసిపి చేతన చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. జూలపల్లి మండలం ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న అప్పని వెంకటకృష్ణ అనతి కాలంలోనే అందరి మన్ననలు చురుకొన్నారు. ఈ సందర్భంగా పోలీసు ఉన్నత అధికారులతో పాటు ప్రముఖులు ఆయనను అభినందించారు.

## గాయత్రి విద్యానికేతన్ లో రిపబ్లిక్ డే వేడుకలు



పెద్దపల్లి టౌన్ జనవరి 26 అక్షరం న్యూస్
పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో 75వ గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గాయత్రి విద్యా సంస్థల ఛైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ కి పాఠశాల స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు మార్చ్ ఫాస్ట్ తో స్వాగతం పలికి గౌరవ వందనం చేశారు అనంతరం ఆయన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా అల్లేంకి శ్రీనివాస్ మాట్లడుతూ ఎంతో కష్టపడి వివిధ దేశాల గొప్ప గొప్ప విధానాలను అన్నింటిని క్రోడీకరించి తయారుచేసిన మన భారత రాజ్యాంగ సూత్రాలను మనమందరం కూడా తప్పకుండా పాటించి మహా నాయకుల ఆశయాలను నెరవేర్చేలా మన దేశాన్ని ప్రపంచంలోనే అగ్రగామిగా నిలపాలని విద్యార్థులకు సూచించారు అనంతరం విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి ముఖ్యంగా యుకెజి విద్యార్థులు ప్రదర్శించిన వివిధ రాష్ట్రాల భాషలు ఆ రాష్ట్ర ప్రత్యేకత అయిన కళలను అద్భుతంగా ఆవిష్కరించిన నృత్యం అందరినీ చూపు మరల్చకుండా చేసింది విద్యార్థులు ప్రదర్శించిన పిరమిడ్స్ ఆకట్టుకున్నాయి ప్రి ప్రైమరీ విద్యార్థులకి నిర్వహించిన ఫ్యాన్సీ డ్రెస్ షో లో భాగంగా అందరూ వివిధ రకాల వేషధారణలో విచ్చేసి ఆహ్లాదపరిచారు చివరగా ఆటల పోటీల విజేతలకు గాయత్రి విద్యా సంస్థల కరస్పాండెంట్ రజనీ శ్రీనివాస్ బహుమతులు ప్రదానం చేశారు అంతే కాకుండా కలెక్టరేట్ లోని పరేడ్ గ్రౌండ్ లో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా పాఠశాల విద్యార్థినుల నృత్యప్రదర్శనను వీక్షించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ విద్యార్థులను అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ విజయ్ రజియుద్దీన్ నవీన్ నాసియా ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకున్న కోలేటి శ్రీనివాస్



కాల్వ శ్రీరాంపూర్, పెద్దపల్లి జిల్లా జనవరి 26 అక్షరం న్యూస్:
పెద్దపల్లి జిల్లాలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి చెందిన కోపరేటివ్ సొసైటీ బ్యాంకు సీఈవో కోలేటి శ్రీనివాస్ కు ఉత్తమ సేవలను అందించినందుకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ మూజమ్మిల్ ఖాన్ చేతుల మీదుగా ప్రశంస అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అరుణ శ్రీ , డిసిపి చేతన తదితరులు పాల్గొన్నారు

## నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించిన సర్పంచ్.



సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), అక్షరం న్యూస్
సుల్తానాబాద్ మండలంలోని గర్రెపల్లి గ్రామంలో 20 లక్షల రూపాయలతో అధునాతన హంగులతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనం తో పాటు సర్పంచ్ ఛాంబర్ కార్యదర్శి కార్యాలయం, సమావేశ హాలు,సిబ్బంది గదులను పూజా కార్యక్రమాలతో శుక్రవారం రోజు ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పాత గ్రామపంచాయతీ భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, అందుకే నూతన గ్రామపంచాయతీ నిర్మాణం చేపట్టామని తెలిపారు. గ్రామంలో ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జూపల్లి సందీప్ రావు ఎం.పీ.టీ.సీ పులి అనూష, ఉపసర్పంచ్ తో పాటు వార్డు సభ్యులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



పెద్దపల్లి టౌన్ జనవరి 26 అక్షరం న్యూస్
75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఏబీవీపీ కన్వీనర్ అజయ్ ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విభాగ్ కన్వీనర్ అజయ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందుగా అందరికీ 75వ గణతంత్ర దినోత్సవ శు భాకాంక్షలు తెలుపుతూ స్వరాజ్యం నుండి సురాజ్యం దాకా ఏడున్నర దశాబ్దాల ప్రస్థానంలో ఎన్ని ఆటుపోట్లు సంభవించినా తడబడుకుంటూనైనా నిలబడ్డాం కానీ సార్వభౌమాధికారాన్ని మన పక్క దేశాల్లో లాగా తాకట్టు పెట్టి తలవంచలేము అన్నారు ఆర్టికల్ 370 దారుణాలను ఎమర్జెన్సీ చీకట్లను సంతుష్టీకరణ రాజకీయాలను అనుభవించినా రాజ్యాంగ స్ఫూర్తితో ప్రేరణ పొందిన ప్రజా చైతన్యంతో ప్రజాస్వామ్యయుతంగా గెలుపొంది గణతంత్రాన్ని నిలబెట్టుకున్నాం అని తెలిపారు ప్రపంచంలో రోజు రోజుకు పెరుగుతున్న నియంతృత్వ ధోరణి సామ్రాజ్యవాదం విస్తరణవాదం మత చాందాసవాదాలతో చిన్నాభిన్నమైన దేశాలు తమ ఉనికిని కోల్పోతూ నిర్వీర్యమవుతున్న నేటి కాలంలో మూడో ప్రపంచ దేశంగా కన్ను తెరిచిన నాటి నుండి మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించబోతున్న మన జనస్వామ్య భారత్ విజయం వెనక ఉంది రాజ్యాంగ కర్తల దిశా నిర్దేశమే అని అన్నారు జన భారతం నవ భారతంగా మారుతున్న ప్రస్తుత సమయంలో బాధ్యతలు నిర్వర్తిస్తూ హక్కుల సాధనకై ప్రజాస్వామిక పంథాలో ఉద్యమించే నాయకత్వానికి పెద్దపీట వేస్తూ గణతంత్ర భారత్ ను ఘనమైన భారత్ గా మరల్చడంలో క్రియాశీల పౌరుడిగా పౌరురాలుగా మన వంతు పాత్రను స్వాభిమానంతో పోషిద్దాం స్వయం స్వావలంబన వైపు పయనిద్దాం పంక్తిలో చివరి వ్యక్తి వరకు సంక్షేమ ఫలాలు లభించే సురాజ్యాన్ని స్థాపిద్దాం అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ శ్రీపాతి సాయి తేజ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యతీరాజు అజయ్ జోనల్ ఇంచార్జ్ లు అరవింద్ రాకేష్ నాయకులు శ్రీదత్తా గణేష్ విష్ణువర్ధన్ అఖిల్ బన్నీ అభిరామ్ తదితరులు పాల్గొన్నారు

## పరకాలలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు.

### ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, అమర దామంలో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి.





హనుమకొండ, పరకాల, జనవరి 26, అక్షరం న్యూస్.
పరకాల పట్టణంలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, అమర దామంలో పరకాల ఎమ్మెల్యే రేవురి ప్రకాష్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా బిఆర్ఎస్ నాయకులు పాత ఏటీఎం సెంటర్లో జెండా ఆవిష్కరించారు. బిజెపి నాయకులు బిజెపి శక్తిస్తల్ వద్ద జెండా ఆవిష్కరించారు. పరకాల పోలీస్ స్టేషన్, ఆర్డిఓ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం, మున్సిపాలిటీ కార్యాలయంలో అధికారులు జెండా ఆవిష్కరించి జెండా వందనం చేశారు. గణతంత్ర దినోత్సవాలను పండుగ వాతావరణంలో నిర్వహించారు.

## నడికూడలో గణతంత్ర వేడుకలు.

### తాసిల్దార్ కార్యాలయం జెండావిష్కరించిన తాసిల్దార్ నాగరాజు.





హనుమకొండ, పరకాల, జనవరి 26, అక్షరం న్యూస్.
75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నడికూడ మండల కేంద్రంలో ఘనంగా జరిగాయి. నడికూడ తహసీల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ నాగరాజు జెండా ఆవిష్కరించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మచ్చ అనసూయ రవీందర్, నడికూడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ ఊర రవీందర్రావు జెండా ఆవిష్కరించారు. నడికూడ మండలంలోని గ్రామాలలో గ్రామ సర్పంచులు జెండా ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

## గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్.



హనుమకొండ, పరకాల, జనవరి 26, అక్షరం న్యూస్.
పరకాల పట్టణ ప్రజలకు75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రముఖ వైద్యులు సిరంగి సంతోష్ కుమార్. శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పరకాల పట్టణంలోని శక్తి స్థలం వద్ద ఏబీవీపీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా సగర వీధిలో యూత్ నాయకుల ఆధ్వర్యంలో జెండా వందనం చేశారు. డాక్టర్ సౌందర్య హాస్పిటల్ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఐకమత్యానికి జాతీయ పండుగలు ముఖ్యమని అన్నారు. భారతదేశ రాజ్యాంగాన్ని ఆవిష్కరించిన రోజు నుండి గణతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నామని ప్రతి పౌరునికి స్వేచ్ఛ స్వతంత్రం కల్పించిన గణతంత్ర దినోత్సవాన్ని ప్రతి ఒక్కరు ఘనంగా నిర్వహించుకోవాలని గుర్తు చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ముందు చూపుతో పౌరులకు కావలసిన హక్కులు రాజ్యాంగ స్వేచ్ఛ, స్వతంత్రం రాజ్యాంగ హక్కులలో కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి, ఏబీవీపీ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తాటి చెట్టుపై పడ్డ గీత కార్మికుడిని పరామర్శించిన వరికిల కిషన్ రావు.



హనుమకొండ, పరకాల, జనవరి 26, అక్షరం న్యూస్.
హనుమకొండ జిల్లా నడికూడ మండలం రాయపర్తి గ్రామానికి చెందిన గీతా కార్మికుడు రఘుపతి ఇటీవల తాడిచెట్టు పై నుండి జారి పడడంతో అతని కాలు విరిగి తీవ్ర గాయాలు అయిన విషయం తెలుసుకున్న తెలంగాణ బీసీ రైతు సంఘ అధ్యక్షులు వరికల కిషన్ రావు శుక్రవారం రోజు అతని నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా కిషన్ రావు మాట్లాడుతూ వృత్తిలో భాగంగా తాటి చెట్టు పై నుండి పడిన గీత కార్మికుడు రఘుపతికి ప్రభుత్వపరంగా ఎక్స్గ్రేషియా చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## అట్టహాసంగా జరిగిన సాంస్కృతిక కార్యక్రమాలు

పెద్దపల్లి, ప్రతినిధి జనవరి -26 అక్షరం న్యూస్
గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం సాయంత్రం అట్టహాసంగా సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జాతీయ సమైక్యత, సమగ్రతపై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లాల్ తో కలిసి పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులు చేసిన ప్రదర్శనలు అందరిని అలరించాయి. ముందుగా అష్ట లక్ష్మీ స్తోత్రం పై గోదావరిఖని స్నేహ ఆర్ట్స్ అకాడమీ విద్యార్థులు, వందే మాతరం గేయంపై ట్రినిటీ మోడల్ ప్రైమరీ పాఠశాల చిన్నారులు చేసిన సాంప్రదాయ నృత్యాలు వీక్షకుల కళ్ళు కట్టిపడేసాయి. జగతి సిగలో జాబిలమ్మ పాటపై జడ్పీహెచ్ ఎస్ బాలికల పెద్దపల్లి విద్యార్థినులు, పారే గోదావరి అనే జానపద గేయంపై ఎంజేపి, పెద్దపల్లి విద్యార్థినులు, యే దునియా సాంగ్ పై కేజిబివి సుల్తానాబాద్ విద్యార్థినులు, గళ్ళు, గళ్ళు పాటపై గోదావరిఖని జూనియర్ కళాశాల విద్యార్థినులు, హర్ ఘర్ తిరంగా పాటపై కేజిబివి రామగిరి చిన్నారులు, నాటు నాటు పాటపై గాయత్రి హై స్కూల్ పెద్దపల్లి చిన్నారులు చేసిన నృత్య ప్రదర్శనలు అలరించాయి. అందరు చదువుకోవాలి అనే సారాంశంతో ప్రభుత్వ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను వివరిస్తూ మహాత్మా జ్యోతి భా పూలే పాఠశాల విద్యార్థులు చేసిన లఘు నాటిక అందరిని అలరించింది. లిపెద్దపల్లి జిల్లాకు చెందిన యూ ట్యూబ్ ఫేమ్ ఆర్.ఎస్.నంద (సదయ్య) అనే కళాకారుడు చేసిన స్టాండ్ అప్ కామెడీ షో సాంస్కృతిక కార్యక్రమంలో నవ్వుల పువ్వులు కురిపించాయి.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సంబంధిత అధికారులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థుల వివిధ వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు**



కరీంనగర్/చిగురు మామిడి జనవరి 26 (అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలంలోని ఇందుర్తి గ్రామంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల లో ఆవరణంలో ప్రిన్సిపాల్ అప్పాల సమ్మయ్య జాతీయ జెండాను ఎగరవేశారు. గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణంలో సర్పంచ్ అందే స్వరూప, అంబేద్కర్ యువజన సంఘం హాల్ వద్ద అందే పరుశరాములు, కరీంనగర్ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం వద్ద చింతపూల సాయన్న, యువసేన యూత్ వద్ద లక్ష్మీ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గాదె రఘునాథ్ రెడ్డి, ఆటో స్టాండ్ వద్ద సంఘం అధ్యక్షుడు భీమర లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద చింతపూల నరేందర్,బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద ఎస్కే సిరాజ్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆక్స్ఫర్డ్ పాఠశాల విద్యార్థులు, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సావిత్రిబాయి పూలే, రుద్రమదేవి, చాచా నెహ్రు, సుభాష్ చంద్రబోస్, వివిధ వేషధారణతో పలువురిని ఆకట్టుకున్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్



కరీంనగర్/చిగురుమామిడి, జనవరి(అక్షరం న్యూస్)

మండలంలో ఇటీవల మరణించిన పలుకుటుంబాలను హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ పరామర్శించారు. నవా బుపేట గ్రామానికి చెందిన మండల విద్యార్థి విభాగ మండల అధ్యక్షుడు బోయిని మనోజ్ తండ్రి బోయిని వెంకటయ్య, ఓగులాపూర్ గ్రామంలో తాటి పెల్లి దుర్గవ్వ, ముదిమాణిక్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెప్యాల నారాయణ రెడ్డి తండ్రి రామ్ రెడ్డి మరణించగా వారి కుటుంబాలను శుక్రవారం మాజీ ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి, సర్పం చులు సుద్దాల ప్రవీణ్, బోయిని శ్రీనివాస్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, మహిళా అధ్యక్షురాలు అందే సుజాత, పార్టీ సీనియర్ నాయకులు మంకు శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రచారకార్యదర్శి బెజ్జంకి రాంబాబు, మైనార్టీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు బోయిని రమేష్, తిరుపతి,గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్కేసిరాజ్ పాషా, కృష్ణమాచారి, మాధవరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగ స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన

- **రఘునాథపాలెం మండల కాంగ్రెస్ ఇన్చార్జ్ 3వ డివిజన్ కార్పొరేటర్ మలీదు జగన్...**



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 26 /అక్షరం న్యూస్:/ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మూడో డివిజన్ కార్యాలయంలోనూ పలు ఆటో అడ్డ సెంటర్లో తోపాటు పలు చోట్ల లో నిర్వహించిన గణతంత్ర వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొని జగన్ పతాకావిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ సర్వసత్తాక ప్రజాస్వామ్యానికి భారత రాజ్యాంగం దిక్సూచిగా నిలుస్తోందని అని అన్నారు. రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ రోజు శుభ దినంగా అభివర్ణించారు. ఇదే స్ఫూర్తితో రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి విశేష కృషి చేస్తుంది అని తెలిపారు. ఆరు గ్యారెంటీలు ఒక్కొక్కటిగా అమలవుతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అందరికీ సంక్షేమ ఫలాలు దక్కుతాయని భరోసా ఇచ్చారు. ప్రధాన సమస్యలన్నీ పరిష్కరించుకుందామని మౌలిక సదుపాయాల కల్పన దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యాదల చంద్రం యర్రగర్ల సత్యనారాయణ ఆటో వర్కర్స్ నాయకులు ప్రసాద్ బాబు తదితరులు పాల్గొన్నారు

## క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 26/ అక్షరం:/ న్యూస్

పీఎస్ ఆర్ లీగ్-1 పేరిట సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నీ విజేతలకు మంత్రి పొంగులేటి ఖమ్మం క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ మేరకు శుక్రవారం కూసుమంచి లోని క్యాంప్ ఆఫీస్ లో ప్రథమ బహుమతి రూ.20,116ను నేలకొండపల్లి ఎన్ సీ సీ క్లబ్ వారికి ప్రదానం చేశారు. ద్వితీయ బహుమతి రూ.15,000లను నేస్తం వెల్ఫేర్ సొసైటీ వారికి తృతీయ బహుమతిగా రూ.5000 చొప్పున సంయుక్త జట్లుగా గైగోళ్లపల్లి, చెరువు మాదారం జట్లకు, నాలుగో బహుమతిని ఎర్రగడ్డ తండా జట్టుకు అందజేశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడా పోటీలు స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. మూడు మండలాల స్థాయిలో టోర్నీని విజయవంతం చేసిన నిర్వాహకులను ఆయన సత్కరించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి ఎంపీపీ వజ్జా రమ్య తిరుమలాయపాలెం ఎం పీ పీ బోడా మంగీలాల్ కాంగ్రెస్ నాయకులు కలీం, పెంద్ర అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ విగ్రహానికి శంకుస్థాపన చేసిన తుమ్మల యుగేందర్



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 26 /అక్షరం న్యూస్ :/

ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం కొర్ల బోడు తండాలో మాజీ ప్రధాని దివంగత రాజీవ్ గాంధీ విగ్రహానికి శంకుస్థాపన చేసిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగేందర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ విగ్రహం శంకుస్థాపన చేయటం గొప్ప వరంగా భావిస్తున్నానని అన్నారు. రాజీవ్ గాంధీ పారిశ్రామిక రంగంలో అనేక విప్లవాత్మ మార్పులు తీసుకొచ్చారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ద్వారానే బడుగు బలహీన వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలిపారు. ఖమ్మం నగరంలో పలు డివిజన్లో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండా ఆవిష్కరించారు. ఖమ్మం పట్టణ అధ్యక్షులు మహమ్మద్ జావిద్ సాదు రమేష్ రెడ్డి కార్పొరేటర్లు డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డితో కలిసి తమ్మినేనిని పరామర్శించిన మంత్రి పొంగులేటి...



ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్/ జనవరి 26 /అక్షరం న్యూస్ :/ ఊపిరితిత్తుల వ్యాధి బారి నుంచి కోలుకున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరామర్శించారు. వీరైనంత త్వరగా అనారోగ్యం బారి నుంచి పూర్తిగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

## రాజ్యాంగ స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన...

- **మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి.**
- **ఖమ్మం కూసుమంచిలోని క్యాంపు ఆఫీసుల్లో జాతీయ జెండావిష్కరణ**




ఖమ్మం జిల్లా /ఖమ్మం రూరల్ / జనవరి 26 /అక్షరం న్యూస్:/

దేశ సర్వసత్తాక ప్రజాస్వామ్య నికి భారత రాజ్యాంగం దిక్సూచిగా నిలుస్తోందని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం, కూసుమంచిలోని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ రోజు శుభ దినంగా అభివర్ణించారు. ఇదే స్ఫూర్తితో మంత్రి పొంగులేటి అన్ని వర్గాల సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. ఆరు గ్యారెంటీలు ఒక్కొక్కటిగా అమలవుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అందరికీ సంక్షేమ ఫలాలు దక్కుతాయని భరోసా ఇచ్చారు. ప్రధాన సమస్యలన్నీ పరిష్కరించుకుందామని మౌలిక సదుపాయాల కల్పన దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు.ఆటో అడ్డాల వద్ద ఐఎన్ టీ యూ సీ ఆధ్వర్యంలో ఐటీ హబ్ ఎదురుగా ఉన్న ఆటో స్టాండ్, పాత బస్టాండ్ టీటీడీ ఎదురుగా ఉన్న ఆటో స్టాండ్ల వద్ద, తారకరామ ఆటోనగర్ లో ఫోర్ వీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జలగంనగర్ మేకల నారాయణ నగర్ తో పాటు పలుచోట్ల నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని దయాకర్ రెడ్డి పతాకావిష్కరణ చేశారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని మోషే బేతెస్థ స్వస్థత ప్రార్థన సేవా మందిరంలో ఫాస్టర్ మోషే సాల్మాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులను దయాకర్ రెడ్డి అభినందించారు.

ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి జిల్లా నాయకులు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి చావా శివరామకృష్ణ కొంగర జ్యోతిర్మయి, నేలకొండపల్లి తిరుమలాయపాలెం ఎంపీపీలు వజ్జా రమ్య బోడ మంగీలాల్ కాంగ్రెస్ పార్టీ తిరుమలాయపాలెం మండలాధ్యక్షుడు బెల్లం శ్రీను, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాల్ రావు నాయకులు మద్ది మల్లారెడ్డి జొన్నలగడ్డ రవి మియాభాయ్ ముస్తఫా చంద్రూ నాయక్ మొక్కా శేఖర్ గౌడ్ రిటైర్డ్ ప్రిన్సిపాల్ డి. వెంకటేశ్వర్లు మాజీ కార్పొరేటర్ రుడావత్ రమాదేవి చల్లా రామకృష్ణారెడ్డి శ్రీకళారెడ్డి పెంద్ర అంజయ్య ప్రతాపనేని రఘు యాదాల లింగయ్య ఐ ఎన్ టి యు సి నాయకులు విప్లవ్ నాగరాజు ప్రసాద్ వీరితో పాటు పలువురు సర్పంచ్ లు ఉప సర్పంచ్ లు ఎంపీటీసీలు ఇతర ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పొంగులేటి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఏపిఎంగా వొస్కుల ప్రేమ్ రాజ్

హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 26 (అక్షరం న్యూస్):



ఉత్తమ ఏపీఎం గా మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన వొస్కుల ప్రేమ్ రాజ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వరంగల్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా అవార్డు అందుకున్నారు. 2023-24 ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో అర్హత కలిగిన స్వయం సహాయక సంఘాలకు రుణాలు అందించడంతో కీలక పాత్ర పోషించారు. ప్రేమ్ రాజ్ ప్రస్తుతం వరంగల్ జిల్లా డిఆర్డిఏ జిల్లా కార్యాలయంలో అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ గా బ్యాంకు లింకేజీ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్నారు. ఉత్తమ ఉద్యోగి గా ఎంపికైనందుకు ప్రేమ్ రాజు ను పలువురు అభినందించారు.



## వైస్ ప్రెసిడెంట్ రజాక్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఐఎన్టియుసి నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి/ జనవరి.26 /అక్షరం న్యూస్‌బీ

చుంచుపల్లి మండలం రుద్రంపూర్ సిఆర్ క్లబ్ నందు ఏర్పాటుచేసిన ఐఎన్టియుసి ముఖ్య కార్యకర్తల సమావేశంలో కొత్తగూడెం ఏరియా కు ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ గా ఎం.డి రజాక్, నియామకాని కి సహకరించిన ఆల్ ఇండియా ఐఎన్టియుసి ప్రెసిడెంట్ డా. .జి. సంజీవరెడ్డి, రాష్ట్ర సెక్రెటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్, రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ త్యాగరాజన్, కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, తూము చౌదరి, నాగేంద్ర త్రివేది లకు మరియు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేయడమైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం ఏరియాలో ఐఎన్టియుసి బలోపేతానికి మరియు కొత్తగూడెం ఏరియా కార్మిక సమస్యల పరిష్కారం కోసం, అభివృద్ధి కోసం కృషి చేయాలని, ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి నాయకులు గోపు కుమార్ స్వామి, చిలక రాజయ్య, చెరిపల్లి నాగరాజు, ఎస్కే గౌస్, ఎండి సత్తార్ పాష, కే. నటరాజ్, శనగరపు కుమార్, మోహన్ రెడ్డి, సకినాల సమ్మయ్య, డి.శంకర్ బాబు, రంగినేని వెంకటేశ్వర్లు, దాసరి శ్రీనివాస్, రాధాకృష్ణ, క్రాంతి కుమార్, మిత్రులు శ్రేయోభిలాషులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

కరీంనగర్/చిగురుమామిడి/ జనవరి26(అక్షరం న్యూస్)



చిగురుమామిడి మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను మండల ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు ఘనంగా జరుపుకున్నారు. ఈ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా ఎంపీపీ కొత్త వినిత శ్రీనివాస్ రెడ్డి, జెడ్పిటిసి గీకురు రవీందర్ హాజరయ్యారు. తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో తహశీల్దార్ నరేందర్,మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆవరణంలో ఎంపిడీవో నరసయ్య, పోలీస్ స్టేషన్ ఆవరణంలో సబ్ ఇన్స్పెక్టర్ బండి.రాజేష్, వ్యవసాయ కార్యాలయం ఆవరణంలో ఏవో రంజిత్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయం ఆవరణంలో సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి, ఉదయలక్ష్మి మండల సమైక్య కార్యాలయం ఆవరణంలో ఏపిఎం మట్టెల సంపత్, ఆయా గ్రామాలలో పంచాయతీ కార్యాలయాలలో గ్రామ సర్పంచులు జాతీయ పతాకావిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగ ఫలాలు ప్రజలందరికీ సమానంగా కల్పించాలి...

- **డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ..**



ఖమ్మం/తల్లాడ జనవరి 26 (అక్షరంన్యూస్)

దేశంలోని ప్రజలందరికీ రాజకీయాలు, మతాలు, పార్టీలు, వర్గాలకతీతంగా రాజ్యాంగ ఫలాలు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన మేరకు ప్రతి ఒక్కరికి సమానంగా అందేటట్లుగా కృషి చేయాలని యువతనుద్దేశించి పొంగులేటి ప్రధాన అనుచరుడు డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పిలుపునిచ్చారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలోని అంబేద్కర్ సెంటర్లో 75 వ గణతంత్ర వజ్రోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మల్లిబాబు యాదవ్ మొదట బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి, అనంతరం త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లిబాబు యాదవ్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ, భగత్ సింగ్ అల్లూరి సీతారామరాజు, లాంటి మహనీయులు తమ ధన మాన ప్రాణాలను త్యాగం చేసి రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని పారద్రోలి భారతదేశానికి స్వాతంత్రం తెచ్చి పెట్టారని, ఆ తర్వాత 1950 జనవరి 26న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అధ్యక్షతన మన దేశానికి ప్రత్యేక రాజ్యాంగం అమలులోకి వచ్చింది. మన దేశాన్ని మనమే ప్రజాస్వామికంగా పరిపాలించుకునే అవకాశం ఏర్పడింది. కానీ స్వాతంత్రం వచ్చి 78 సంవత్సరాలు అయినప్పటికీ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు ఇంకా పూర్తిస్థాయిలో నెరవేరలేదని, కొంతమంది రాజకీయ కుట్రల వలన బడుగుబలహీన వర్గాల వారు పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందలేకపోతున్నారని, ఆర్థిక రాజకీయ సామాజిక సమానత్వం కోసం ఇంకా పోరాటాలు చేయాల్సి రావడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు. సమానత్వం కోసం యువకులు ఉద్యమించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, ఎల్ హెచ్ పి ఎస్ మండల అధ్యక్షులు భూక్య నాగేంద్రబాబు, మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు మేకల మల్లికార్జునరావు, మాజీ సర్పంచ్ బానోతు నరసింహా నాయక్, మండల బీసీ నాయకులు మేకపోతుల మహేష్, గుండ్ల చిరంజీవి, మంద రవి, మేకల మహేష్, దాసరి గురేష్, దాసరి వెంకన్న, బండి ఉపేందర్, బండి లక్ష్మీ నర్సు, బొమ్మ గాని పిచ్చయ్య, దొడ్లవేణు చల్ల మల్లయ్య తోటకూరి భద్రయ్య,జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల సాంబయ్య, కొమ్మినేని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మెగాస్టార్ చిరంజీవికి కలిసి శుభాకాంక్షలు తెలిపిన కొప్పు రావూరి శబరినాథ్..

ఖమ్మం/ వైరా జనవరి 26 (అక్షరంన్యూస్)



మెగాస్టార్ చిరంజీవిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర చిరంజీవి యువత స్టేట్ ప్రెసిడెంట్ కొప్పురావూరి శబరినాథ్పద్మ విభూషణ్ మెగాస్టార్ డాచిరంజీవి ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర చిరంజీవి అభిమాన సంఘం స్టేట్ ప్రెసిడెంట్ కొప్పురావూరి శబరినాథ్ మాట్లాడుతూ తెలుగునాట వెండి తెరపై అనేక చిత్రాలు నిర్మించి ప్రపంచ దేశాలలో అభిమానులను సంపాదించుకున్న ఏకైక నటుడు మన అభిమాన నటుడు పద్మ విభూషణ్ డాచిరంజీవి ని కలిసి శుభాకాంక్షలు తెలపడం నాకు చెలసంతోషన్ని కలిగించిందని ఎప్పుడు ఎల్లపుడూ చిరంజీవి అభిమాన సంఘం తరుపున ఆరాధిస్తూనే ఉంటామని వుంటామని అన్నారు.

## కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా












- **ప్రగతి మైదానంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ : ప్రియాంక అల**
- **గణతంత్ర రాజ్యాన్ని కాపాడుకుందాం కొత్తగూడెం ఎమ్మెల్యే : కూనంనేని సాంబశివరావు**
- **ఎందరో త్యాగధనుల ఫలితం, నేడు మనమంతా స్వేచ్ఛావాయువులను పిలుస్తున్నాం జిల్లా ఎస్పీ : రోహిత్ రాజు**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ జనవరి.26/ అక్షరం టౌన్ న్యూస్‌బీ కొత్తగూడెం నియోజకవర్గ వ్యాప్తంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఆయా అధికారులు వారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని కొత్తగూడెం ప్రగతి మైదానంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంకల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తో కలిసి పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల రిపబ్లిక్ డే ప్రాధాన్యతను వివరించారు. ప్రజాస్వామ్య విధానంలో ప్రజలకు అన్ని హక్కులను కల్పిస్తూ దేశానికి అతిపెద్ద రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందన్నారు. ఆర్థిక పురోగతే లక్ష్యంగా ప్రభుత్వం మహాలక్ష్మి, గృహ జ్యోతి మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. నిరు పేద వర్గాల ప్రజలకు ఉచితంగా మెరుగైన కార్పొరేట్ వైద్య సదుపాయం అందించే దుకు రాజీ ఆరోగ్యశ్రీ ద్వారా 10లక్షల రూపాయలు కేటాయించినట్లు తెలిపారు. ప్రజాపాలనలో వచ్చిన అన్ని దరఖాస్తులను పరిశీలించి,ప్రజా పాలన 6 గ్యారంటీల అమలు కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు తెలిపారు. మారుమూల గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తున్నదని, జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల వేఘవంతం చేసి రానున్న వర్షాకాలంలో మారుమూల గిరిజన గ్రామాలకు సాగునీరు అందించేందుకు చర్యలు చేపట్టినట్లు వివరించారు.

### జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు సిబ్బందికి 75 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ : రోహిత్ రాజు

జిల్లా ఎస్పీ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు మరియు పోలీస్ అధికారులకు, సిబ్బందికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ఫలితం, నేడు మనమంతా స్వేచ్ఛావాయువులను పీలుస్తూ ఈ రోజు 75వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, కావునా వారిని ఎప్పుడూ మనం వారి త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఓఎస్డి టి.సాయి మనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు ,డీసీఆర్బీ డిఎస్పీ మల్ల య్య స్వామీ, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ వెంకటేష్, సైబర్ క్రైమ్స్ డిఎస్పీ కృష్ణయ్య, ఇల్లందు డీఎస్పీ రమణ మూర్తి, జిల్లా పోలీస్ కార్యాల య ఏవో జయరాజు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు మరియు సిఐలు, ఎస్సైలు డిపిఓ ,ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

### లౌకిక వ్యవస్థను కాలరీస్తున్న మోడీ సర్కారుపై ఉద్యమించాలి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే : కూనంనేని

స్వపరిపాలన లక్ష్యంతో సాధించుకున్న స్వాతంత్ర్యాన్ని అర్ధవంతం చేసుకొని భిన్నత్వంలో ఏకత్వం అనే లక్ష్యాన్ని సాధించుకునేందుకు ప్రత్యేక రాజ్యాంగాన్ని రూపొం దించుకున్నామని, ఈ రాజ్యాంగాన్ని కాపాడుకు నేందుకు ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. 75వ ఘనతంత దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఆటో, భవన నిర్మాణ, హమాలీ అడ్డాలు, కార్మిక వాడలు, బస్తీలు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయన జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచిస్తే ఈ రాజ్యాంగాన్ని నేటి పాలకులు తుంగలో తొక్కి కులాల మధ్య చిచ్చు రేపుతూ రాజకీయ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శించారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ విలువలను రోజురోజుకు దిగజారుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. డాక్టర్ బిఆర్. అంబేద్కర్ కృషి వల్లే ప్రపంచ దేశాల్లో భారత దేశ సార్వభౌమత్వానికి ఎంతో ప్రాముఖ్యత ఏర్పడిందని అన్నారు.ఈ కార్యక్రమాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నర్సయ్య, దుర్గరాశి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, గెద్దాడు నగేష్, ఎస్ కె. ఫహీమ్, కె.రత్నకుమారి, భూక్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయంలో పతాకావిష్కరణ చేసిన : యం.విద్యాలత

75 వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజా పరిషత్ భద్రాద్రి కొత్తగూడెం కార్యాలయంలో పతాకావిష్కరణ చేసిన ముఖ్య కార్యనిర్వాహణాధికారి, జిల్లా ప్రజా పరిషత్, భద్రాద్రి కొత్తగూడెం యం.విద్యాలత ఈ వేడుకల్లో జడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర రావు, జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ ఎస్. శ్రీనివాసరావు , బి నాగలక్ష్మి, బాదావత్ శాంతి, ప్రజా ప్రతినిధులు మరియు కార్యాలయపు సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లా గ్రంథాలయంలో జెండాను ఆవిష్కరించిన స్థానిక సంస్థల కలెక్టర్ : మధుసూదన రాజు

జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు .ఈ సందర్భంగా స్థానిక సంస్థల కలెక్టర్ మధుసూదన రాజు జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోపరేటివ్ అధికారి న్.వెంకటేశ్వరరావుతో పాటు గ్రంథాలయ ఆఫీసు ఇంచార్జ్ ఎం.నవీన్ కుమార్, గ్రంథ పాలకురాళ్లు డి.వరలక్ష్మి దేవి, జి.మణి మృదుల గ్రంథాలయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

### పదో వార్డు అంగన్వాడి సెంటర్లలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్ : మునిగడప పద్మ

గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కొత్తగూడెం మున్సిపాలిటీ పదో వార్డులో లక్ష్మీ టాకీస్ ఏరియాలో మరియు అంగన్వాడి సెంటర్లలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవ త్రివర్ణ పథకాన్ని అవార్డు కౌన్సిలర్ మునిగడప పద్మ ఆవిష్కరించారు. అంగన్వాడి సెంటర్ లో ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొని గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మునిగడప వెంకటేశ్వర్లు, నాయకులు కామ్ పెల్లి దుర్గయ్య, భరత్, రాధాకృష్ణ, అజరయ్య పరిపూర్ణ చారి, నర్సింగరావు, రాజ్ కుమార్ సన్నీ, ఏడుకొండలు, రాజు, భారతక్క, నాగరాజు, సుభానాలి, రాజమల్లు, అంగన్వాడీ టీచర్స్ సరోజా షహనాజ్ బేగం, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

### ఎందరో త్యాగధనుల పోరాటాల ఫలితంగానే స్వాతంత్ర్యం సిద్ధించింది : కోత్వాల

ఎందరో మహానుభావుల, త్యాగధనుల పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాల్వంచలో పలు చోట్ల కొత్వాల పతాకావిష్కరణ జరిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, ఎల్. డి.ఎం కో ఆర్డినేటర్ బద్ది కిషోర్, కాంగ్రెస్ నాయకులు బాలినేని నాగేశ్వరరావు, కందుకూరి రాము,ఎస్.కె. చాంద్ పాషా, హెచ్. మధు, భట్టు రాము నాయక్, సిహెచ్. సూర్య కిరణ్, దారా చిరంజీవి, పులి సత్యనారాయణ, బ్యాంకు చారి, గండు భారత్, వజ్జల రాము, యాకుబ్, బండి అంబేద్కర్, భట్టు ప్రవీణ్, నవభారత్ కోటి, ఎం. డి. గౌస్, కిరణ్, బోడ భీమా నాయక్, కె.లక్ష్మణ్, నవీన్, రాజేష్, మార్కెట్ సత్యనారాయణ, పాండు తదితరులు పాల్గొన్నారు.

### మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీసులో ఘనంగా 75వ గణతంత్ర వేడుకలు..

కొత్తగూడెం విద్యనగర్ కాలనీలోని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తూము చౌదరి, నాగేంద్ర త్రివేది, నాగ సీతారములు, దేవిప్రసన్న. జాతిపిత మహాత్మా గాంధీ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల సత్యనారాయణ రెడ్డి, చీకటి కార్తీక్, పూణెం శ్రీనివాస్,అయూబ్ ఖాన్, ఎండి గౌస్, కుంచెం వెంకటేష్, టీజేఎస్ శివ, దుంపల రాజేష్, పెద్దన్న బాబు, ఎం.డి. రజాక్, విప్లవ రెడ్డి, భీముడు, గౌస్, కాంగ్రెస్ పార్టీ , పొంగులేటి శీనన్న అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### టిఆర్.వీకే.ఎస్ విద్యుత్ కార్మిక సంఘం హెచ్.58 కార్యాలయంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

75 వ భారత గణతంత్ర దినోత్సవ పురస్కరించుకుని టిఆర్.వీకే.ఎస్ విద్యుత్ కార్మిక సంఘం హెచ్.58 రీజనల్ కార్యాలయం వద్ద జరిగిన గణతంత్ర వేడుకలకు రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు జెన్కో కార్యదర్శి చారుగుండ్ల రమేష్ ముఖ్య అతిధిగా హాజరైనారు .టిఆర్.వీకే.ఎస్ కేటిపిఎస్ 7వ దశ రీజనల్ అధ్యక్షులు తోట కోటేశ్వరరావు జాతీయ పతాక విష్కరణ చేసినారు . ఈ సందర్భముగా రమేష్ కార్యక్రమానికి హాజరైన సభ్యులందరికి గణతంత్ర దినోత్సవ శుభకాంక్షలు తెలిపి,విద్యుత్ ఉద్యోగుల అపరిష్కృత సమస్యలు ఈ పీఎఫ్ తో జిపిఎఫ్ ,జిఓ 119 ద్వారా డిసీజ్ డిపెండెంట్ కోటాలో అందరికి ఉద్యోగాలు ఇవ్వాలని జిఓ .6 ను రద్దు చేసి డబుల్ డిసీజ్ కోటా ఉద్యోగాలు ఇవ్వాలని , ఆర్టిజన్స్ 5 సంవత్సరాల సర్వీసు పూర్తి అయినందున వారికీ ప్రమోషన్ కల్పించుట కొరకు , ఇతర సమస్యల సాదన కొరకు నిరంతరం టిఆర్.వీకే.ఎస్ సంఘం పనిచేస్తుందని , అన్ని కార్మిక సంఘాల తో కలిసి సమస్యల సాధన కొరకు పనిచేస్తామని తెలిపినారు ఈ జెండా పండుగ కార్యక్రమానికి టిఆర్.వీకే.ఎస్ రాష్ట్ర నాయకులు, జెన్కో నాయకులు ,రెండు రీజియన్స్ నాయకులు , బ్రాంచ్ నాయకులు , ఆర్టిజన్స్ నాయకులు , బిటిపిఎస్ మరియు వైటీపీఎస్ నాయకులు మరియు సంఘ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు .

# ఉప్పరపల్లి ఆరోగ్య ఉపకేంద్రానికే అనారోగ్యం...

- ఉత్సవ విగ్రహంలా గ్రామ ఆరోగ్య ఉపకేంద్రం...
- నేటికి సబ్ సెంటర్ కు ఎం.ఎల్.హెచ్.పి ని కేటాయించని వైనం...
- సక్రమంగా లేని రహదారి,ప్రహారి...
- ఇబ్బందులు పడుతున్న వృద్ధులు,రోగులు...





మహబూబాబాద్/కేసముద్రం/జనవరి 26/అక్షరం న్యూస్:-తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని సుమారు 15 నుంచి 20 లక్షల రూపాయల బారి వ్యయంతో ప్రతి గ్రామంలో హెల్త్ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంది.కానీ.. ఆ ఆరోగ్య కేంద్రాలు కేవలం ఉత్సవ విగ్రహాల మాదిరిగానే దర్శనం ఇస్తున్నాయి.ఆరోగ్య ఉపకేంద్రానికి ఎంఎల్ హెచ్పి డాక్టర్లు లేక వెలవెల బోతున్నాయి.ఉన్నట్టు ఉండి.. కనీసం గ్రామస్తులకు అందుబాటులో వైద్యులు ఉండకా.. ఒక వేళ డాక్టర్లు వచ్చిన రోజు వెల్దామన్న.. సరైన రహదారి లేక.. ఇబ్బందులు పడుతున్న ఘటన.. కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో చోటు చేసుకుంది.

మహబూబాబాద్ జిల్లా కేసముద్రం పరిధిలోని ఉప్పరపల్లి గ్రామంలో.. ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రానికే అనారోగ్య సమస్యలు ఎదురైయ్యాయి. రహదారి లేక,హెల్త్ సెంటర్ లో కనీసం వైద్య పరీక్షలు చేసే పరికరాలు లేక.. డాక్టర్లను కేటాయించక కేవలం ఉత్సవ విగ్రహంలా గ్రామ నడిబొడ్డున బొడ్రాయిలా దర్శనం ఇస్తున్నాయి.గ్రామంలోని నిరుపేదులు, వృద్ధులు అనారోగ్యానికి గురైతే.. గవర్నమెంట్ దవాఖానకు వెళ్దామని ప్రజలు వద్దామనుకుంటే.. వారికి సరైన రహదారి లేక నరకయాతన పడాల్సిన దుస్తితి ఎదురైతుంది.ఇదంతా ఓఎత్తు అయితే.. హెల్త్ సెంటర్ నిర్మాణం కూడా.. నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్మించారని తెలుస్తోంది. వానకాలమొస్తే.. గోడలకు నిమ్ముురావడం,ప్లాస్టింగ్ పెచ్చులు ఊడిపోవడం లాంటివి జరుగుతున్నాయని గ్రామస్థులు అంటున్నారు.ఉరికి ఉరికి హాడావుడిగా నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం అక్కరకు రాకుండా పోయిందని తెలుస్తోంది.ఆరోగ్య ఉప కేంద్రం చుట్టూ నిర్మించాల్సిన ప్రహరీని నిర్మించకుండా గాలికి వదిలేసారంటూ గ్రామ ప్రజలు మండిపడుతున్నారు. లక్షల రూపాయల ను వెచ్చించి ఊరికి చివర బండరాళ్లతో ఏర్పడిన గుట్టపై ఆరోగ్య ఉప కేంద్రాన్ని నిర్మించారు.నిర్మాణమైతే అట్టహాసంగా పూర్తి చేశారు కానీ సరిపడా సౌకర్యాలను కల్పించలేకపోయారంటూ ప్రజా సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత ప్రభుత్వంలో కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలాన నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మించిన ఆరోగ్య ఉపకేంద్రం ప్రమాదకరంగా మారింది.దీనిపై జిల్లా ఉన్నతాధికారులు మానుకోట నియోజకవర్గానికి నూతనంగా ఎన్నికైనా ఎమ్మెల్యే ఉప్పరపల్లి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రంపై దృష్టి సారించాలని,ఆరోగ్య ఉపకేంద్రానికి సరైన రహదారితో పాటు ప్రహరి గోడ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.వైద్యులు సకాలంలో అందుబాటులో ఉండే విధంగా శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.. మరి గ్రామ ప్రజల ఆరోగ్య దృష్ట్యా అధికారులు ఎమ్మెల్యే స్పందిస్తారా లేదా అనేది వేచి చూడాల్సిందే మరి...

## హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 75 వ గణతంత్ర వేడుకలు..



హన్మకొండ జిల్లా/చౌరస్తా /అక్షరం న్యూస్ :75 వ గణతంత్ర వేడుకలను హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి జాతీయ పతాకాన్నిఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వీట్స్ పంచడం జరిగింది.ఈ సందర్భగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతు భారత దేశ రాజ్యాంగం 1950 లో ఈ రోజు నుంచి అమల్లోకి వచ్చింది. జాతి గర్వించదగిన రోజు. భారతదేశంలోని అన్ని కులాలు మరియు వర్గాల ప్రజలను ఐక్యంగా ఉంచే మన రాజ్యాంగంలోని విభిన్న విలువలను కూడా ఇది గుర్తు చేస్తుంది.భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగం.స్వాతంత్ర్య భారతావని మొట్టమొదటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్ర 26న 21 ఫిరంగుల సెల్యూట్ స్వీకరించడంతోపాటూ, భారత జాతీయ జెండాను ఎగురవేసి దేశాన్ని సంపూర్ణ గణతంత్ర దేశంగా ప్రకటించాడు. భారత రాజ్యాంగానికి 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజుల కాలము పట్టింది. ప్రపంచములోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగముగా గుర్తించబడిందని అన్నాడు.డాక్టర్ బి.ఆర్ అంబెడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని అమలు చేసి నేటికీ 75 సంవత్సరాలు అయిందని అన్నాడు.ఆ రోజు నుండి నేటి వరకు రిపబ్లిక్ డే ను పండగ వాతావరణంగా జరుపుకుంటున్నాం.నేటి యువత ప్రజలు దేశ సేవతో పటు దేశ భక్తిని కలిగి ఉండాలని, భారత రాజ్యాంగం అందించిన హక్కులను, బాధ్యతలను ప్రతి ఒక్కరు పాటించాలి అని అన్నాడు. కాంగ్రెస్ పార్టీ భారత స్వాతంత్ర్యం కోసం ఎంతో కృషి చేసిందని జవహర్లాల్ నెహ్రూ. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ కుటుంబాలు దేశం కోసం అహర్నిశలు శ్రమించేవారని వారి బాటలో మనం నడిచి దేశాభివృద్ధికి ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పాటుపడాలని అన్నాడు.ఈ కార్యక్రమంలో మాజీ మేయర్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ అద్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, మాజీఎం.పి సిరిసిల్ల రాజయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, కార్పో రేటర్లు వేముల శ్రీనివాస్, మామిండ్ల రాజయ్య, పోతుల శ్రీమాన్, చీకటి శారద ఆనంద్, నెక్కొండ కల్పనా కిషన్, టి.పి.సి.సి ఎస్.సి. డిపార్ట్మెంట్ ప్రధాన కార్యదర్శి ఎం.పి. ఆనంద్, నాయకులు బొజ్జ సమ్మయ్య యాదవ్, బిన్నీ లక్ష్మణ్, తౌటం రవీందర్, పులి రాజు, మాజీ కార్పొరేటర్లు నసీమ్ జహాన్, తాడిశెట్టి విద్యాసాగర్, విద్యాసాగర్, వీరగంటి రవీందర్, నలుబొల సతీశ్, మైనారిటీ జిల్లా ఛైర్మన్ మీర్జా అజీజుల్లా బేగ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అద్యక్షురాలు బంక సరళా, ఐ.ఎన్.టి.యూ.సి జిల్లా ఛైర్మన్ కూర వెంకట్, జిల్లా ఓబీసి డిపార్ట్మెంట్ ఛైర్మన్ బొమ్మతి విక్రమ్, జిల్లా ఎస్.సి డిపార్ట్మెంట్ ఛైర్మన్ డాక్టర్ రామకృష్ణ, జిల్లా ఏ.ఐ.యూ.డబ్ల్యూ.సి టిపిసిసి, జిల్లా ఛైర్మన్ గుంటి స్వప్న, పల్లకొండ సతీశ్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు బంక సంపత్ యాదవ్, జిల్లా నాయకులు మేకల ఉపేందర్ నాయిని లక్ష్మా రెడ్డి, అంబేద్కర్ రాజు, మహిళా నాయకులు సుకన్య, తాళ్లపల్లి మేరీ, డివిజన్ అద్యక్షులు, అనుబంధ సంఘాల అద్యక్ష కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



## ఉత్తమ సెక్రటరీగా అవార్డు అందుకున్న బి రాములు

మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జనవరి 26 (అక్షరం న్యూస్ ) ప్రభుత్వం ప్రతి సంవత్సరం వివిధ ప్రభుత్వ శాఖలలో విధి నిర్వహణలో సమర్థవంతమైన సేవలను అందించిన అధికారులకు వారి సేవలను గుర్తించి ప్రతిభా పురస్కారాలను అందించడం జరుగుతుంది. అందులో భాగంగానే మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని కామారం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు ప్రజలకు ఉత్తమమైన సేవలను అందించినందుకు గాను పంచాయతీ సెక్రటరీ బి రాములు కు ఉత్తమ అవార్డు కు ఎన్నికయ్యారు. ఇట్టి అవార్డును మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ గ్రౌండ్స్ లో జరిగిన 75 వ గణతంత్ర దినోత్సవం లో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ పోలిస్ అధికారి ఎస్పీ చేతులమీదుగా ఉత్తమ సెక్రటరీ అవార్డును అందుకున్నారు. ఉత్తమ సెక్రటరీ గా అవార్డు బి రాములు కు పలువురు అభినందనలు తెలియజేశారు.

## గీసుగొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామీ బ్రహ్మోత్సవాలలో పాల్గొని పూజలు నిర్వహించిన పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



వరంగల్ జిల్లా/ గీసుకొండ మండలం /అక్షరం న్యూస్: లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గీసుకొండ మండల కేంద్రం లోని దేవాలయానికి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మెట్ల మార్గం గుండా నడిచి వచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు ముందుగా దేవస్థాన ధర్మకర్తలు పూజారుల దేవాలయానికి వచ్చిన ఎమ్మెల్యే ను పూర్ణకుంభంతో స్వాగతం పలికి అర్చనలు చేసి ఆశీర్వదించి శాలువా కప్పి సన్మానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడం అభినందినేయమని అన్నారు స్వామివారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని అన్నాడు.

### అనంతరం అభివృద్ధి కార్యక్రమంకు సింకుస్థాపన

దాతలు, ప్రభుత్వ సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయని గీసుగొండ మండలం మరియాపురం గ్రామంలోని చర్చిలో సిసి రోడ్డు పనులకు ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి శంకుస్థాపన చేశాడు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ మరియాపురం గ్రామం ఆదర్శ గ్రామంగా గుర్తించబడానికి ప్రణాళికాబద్ధంగా జరిగే అభివృద్ధి స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు.సమాజ హితం కోసం కృషి చేస్తున్న అల్లం బాలకిషోర్ రెడ్డి మరియాపురం గ్రామంలోని చర్చిలో సిసి రోడ్ పనులకు సొంత డబ్బులు వెచ్చించి అభివృద్ధి చేయడం అభినందనీయమని అన్నారు దాతలు, ప్రభుత్వ సహకారంతోనే గ్రామాలు అభివృద్ధి సాధిస్తాయని ఆయన అన్నారు.


## ఘనంగా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



రాజన్న సిరిసిల్ల/ముస్తాబాద్/జనవరి-26(అక్షరం న్యూస్)

ఘనంగా 75వగణతంత్ర దినోత్సవ వేడుకలు ముస్తాబాద్ మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఉదయం నుంచి నుంచి వేడుకలు మొదలవగా చిన్నా పెద్ద అనే తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు మండల వ్యాప్తంగా..మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలలో జాతీయ జెండాలను గురువారం ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ గణేష్, పోలీసు స్టేషన్ లో ఎస్ ఐ శేఖర్ రెడ్డి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో రమాదేవి,సెస్ కార్యాలయంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి,సహకార సంఘాల లలో తన్నీరు బాపు రావు,అన్నం రాజేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీలో అక్కరాజు శ్రీనివాస్, బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సురేందర్ రావు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో యెల్ల బాల్ రెడ్డి,బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు మెరుగు అంజగౌడ్, వివిధ గ్రామాల్లో ఆయా సర్పంచ్ లు,కుల సంఘాల అధ్యక్షులు జాతీయా జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్,మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతీయులు, భారత దేశం విజయవంతంగా ముందుకెళ్లడం మనకు గర్వకారణం అన్నారు. రాజ్యాంగం కోసం కృషి చేసిన వారికి ధన్యవాదాలు తెలిపారు.పలు పాఠశాలలలో విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. మిఠాయిలు పంచి పెట్టారు.

## ఆకట్టుకున్న బాలభారతి విద్యార్థిన సనా వేషధారణ...




ఖమ్మం/ తల్లాడ జనవరి 26 (అక్షరంన్యూస్)

75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా బాలభారతి విద్యార్థి వేషధారణ ఎంతో ఆకట్టుకుంది. పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్న షేక్. సనా మహనీయుల వేషధారణ చూపారులను ఆకట్టుకుంది. అంతేకాకుండా వివిధ పోటీల్లో ఆడి పలు బహుమతులను గెలుస్తుంది. ఈ సందర్భంగా ఆ విద్యార్థిని ప్రతి ఒక్కరికి రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.

## ఓదెల మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు



ఓదెల/పెద్దపల్లి 26(అక్షరం న్యూస్) మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయంలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ బి యాకన్న 75వ గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా జాతీయ పతాకం ఆవిష్కరించారు మండల పరిషత్ కార్యాలయం ఆవరణంలో ఎంపీడీవో జి సత్తయ్య జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ప్రాథమిక వైద్య కేంద్రంలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ సాయబేజి ఖాన్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఐకెపి కార్యాలయంలో ఏపిఎం లతా మంగేష్కర్ ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య కస్తూరిబా పాఠశాలలో ప్రిన్సిపల్ జ్యోతి మోడల్ స్కూల్లో ప్రిన్సిపాల్ ఎండి జావేద్. పొత్కపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై ఎన్ శ్రీధర్ సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి అదేవిధంగా వివిధ గ్రామాలలో సర్పంచులు ఎంపీటీసీలు జాతీయ పతాకారణ ఆవిష్కరించారు అనంతరం పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గంట రాములు ఎంపీపీ కూనారపు రేణుక దేవి డిప్యూటీ తాసిల్దార్ అనిల్ కుమార్ ఏఎ సమ్మిరెడ్డి రెవిన్యూ ఇన్స్పెక్టర్ బి రాజేందర్ సీనియర్ అసిస్టెంట్ వైశాలి ఎంపీ ఎస్ఓ మల్లేష్ మండల సర్వే మంజుల జూనియర్ అసిస్టెంట్ అనిల్ రెవిన్యూ సూపర్ న్యూమరి ఉద్యోగులు రజిత వెంకటేష్ కిరణ్ మౌనిక రాజేశ్వరి నర్సింగ్ బాపు రాజారామ్ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ ఉపసర్పంచ్ టి కుమార్ ఎంపీటీసీ బోడ కుంటి లక్ష్మీ చిన్నస్వామి మారెల్లి శ్రీనివాస్ మల్లయ్య పవన్ కుమార్ భవాని. ఏఎస్ఐ రత్నాకర్ కానిస్టేబుల్ శంకర్ రాజు తదితరులు పాల్గొన్నారు

## ముస్తాబాద్ (143)ప్రెస్క్లబ్ నూతన కార్యవర్గం ఎన్నిక

**అధ్యక్షుడు గా కస్తూరి వెంకట్ రెడ్డి**



రాజన్న సిరిసిల్ల/ ముస్తాబాద్/ జనవరి-26(అక్షరం న్యూస్)

ముస్తాబాద్ మండల ప్రెస్క్లబ్ నూతన కార్యవర్గాన్ని మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ కార్యాలయంలో గురువారం సంఘ సభ్యులు అందరూ కలిసి ఎన్నుకున్నారు నూతన

ప్రెస్ క్లబ్ అధ్యక్షుడిగా కస్తూరి వెంకట్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా తడుక లక్ష్మీ నారాయణ,సుంచు బాబు,కూర సంతోష్,ఉప అధ్యక్షులు గా బరిగెల రమేష్, కోశాధికారి గా రామ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా గున్నాల పర్శరాములు సలహా దారులుగా ,సభ్యులు గా బైరి బాల్ రాజు కొల్లూరి శంకర్, రుద్రోజు శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులను పలువురు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## జిల్లా కలెక్టర్తో అవార్డు పొందిన తహసీల్దార్ ముజిబ్

**మద్నూర్ /జనవరి 26 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**



కామారెడ్డి జిల్లా మద్నూర్ తహసీల్దార్ ముజిబ్ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ద్వారా అవార్డు అందుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా విధులలో నిష్పాక్షికంగా విధులు నిర్వహించి మండల ప్రజలకు అందుబాటులో ఉండి సేవాలు అందిస్తున్న తహసీల్దార్ ముజిబ్ సేవాలను గుర్తించి గౌరవ ప్రధానమైన అవార్డు తో సత్కారించడం జరిగింది. జిల్లా కలెక్టర్ ద్వారా ముజిబ్ అవార్డు అందుకోవడం తో మండల ప్రజలతో పాటు కార్యాలయ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# ఉత్తమ సేవాపతకాలు అందుకున్న పట్టణ పోలీసులు...!

- ఏఎస్సై : మీర్జా యాహియా బేగ్.
- కానిస్టేబుళ్లు : గోపాల్... సునీత లకు ప్రశంసాపత్రాలు అందజేత.



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 26 (అక్షరం న్యూస్):

రాజన్న సిరిసిల్ల జిల్లాలో శుక్రవారం భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని జిల్లాలో ఉత్తమ సేవలను అందించిన పోలీసు సిబ్బందిని గుర్తించి, వారిని ప్రోత్సహించే దిశలో భాగంగా ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగింది. ఈ నేపథ్యంలో జిల్లాలోని వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న మీర్జా యాహియా బేగ్ (ఏఎస్సై-654),కానిస్టేబుళ్లు గోపాల్(పీసీ-931),సునీత(డబ్ల్యు పీసీ-20) లు శుక్రవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ చేతుల మీదుగా ఉత్తమ సేవాపతకాలను (ప్రశంసాపత్రాలు) అందుకున్నారు. ఈ సందర్భంగా పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ కరుణాకర్,పోలీసు సిబ్బంది,పట్టణంలోని పలువురు ప్రజాప్రతినిధులు,యువత హర్షం వ్యక్తం చేసి,ఏఎస్సై మీర్జా యాహియా బేగ్, కానిస్టేబుళ్లు గోపాల్, సునీత లకు అభినందనలు తెలియజేశారు.

# ప్రజల పక్షం... అక్షరం దినపత్రిక

- కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్
- అక్షరం క్యాలెండర్ ఆవిష్కరణ



పెద్దపల్లి టౌన్ జనవరి 26 అక్షరం న్యూస్

సమాజంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారాన్ని పోరాడేది అక్షరం దినపత్రిక అని అన్నారు. పెద్దపల్లి పట్టణ మున్సిపల్ కౌన్సిలర్ కొలిపాక శ్రీనివాస్ శుక్రవారం రోజున అక్షరం దినపత్రిక కాలెండర్ ను ఆవిష్కరించిన సందర్భంగా కొలిపాక శ్రీనివాస్ మాట్లాడుతూ పత్రికలు ఎల్లవేళలా ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండి పని చేయాలని కోరారు. నేటి సమాజంలో పత్రికల పాత్ర కీలకమైందని వీటికి స్వేచ్ఛ ముఖ్యమని అన్నారు. పత్రికల్లో పని చేసే జర్నలిస్టులకు పత్రికలకు కూడా స్వేచ్ఛ ఉండాలని ఆయన అన్నారు. ఎవరికి భయపడకుండా నిర్భయంగా నిస్సాంకోచంగా వార్తలు రాసి నిజా నిజాలను నిగ్గు చేర్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మత్స్య కార్మిక సహకార సంఘం చైర్మన్ కొలిపాక నర్సయ్య కొలిపాక చిరంజీవి అక్షరం స్టాఫ్ రిపోర్టర్ దొమ్మటి రాజేష్, టౌన్ రిపోర్టర్ నూనె శ్రీనివాస్, తిరుపతి, కొలిపాక మొండయ్య, బొజ్జ రాజులు, శంకర్ పాల్గొన్నారు.

# ఏబీవీపీ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవం



పెద్దపల్లి టౌన్ జనవరి 26 అక్షరం న్యూస్

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపారు ఏబీవీపీ కన్వీనర్ అజయ్ ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా విభాగ్ కన్వీనర్ అజయ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ముందుగా అందరికీ 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ స్వరాజ్యం నుండి సురాజ్యం దాకా ఏడున్నర దశాబ్దాల ప్రస్థానంలో ఎన్ని ఆటుపోట్లు సంభవించినా తడబడుకుంటూనైనా నిలబడ్డాం కానీ సార్వభౌమాధికారాన్ని మన పక్క దేశాల్లో లాగా తాకట్టు పెట్టి తలవంచలేము అన్నారు ఆర్టికల్ 370 దారుణాలను ఎమర్జెన్సీ చీకట్లను సంతుష్టీకరణ రాజకీయాలను అనుభవించినా రాజ్యాంగ స్ఫూర్తితో ప్రేరణ పొందిన ప్రజా చైతన్యంతో ప్రజాస్వామ్యయుతంగా గెలుపొంది గణతంత్రాన్ని నిలబెట్టుకున్నాం అని తెలిపారు ప్రపంచంలో రోజు రోజుకు పెరుగుతున్న నియంతృత్వ ధోరణి సామ్రాజ్యవాదం విస్తరణవాదం మత చాందాసవాదాలతో చిన్నాభిన్నమైన దేశాలు తమ ఉనికిని కోల్పోతూ నిర్వీర్యమవుతున్న నేటి కాలంలో మూడో ప్రపంచ దేశంగా కన్ను తెరిచిన నాటి నుండి మూడో అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా అవతరించబోతున్న మన జనస్వామ్య భారత్ విజయం వెనక ఉంది రాజ్యాంగ కర్తల దిశా నిర్దేశమే అని అన్నారు జన భారతం నవ భారతంగా మారుతున్న ప్రస్తుత సమయంలో బాధ్యతలు నిర్వర్తిస్తూ హక్కుల సాధనకై ప్రజాస్వామిక పంథాలో ఉద్యమించే నాయకత్వానికి పెద్దపీట వేస్తూ గణతంత్ర భారత్ ను ఘనమైన భారత్ గా మరల్చడంలో క్రియాశీల పౌరుడిగా పౌరురాలుగా మన వంతు పాత్రను స్వాభిమానంతో పోషిద్దాం స్వయం స్వావలంబన వైపు పయనిద్దాం పంక్తిలో చివరి వ్యక్తి వరకు సంక్షేమ ఫలాలు లభించే సురాజ్యాన్ని స్థాపిద్దాం అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ బండి రాజశేఖర్ స్టేట్ సోషల్ మీడియా కో కన్వీనర్ శ్రీపాతి సాయి తేజ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు యతీరాజు అజయ్ జోనల్ ఇంచార్జ్ లు అరవింద్ రాకేష్ నాయకులు శ్రీదత్తా గణేష్ విష్ణువర్ధన్ అఖిల్ బన్నీ అభిరామ్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి26/అక్షరం న్యూస్:-మండల పరిధిలో 75వ గణతంత్ర దినోత్సవ దినాన్ని పురస్కరించుకొని శుక్రవారం అయిజ పట్టణం పాత బస్టాండ్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టిపిసిసి అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలి ఆచారి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసి గణతంత్ర వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మరియు పట్టణ ముఖ్య నాయకులు పాల్గొన్నారు

# ఘనంగా గణతంత్ర్యం..



హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 26 (అక్షరం న్యూస్):

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల వ్యాప్తంగా 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యాసంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, మండల వ్యాప్తంగా అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, ప్రైవేట్ సంస్థల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ముందుగా మండల తహసిల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో ప్రవీణ్ కుమార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో భాస్కర్,ముల్కనూర్, వంగర పోలీస్ స్టేషన్ లలో ఎస్సైలు సాయిబాబు, వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్యాలయంలో ఏవో అఫ్జల్ పాషా, ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణ చందర్, జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాలాపన చేశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ గొప్పతనాన్ని కీర్తించారు. మండలంలోని ముల్కనూర్ గ్రామంలో వివిధ పాఠశాలల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జక్కుల అనిత,జెడ్పిటిసి వంగ రవీందర్, ఏపీవో కుమారస్వామి, రెవిన్యూ ఇన్స్పెక్టర్ నరసింహ, రాజు, మండల ప్రజా పరిషత్ కార్యాలయ సిబ్బంది, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించిన టిడిపి శ్రేణులు...



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 26/అక్షరం న్యూస్:

75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా తెలుగుదేశం పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు కోటగిరి పాపయ్య అధ్యక్షతన సింగరేణి కాలరీస్ లేబర్ యూనియన్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ పెద్దపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి జాతీయ జెండా పతాక ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన సందర్భంగా రిపబ్లిక్ డే ను నిర్వహించు కుంటున్నామని ,భారత రాజ్యాంగం వల్లనే దేశంలోని పేద బడుగు బలహీన వర్గాలకు స్వాతంత్ర ఫలాలు అందుతున్నాయని ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ప్రధాన చౌరస్తాలో తెలుగుదేశం పార్టీ రామగుండం కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ కోటగిరి పాపయ్య పతాకా విష్కరణ చేసి ప్రసంగించారు 75 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ దేశంలో ప్రతి పౌరునికి రాజ్యాంగ బద్ధమైన హక్కు కల్పించబడిందని అది భారత రాజ్యాంగం వలనే సాధ్యమైందని ,దేశంలో ప్రజలందరూ స్వేచ్ఛ స్వాతంత్ర్యలతో ఉన్నారంటే భారత రాజ్యాంగ అమలు వలనే సాధ్యమైందని ఆయన తెలిపారు .తర్వాత బస్టాండ్ కాలనీలో రామగుండం కార్పొరేషన్ పార్టీ ప్రధాన కార్యదర్శి సంగేపు రాజు జాతీయ జెండా పతాకావిష్కరణ చేశారు. అనంతరం జిఎం ఆఫీస్ కాలనీలో జెండాను రాష్ట్ర నాయకులు హనుమ రాజమల్లు జాతీయ జెండా పతాకావిష్కరణ చేశారు. అనంతరం 8 వ కాలనీలో పార్లమెంటరీ టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షులు ఎండి వాజిద్,టిఎన్టియుసి నాయకులు చెవ మల్లయ్య తెలుగు మహిళా రాష్ట్ర కార్యదర్శి న రెడ్డి స్వరాజ్యం,జాతీయ జెండాలను ఎగురవేశారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కార్పొరేషన్ మహిళ అధ్యక్షురాలు రోడ్డ బానమ్మ పార్లమెంట్ మహిళా కార్యదర్శి కోసి నర్మద,కార్పొరేషన్ మహిళ ప్రధాన కార్యదర్శి ఆలూరు రాజకుమారీ,నియోజక వర్గ మహిళా అధ్యక్షురాల మాటేటి లక్ష్మి,రాష్ట్ర నాయకులు గుండబోయిన ఓదెలు పాల్గొన్నారు. పాలకుర్తి మండలం లో పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రం అంకి రెడ్డి ఎలుకలపల్లిలో జాతీయ జెండాను ఆవిష్కరిం చారు గుంటూరుపల్లె గ్రామ అధ్యక్షుడు సతీష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

# ఖని లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..!



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 26/అక్షరం న్యూస్:

గోదావరిఖని కళ్యాణ్ నగర్ లోని ఆపిల్ కిడ్స్ స్కూల్ లో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. అంతకుముందు ప్రిన్సిపాల్ గాలి సునీత రవి జాతీయ పతాకాన్ని ఎగరవేసి శుభాకాంక్షలు తెలిపారు. గణతంత్ర దినోత్సవ ఆవశ్యకతను విద్యార్థులకు వివరించారు. వివిధ విభాగాలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అనిత, ఇంచార్జి అరుణ, సుస్మితటీచర్స్, పేరెంట్స్, స్టూడెంట్స్ తదితరులు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.

# క్రీడలతో మంచి ఆరోగ్యం

**మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్.**



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 26/అక్షరం న్యూస్:

క్రీడలు ఆడటం మూలంగా మానసిక ఉల్లసంతో మంచి ఆరోగ్యం పోందవచ్చని రామగుండం మాజీ శాసన సభ్యులు కోరుకంటి చందర్ అన్నారు. గోదావరి ప్రిమియర్ లీగ్ నిర్వహించిన క్రికెట్ పోటీల ముంగింపు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ముఖ్య అతిథిగా పాల్గొని గెలుపోందిన టీంకు బహుమతులు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువత క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలన్నారు. క్రికెట్ పోటీలను నిర్వహించిన నిర్వహకులను అభినందించారు. ఈ కార్యక్రమం లో కార్పోరేటర్ కవిత సరోజిని నాయకులు అచ్చే వేణు తోకల రమేష్ జితేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ భవనం ప్రారంభించిన సర్పంచ్ బక్క యాదగిరి యాదవ్



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ ) జనవరి 26:

రఘునాథపల్లి మండలంలోని రామరాయిని బంగ్లా గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ నిధులతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాన్ని గ్రామ సర్పంచ్ బక్క యాదగిరి యాదవ్ ప్రారంభించారు. రూ. 20 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా కేవలం మూడు నెలల్లోనే నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఏర్పాటు చేసి గ్రామ సమక్షంలో సర్పంచ్ ప్రారంభించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద రిపబ్లిక్ డే సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన రామారాయని బంగ్లా గ్రామం కు తనను తొలి సర్పంచిగా గెలిపించిన గ్రామ ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్తులు ప్రభుత్వ సహకారంతో నూతన గ్రామపంచాయతీ భవనం నిర్మించినట్టు తెలియజేశారు పార్టీలకు అతీతంగా రామారాయని గ్రామాన్ని గత ఐదేలుగా అభివృద్ధి పరిచినట్లు తెలిపారు రానున్న కాలంలో గ్రామాన్ని మరింత అభివృద్ధి పరచుకుందామని దాతలు ప్రజల సహకారంతో మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మారబోయిన మమత సుధీర్, పంచాయతీ కార్యదర్శి బసవరాజ్ మౌనిక, వార్డు మెంబర్లు మెరుగు కరుణాకర్, మద్దెల లక్ష్మి, తోట అనిత, మెరుగు పద్మ, బక్క ఆంజనేయులు, మెరుగు వెంకటేశ్వర్లు, మద్దెల వెంకటేష్, కలు కూరి రమేష్, మెరుగు యమున, గ్రామ పెద్దలు మారబోయిన కనకరాజు, మడుపు పెద్ద కుమారస్వామి, సాధం కుమారస్వామి, మెరుగు హరీష్,, బక్క మల్లేష్, గంధం సత్యనారాయణ, కనుకూరి కనకరాజు, మడిపోజు కరుణాకర్, తోట కనకరాజు, మెరుగు రాజు తదితరులు పాల్గొన్నారు.


# అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం



హనుమకొండ/భీమదేవరపల్లి/ జనవరి 26 (అక్షరం న్యూస్):

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. మండలంలోని ముల్కనూర్ గ్రామానికి చెందిన ప్రముఖ ఉపాధ్యాయులు బేరి యాదగిరి అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతిపెద్ద రాజ్యాంగాన్ని భారతదేశానికి అందించిన అంబేద్కర్ ను దేవుడిగా కొనియాడాలన్నారు. భారతదేశంలో గణతంత్ర దినోత్సవాన్ని భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజుగా జరుపుకుంటారన్నారు. 1950 జనవరి 26న భారత ప్రభుత్వ చట్టానికి (1935) బదులు భారత రాజ్యాంగం దేశ పరిపాలనకు మార్చుడాన్ని భారత గణతంత్ర దినోత్సవం అంటారన్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ గొప్పతనాన్ని వివరించారు. దేశంలోని ప్రతి పౌరుడు గణతంత్ర దినోత్సవం రోజు అంబేద్కర్ ను ధ్యానించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉమామహేశ్వర్, గోపాల్ రెడ్డి, సురేష్, నవీన్, విద్యార్థులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవ కార్యక్రమం లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే షిండే



మద్నూర్ /జనవరి 26(అక్షరం న్యూస్ - కామారెడ్డి )

మద్నూర్ కేంద్రంలోని గణతంత్ర దినోత్సవ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే పాల్గొన్నారు. మండల పరిషద్ కార్యాలయం జెండా ఆవిష్కరణ ఎంపీపీ వాగ్మారె లక్ష్మి బాయి జెండా ఆవిష్కరించడం జరిగింది. జెండా ఆవిష్కరణ లో బి. ఆర్. ఎస్. మాజీ ఎమ్మెల్యే హన్మంత్ షిండే, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా గీత కార్మికుడు చెరుకు శ్రీనివాస్ గౌడ్ కు సన్మానం...




**మహబూబాబాద్/కేసముద్రం/జనవరి 26/అక్షరం న్యూస్:** రిపబ్లిక్ డే సందర్భంగా మండలంలోని అమీనాపురం గ్రామానికి చెందిన గీత కార్మికుడు చెరుకు శ్రీనివాస్ గౌడ్ ను,గ్రామ సర్పంచ్ పురం రాజమణి రమేష్,ఉపసర్పంచ్ ఆరిద్రపు శ్రీనివాస్, గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సోలాపురపు యాకుబ్ రెడ్డి,లింగాల యుగంధర్ ఆధ్వర్యంలో శుక్రవారం నాడు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం గీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు.

## ఎన్టీపీసీ భగత్ సింగ్ కాలనీ లో జాతీయ జెండా ఆవిష్కరణ



**జ్యోతి నగర్ జనవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** 75 వ రిపబ్లిక్ డే సందర్భంగా ఎన్టీపీసీ భగత్ సింగ్ కాలనీ లో శుక్రవారం సిపిఎం రామగుండం ఏరియా కమిటీ కార్యదర్శి ఎం రామాచారి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో భగత్ సింగ్ కాలనీ కమిటీ కార్యదర్శి జి. సతీష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు ఎన్.బిక్షపతి మాట్లాడుతూ ,మనకు 1947 లో స్వాతంత్ర్యం వచ్చినప్పటికి మన దేశ పరియాలనా విధానం ఎలా ఉండాలో రాజ్యాంగాన్ని తయారుచేసుకొని ఈ రోజు అమలులోకి వచ్చిన రోజని ,రాజ్యాంగం ఇచ్చిన హక్కులు కాపాడుకోవలసిన బాధ్యత ప్రతి భారతీయ పౌరుడిపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం రామాచారి,.బిక్షపతి, సతీష్, బి.తిరుపతి,ఎన్. భాగ్య,లింగయ్య, మధు,గీతాంజలి, వినోద్,తిరుపతి శ్రీకాంత్,డానియల్,పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు పరీక్ష సామాగ్రి వితరణ...



**మహబూబాబాద్/కేసముద్రం/జనవరి 26/అక్షరం న్యూస్:** కేసముద్రం మండలం కాట్రపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకుంటున్న నిరుపేద విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని జుత్తి కిరణ్ ప్రసాద్ రజితలు శుక్రవారం నాడు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి చక్కగా చదువుకొని చదువుకున్న పాఠశాలకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. శ్రమ మీ ఆయుధమైతే విజయం మీ బానిస అవుతుందని జాతిపిత మహాత్మాగాంధీ చెప్పిన సూక్తిని విద్యార్థులంతా ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలని తెలిపారు. గణతంత్ర దినోత్సవం నాడు విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేయడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. అనంతరం పరీక్ష సామాగ్రిని అందించిన దాత జుత్తి కిరణ్ ప్రసాద్ రజితలకు విద్యార్థులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జల్లే సైదమ్మ రవీందర్,గ్రామ ఎంపీటీసీ గుగులోత్ సునీత దస్రు నాయక్,పాఠశాల చైర్మన్ బానోత్ వెంకన్న,ప్రధానోపాధ్యాయులు వీరభద్రయ్య,ప్రణీత,పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్,లక్ష్మి,మురళి, రామ్మూర్తి,వెంకన్న,హరికిషన్,కార్యదర్శి ప్రవీణ్,చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు...

## విద్యావంతులు ఓటు హక్కును వినియోగించుకోవాలి: ఎమ్మెల్యే దొంతి

**- గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదు కన్వీనర్ గా సతీష్ రెడ్డి, గండు రమేష్ బాబు నియామకం**



**వరంగల్ జిల్లా/నర్సంపేట డివిజన్/ జనవరి 26 అక్షరం న్యూస్:** విద్యామంతులు డిగ్రీ పూర్తి చేసి మూడు సంవత్సరాలు గడిచిన ప్రతి ఒక్కరు ఎమ్మెల్సీ ఎన్నికల కొరకు ఓటు హక్కు నమోదు చేసుకొని ఓటు హక్కును వినియోగించుకోవాలని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవ రెడ్డి అన్నారు నర్సంపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాధవరెడ్డి సమక్షంలో ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదు కోసం కాంగ్రెస్ పార్టీ నర్సంపేట డివిజన్ కన్వీనర్ గా పబ్బతి సతీష్ రెడ్డి, మండల ఇన్చార్జిగా గండు రమేష్ బాబును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ మాపై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన ఎమ్మెల్యే మాధవ రెడ్డి కి కృతజ్ఞతలు తెలుపుతూ,డివిజన్ లోని గ్రాడ్యుయేట్స్ అందరూ ఓటు నమోదు చేసుకునేలా చొరవ తీసుకుంటామని అన్నారు. గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు.

## జాతీయ జెండా ఎగరవేసిన కమిషనర్



**మహబూబాబాద్ బ్యూరో అక్షరం న్యూస్ జనవరి 26:** పురపాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ కటకంగూరి ప్రసన్న రాణి జాతీయ జెండా ఎగరవేశారు. గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం జిల్లా కేంద్రంలోని పురపాలక సంఘ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే భూక్య మురళినాయక్, మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ ఎండి ఫరీద్ , ఫ్లోర్ లీడర్లు, వార్డు కౌన్సిలర్లు, అధికారులు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

# సాంకేతిక సవాళ్లను అధిగమించి

# తెలంగాణ ప్రాజెక్టులో ఇక పూర్తిస్థాయి విద్యుత్ ఉత్పత్తి..





**- 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఎన్ టి పిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్..**

**జ్యోతి నగర్ జనవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ :** 75వ గణతంత్ర దినోత్సవాన్ని శుక్రవారం పురస్కరించుకొని ఎన్టిపిసి టౌన్షిప్ లోని మహాత్మా గాంధీ స్టేడియంలో గణతంత్ర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (రామగుండం %ఁ% తెలంగాణ) కేదార్ రంజన్ పాండు, మహాత్మా గాంధీ స్టేడియంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీఐఎస్ఎఫ్ యూనిట్ జవాన్ల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. టౌన్షిప్‌లోని వివిధ పాఠశాలల విద్యార్థుల కవాతు అనంతరం గౌరవ వందనం సమర్పించారు. ఎన్టిపిసి ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులను ఉద్దేశించి ఈడి రంజన్ పాండు మాట్లాడుతూ ఎన్‌టిపిసి యొక్క అద్భుతమైన చరిత్ర మరియు దేశ అభివృద్ధిలో దాని సహకారాన్ని ప్రస్తావిస్తూ గణతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. 1600 మెగావాట్ల తెలంగాణ థర్మల్ పవర్ స్టేషన్ లోని రెండు యూనిట్లు సాంకేతిక సేవలను అధిగమించి ఇక పూర్తిస్థాయి విద్యుత్ ఉత్పత్తి చేయడానికి ఉపక్రమించాయని అన్నారు. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సంస్థ యొక్క స్థిరమైన వృద్ధి కోసం టాప్ మేనేజ్‌మెంట్ యొక్క ప్రధాన అంచనాలను మరింత వివరించారు. మరియు లక్ష్యాలను సాకారం చేయడానికి తమ ఉత్తమ ప్రయత్నాలను అందించడానికి రామగుండం మరియు తెలంగాణ అధికారుల ఉద్యోగుల బృందాన్ని ప్రోత్సహించారు. ఎన్‌టిపిసి టౌన్‌షిప్‌లోని సెయింట్ క్లియర్ సచ్ దేవా జెడ్పి హై స్కూల్ కేంద్రీయ విద్యాలయ పాఠశాలలకు చెందిన విద్యార్థులు తమ సాంస్కృతిక ప్రతిభను ప్రదర్శించి ఈవెంట్ యొక్క మొత్తం వైభవాన్ని పెంచారు. ఈ సందర్భంగా కేదార్ రంజన్ పాండు ఇతర ప్రముఖులతో కలిసి అత్యుత్తమ పనితీరు కనబరిచిన ఉద్యోగులకు బిజినెస్ యూనిట్ హెడ్ మెరిటోరియస్ అవార్డును అందజేశారు. సిఐఎస్ఎఫ్ సిబ్బంది, ఇండియన్ కాఫీ హౌస్ %ఁ% భద్రతా అధికారులు కూడా తమ నిరంతర సేవలను అందించినందుకు సత్కరించారు. కవాతులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. స్పోర్ట్స్ కౌన్సిల్ సభ్యులను కూడా అవార్డులతో ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో చిన్మయి దాస్ ప్రెసిడెంట్ డిఎంఎస్, అన్ని జిఎంలు ఈజీఎం హెచ్ఆర్ విజయ్ కుమార్ , సీనియర్ కమాండెంట్, సిఐఎస్ఎఫ్, హెచ్ఓడిలు, దీప్తి మహిళా సమితి సభ్యులు, యూనియన్లు మరియు అసోసియేషన్ల ఆఫీస్ బేరర్లు మరియు ఉద్యోగులందరూ కుటుంబ సమేతంగా పాల్గొన్నారు.





## మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) జనవరి 26, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ మండలంలో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ ప్రైవేటు కార్యాలతో పాటు వివిధ ముఖ్య ప్రదేశాలలో జెండా ఎగుర వేశారు పట్టణం లోని పోలీస్ స్టేషన్ లో సీ.ఐ జగదీష్ జెండాను ఆవిష్కరించగా, మున్సిపల్ కార్యాలయం ముందున్న కూడలి తో పాటు మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మల్లికార్జున్ గౌడ్ జెండాను ఎగరవేశారు. పట్టణం లోని పాత జెండా వద్ద మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ బిరుదు సమత కృష్ణ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ప్రభాకర్ రావు ట్రాన్స్కో కార్యాలయంలో ఏడి రవీందర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ రమా సింగిల్ విండో కార్యాలయాలలో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ దేవరనేని మోహన్ రావు జూపల్లి సందీప్ రావు కోట వీణ రాజ మల్లారెడ్డి గడ్డం మహిపాల్ రెడ్డి లు జాతీయ జెండాను ఎగురవేశారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో ప్రత్యేక శ్రేణి కార్యదర్శి మండల్ పరిషత్ కార్యాలయంలో ఎం.పీ.పీ పోన్నమనేని బాలాజీ రావు సివిల్ జూనియర్ కోర్టులో జడ్జి ప్రియాంక తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మధుసూదన్ రెడ్డి రైస్ మిల్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షులు పురుషోత్తం రావు తోపాటు మండలంలోని వివిధ ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు గ్రామ పంచాయతీలలో సర్పంచులు ముఖ్య కూడలిలలో ఎంపీటీసీలు మాజీ ప్రజాప్రతినిధులు తోపాటు ఆటో స్టాండ్ బస్టాండ్ ప్రైవేట్ ప్రభుత్వ రంగ సంస్థలైన బ్యాంకులు, వివిధ కుల సంఘాలు, జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలు నిర్వహించారు. మండలంలో ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు వివిధ దేశ నాయకుల వేషధారణలతో మువ్వన్నెల జెండా లతో ర్యాలీలు నిర్వహించారు అనంతరం స్థానిక మున్సిపల్ కార్యాలయం సమీపాన విద్యార్థినిలు కోలాటాల ఆట ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులతో పాటు రైస్ మిల్లర్లు స్వచ్ఛంద సంస్థలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రుడి ఆలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 26 (అక్షరం న్యూస్):** ఉత్తర తెలంగాణలో ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రం కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయంలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆలయ అర్చకులు, వేద పండితులు భద్రకాళి సమేత వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఈవో కిషన్ రావు జాతీయ జెండాను ఆవిష్కరించి గీతాలాపన చేశారు. ఈ కార్యక్రమంలో అర్చకులు రాజయ్య, మొగిలిపాలెం రాంబాబు, శ్రీకాంత్, ఆలయ సిబ్బంది రామకృష్ణారావు, సంజీవరావు, శ్రీధర్, బిక్షపతి, రాజు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ బహూకరణ



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/జనవరి26/అక్షరం న్యూస్:-మండల పరిధిలో 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జడ్పిహెచ్ఎస్ ఉప్పల పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 51 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ మరియు జామెట్రీ బాక్సులను ఉప్పల గ్రామంలో కరెంటు డిపార్ట్మెంట్లో ఆర్టిజన్ గా పనిచేస్తున్న రంగారెడ్డి సహృదయంతో విద్యార్థులకు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా రంగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పదవ తరగతి బోర్డు పరీక్షలలో మంచి గ్రేడ్ పాయింట్స్ సాధించి పాఠశాలకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరడం జరిగింది. అదేవిధంగా ఉన్నత విద్యను అభ్యసించి జీవితంలో మంచి స్థాయిలో స్థిరపడాలని సూచించడం జరిగింది. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ జామెంట్రీ బాక్సులు పంపిణీ చేసిన రంగారెడ్డి ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే. నరసింహులు మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఘనంగా శాలువాతో సన్మానించడం జరిగింది.

## క్యాతనపల్లి మున్సిపాలిటీలో ఆకస్మికంగా ఎమ్మెల్యే వివేక్ పర్యటన

- రైల్వే ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులపై ఆరా తీసిన ఎమ్మెల్యే
- వేగంగా ఆ పనులు పూర్తిచేయాలని ఆదేశాలు





మంచిర్యాలబ్యూరో/రామకృష్ణాపూర్,జనవరి26,(అక్షరం న్యూస్):మంచిర్యాల జిల్లాలోని చెన్నూరు అసెంబ్లీ నియోజకవర్గంలో గల క్యాతనపల్లి మున్సిపాలిటీలో శుక్రవారం చెన్నూరు శాసనసభ్యులు డాక్టర్ వివేక్ వెంకటస్వామి ఆకస్మికంగా పర్యటించారు. ఆ క్రమంలో చూస్తే..ఆరోజు మార్నింగ్ వాక్ లో భాగంగా క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధిలోని గద్దెరాగడి,సాయికుటీర్,బిజోన్ ప్రాంతాలలో ఎమ్మెల్యే వివేక్ ఎట్టకేలకు అక్కడి ప్రాంతాలలో ఆయన పర్యటించారు. ఆ నేపద్యంలోనే సంబంధిత మున్సిపాలిటీలోని డ్రైనేజీలను ఆయన పరిశీలించారు. దాంతో అక్కడి ప్రజల సమస్యలను నేరుగా ఆయన తెలుసుకున్నారు. అనంతరం క్యాతనపల్లి ఫ్లై ఓవర్ బ్రిడ్జి పనులను సైతం ఎమ్మెల్యే అత్యంత శ్రద్ధతో ఆ బ్రిడ్జి వద్దకు వెళ్లి ఆయన పరిశీలించారు. ఆ సందర్భంగా అక్కడి భూ నిర్వాసితులకు రెండు మూడు రోజుల్లో నష్టపరిహారం కూడా చెల్లించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా క్యాతనపల్లి ఫ్లై-ఓవర్ బ్రిడ్జి యొక్క ఆర్ఓబి పనులను ఎక్కువ మిషన్లు పెట్టి లేదా మ్యాన్ పవర్ ఎక్కువ పెట్టైనా సరే ఆ బ్రిడ్జి యొక్క పనులు వేగంగా పూర్తి అయ్యేవిధంగా చూడాలని సంబంధిత కాంట్రాక్టర్ కు ఫోన్ ద్వారా సూచించారు. ఆ తరుణంలో సకాలంలో అభివృద్ధి పనులు పూర్తిచేయాలని లేకుంటే ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకుంటామని అధికారులు,కాంట్రాక్టర్లను ఎమ్మెల్యే వివేక్ హెచ్చరించారు. ఆ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పి.రఘునాథరెడ్డి,ఎండి.అబ్దుల్ అజీజ్,ఒడ్నాల శ్రీనివాస్,క్యాతనపల్లి మున్సిపాలిటీ కమిషనర్ జి.వెంకటనారాయణ,మున్సిపాలిటీ ఉద్యోగ సిబ్బంది,స్థానిక ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విశిష్ట సేవ అవార్డు అందుకున్న అయిజ మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్



**గద్వాల జిల్లా/అయిజ మండలం/జనవరి26/ అక్షరం న్యూస్:** మండల పరిధిలో మున్సిపాలిటీ కేంద్రంలో మున్సిపాలిటీ అభివృద్ధి కోసం సేవలు అందించినందుకు శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో పరేడ్ గ్రౌండ్ లో జిల్లా కలెక్టర్ బి యం సంతోష్ చేతుల మీదుగా విశిష్ట సేవ అవార్డును అయిజ మున్సిపాలిటీ కమిషనర్ నిత్యా నంద్ అందుకున్నారు. ఈ విషయమై ఆయనను మున్సిపల్ అధికారులు ప్రజాప్రతినిధులు పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జడ్పీ చైర్మన్ సరిత,కార్యక్రమంలో గద్వాల్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి,అలంపూర్ శాసనసభ్యులు విజయుడు,జిల్లా ఎస్పీ రితిరాజ్,జిల్లా అడిషనల్ కలెక్టర్ అపూర్వ చౌహాన్ కె ఉన్నారు.

## మహిళ సమన్వయ సమితి కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



**వరంగల్ జిల్లా/ నర్సంపేట డివిజన్/ జనవరి 26 అక్షరం న్యూస్:** 26 జనవరి 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా మహిళా సమన్వయ సమితి కార్యాలయంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది. అధ్యక్షురాలు చిలువేరు రజనీ భారతి జెండా ఆవిష్కరణ చేయగా కార్యదర్శి గొర్రె . రాధా, టిఎల్ఎఫ్ అధ్యక్షురాలు ఆడపు రమాదేవి, కౌన్సిలర్ నాయిని సునీత, ఏడిఎంసి ఎస్.కె వహీదా, వజన పెల్లి. శారద, దాసరి రమ, సుంకర నేను జానకి, నూనె పద్మ, కోమటి సరోజన, వేల్పుల శ్రీలత, నాడెం ఇందిరా, కుసుమ విజయలక్ష్మి, చింతం కళావతి, గండు శ్రీదేవి, బొంకూరు హైమ, గుంటి ఉమారాణి, తాబేటి భారతమ్మ, దొడ్డ చందన, సుందరగిరి పుష్పలీల, కోలా విజయ, కోలా పద్మ, ఆరేళ్ల విమల, సంగరబోయిన. యశోద, పద్మ,, గద్ద జ్యోతి మహిళా సమన్వయ సమితి మహిళలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ కాలనీ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...



**జ్యోతి నగర్ జనవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్:** 75వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శుక్రవారం స్థానిక ఇందిరమ్మ కాలనీ పీకే రామయ్య క్యాంపు లోని ప్రేమ చారిటబుల్ ట్రస్ట్, పర్ఫెక్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ సౌజన్యం తో ట్రస్ట్ ఆవరణములో, పార్క్ సమీపంలో రెండు జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక రెండవ డివిజన్ కార్పొరేటర్ ఎన్వి రమణారెడ్డి , మాజీ కార్పొరేటర్ శ్రీ కత్తెరమల్ల సుజాత -రమేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ముందు గా కార్యక్రమాన్ని ఉద్దేశించి కత్తెరమళ్ళ రమేష్ ఎన్వి వి రమణారడ్డి తరువాత కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు . బాబా సాహెబ్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను ఆయన కొనియాడినారు. అంబేద్కర్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని దేశానికి సేవలు చేయాల న్నారు. సమాజ అభ్యున్నతి కోసం పాటుపడాల న్నారు. అనంతరం కార్పొరేటర్ రమణారెడ్డి, మాజీ కార్పొరేటర్ కత్తరమళ్ళ రమేష్ ఇద్దరు కలిసి మహానుభావుల చిత్రపటాలకు పూల మాలలు వేసి, కొబ్బరికాయలు కొట్టినారు. . అనంతరం మిఠాయిల పంపిణి జరిగింది.ట్రస్ట్ ఆవరణములో, ఏరియా పార్క్ సమీపములో జరిగిన రెండు వేరు,వేరు జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ట్రస్ట్ నిర్వాహకులు దాసరి స్వప్న మహేష్ అధ్యక్షతన జరిగిన ఈ ఆవిష్కరణ కార్యక్రమాలలో స్థానికులు డీలర్ వసంత, డాక్టర్ అలీ, మంతెన సతీష్-ప్రసన్న, కాదాసు రాజేశ్వరి స్వప్న అజయ్, రాజు, ఛాంబటి రజిత, చిలకమ్మా, మలమ్మా ట్రస్టు సభ్యులు గాజుల సతీష్, ఆముదాల శ్రీనివాస్, సిహెచ్ సతీష్,కిరణ్ కుమార్, అనిల్, స్థానికులు పాల్గొన్నారు.

## తుమ్మల యుగంధర్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు బండి బాలశౌరి..



**ఖమ్మం/తల్లాడ జనవరి 26 (అక్షరం న్యూస్):** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు, కాంగ్రెస్ పార్టీ నేత తుమ్మల యుగంధర్ ను తల్లాడ మండలంలోని లక్ష్మీపురం గ్రామానికి చెందిన బండి బాలశౌరి కలిశారు. హైదరాబాదులో జరిగిన కాంగ్రెస్ పార్టీ బూతు లెవెల్ సమావేశానికి లక్ష్మీపురం నుండి బాలశౌరి వెళ్లారు. ఈ సందర్భంగా అక్కడ తుమ్మల యుగంధర్ ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆధ్వర్యంలో తమ గ్రామంలో పార్టీ ఈసారి స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను కైవసం చేసుకుంటామని ధీమా వ్యక్తం చేశారు.

## తుమ్మల యుగంధర్ ను కలిసిన కాంగ్రెస్ నాయకులు సైదులునాయక్...



**ఖమ్మం/ వైరా జనవరి 26 (అక్షరంన్యూస్):** రాష్ట్ర వ్యవసాయ శాఖ, చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు తుమ్మల యుగంధర్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు బాధావత్ సైదులు నాయక్ కలిశారు. శుక్రవారం ఖమ్మంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి రిపబ్లిక్ డే శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్నిస్థానాలు గెలిపించేలా ఇప్పటినుంచే కష్టపడి పని చేయాలని ఆయన చెప్పినట్లు సైదులు నాయక్ తెలిపారు. ముగ్గురు మంత్రుల నాయకత్వంలో జిల్లా అభివృద్ధి పదంలో ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట నాయకులు మాలోతు రాము నాయక్, జర్పుల మోతిలాల్ నాయక్, జర్పుల వెంకట్, ధరావత్ రామ్మూర్తి, బోడా సతీష్ ఉన్నారు.

## సీఎం రేవంత్‌రెడ్డితో కలిసి తమ్మినేనిని పరామర్శించిన మంత్రి పొంగులేటి..



**ఖమ్మం/తల్లాడ జనవరి 26 (అక్షరంన్యూస్) హైదరాబాద్ :** ఊపిరితిత్తుల వ్యాధి బారి నుంచి కోలుకున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంను హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో సీఎం రేవంత్ రెడ్డి తో కలిసి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పరామర్శించారు. వీలైనంత త్వరగా అనారోగ్యం బారి నుంచి పూర్తిగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

# ఎన్‌టిపిసి ఇండియన్ కాఫీ హౌస్‌కు ప్రశంసా పత్రం



**జ్యోతి నగర్ జనవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్** ఎన్టిపిసి రామగుండంలో గత 30 సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న ఇండియన్ కాఫీ హౌస్ కు ఎన్ టి పి సి యజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది. శుక్రవారం మహాత్మా గాంధీ స్టేడియంలో జరిగిన రిపబ్లిక్ డే దినోత్సవం లో రామగుండం తెలంగాణ ఈ డి కేదార్ రంజాన్ పండు ఐ సి హెచ్ మేనేజర్ సుఖ్ దేవ్ మహాజీకి ప్రశంసా పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు చిన్మయి దాస్ ఏజీఎం హెచ్ఆర్ విజయ్ కుమార్ సిగ్దర్ ఇతర అధికారులు పాల్గొన్నారు. ఎన్ టి పి సి ప్లాంట్ ప్రారంభ సమయం నుంచి ఇండియన్ కాఫీ హౌస్ కోపరేటివ్ సొసైటీ ప్లాంట్ లోను ఫీల్డ్ ఆస్టల్ లో విఐపి గెస్ట్ హౌస్ లో తమ క్యాంటీన్లు నిర్వహిస్తున్నాయి అంతేకాకుండా గెస్ట్ హౌస్ల నిర్వహణ కూడా వారు చేపట్టారు. టౌన్ షిప్ లో కూడా అధికారుల స్పందన క్లబ్ షాపింగ్ సెంటర్ వద్ద శాతవాహన రెస్టారెంట్ కూడా నిర్వహిస్తుంది గత నాలుగేళ్లుగా తెలంగాణ పవర్ ప్రాజెక్టులో కూడా ఎన్టిపిసి ఐ సి హెచ్ కె టెండర్లు ఇచ్చింది దాంతో జిఎం కార్యాలయం ప్లాంట్ లో రోజు క్యాంటీన్లు నడుస్తున్నాయి. ఐ సి హెచ్ లో రామగుండం నుంచి దాదాపు 250 మంది పనిచేస్తున్నారు. తెల్లటి యూనిఫామ్ తలపాగా ధరించిన బేర ర్స్ ఈ ఐ సి హెచ్ క్యాంటీన్లలో సర్వీస్ చేస్తుంటారు. ప్లాంట్లోనే కాకుండా ఏ డి ఎం బిల్డింగ్ లో కూడా తక్కువ ధరకే అన్ని రకాల టిఫిన్స్ భోజనం అందజేస్తుంటారు. ఎన్టిపిసి నిర్వహించే పలు ఈవెంట్లలో అనేక రకాల నార్త్ ఇండియన్ ఫుడ్స్ అందజేస్తుంటారు. టౌన్షిప్ లోని విఐపి అతిథి గృహంలో కూడా ఐ సి హెచ్ సేవలు కొనసాగిస్తున్నది వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు కేంద్రమంత్రులు ఎంపీలు ఎన్టిపిసి చైర్మన్ లాంటి ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్లు ఈ విఐపి గెస్ట్ హౌస్ లో ఐ సి హెచ్ సేవలను ప్రశంసిస్తూ డైరీలో రాస్తుంటారు.

# విద్యార్థులు బహుమతులను అందజేసిన రామగుండం ఎమ్మెల్యే






**జ్యోతి నగర్ జనవరి 26 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని ఆల్ ఇల్మ్ పబ్లిక్ స్కూల్ లో రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ... విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు. క్రీడలు విద్యార్థులకు ఎంతో అవసరమని పూర్తి శిక్షణ నైపుణ్యత పెంపొందిస్తాయని అన్నారు. అలాగే మైనార్టీల సంక్షేమానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. రామగుండం నియోజకవర్గం లోని పాఠశాలలను అభివృద్ధి చేస్తానని దీంతోపాటు మౌలిక వసతులను సదుపాయాలను ఏర్పాటు చేస్తానన్నారు. పాఠశాలల అభివృద్ధితో విద్యార్థులకు ఉన్నత విద్యను అందిస్తానని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గంలోని పాఠశాలలో సమస్యలను మా దృష్టికి తీసుకువచ్చినట్లైతే వాటిని పరిష్కరిస్తానని అన్నారు. అలాగే పాఠశాలలకు సంబంధించి ఇతర వస్తువులతో పాటు విద్యార్థులకు ఉపయోగపడే విధంగా అన్ని రకాల సదుపాయాలను ఏర్పాటుచేసి ఉన్నత విద్య అభివృద్ధి కోసం కృషి చేస్తానని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ విద్యార్థులకు తెలిపారు. అనంతరం పలు క్రీడల్లో ప్రతిభ కనబరిచి గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ఎమ్మెల్యే తన చేతుల మీదుగా బహుమతులను అందజేసి విద్యార్థులను అభినందించారు. ఇలాగే ముందు ముందు కూడా ఇంకా ఎన్నో పోటీల్లో పాల్గొని భవిష్యత్తులో మరిన్ని బహుమతులను అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**కొడకండ్ల,జనవరి26(అక్షరం న్యూస్):** కొడకండ్ల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణంలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తహశీల్దార్ అంజయ్య జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల పోరాట ఫలితమే ఈ మన గణతంత్ర దినోత్సవం అని,ఈ విధంగా త్యాగధనులు అందించిన ఈ గణతంత్ర రాజ్యంలో దేశ సమగ్రతను కాపాడుకోవడం మన అందరి బాధ్యతని,ఈ విధంగా స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు కారణమైన త్యాగధనులను స్మరించుకోవడం మన బాధ్యత అని గుర్తు చేసారు. అదేవిధంగా గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ పసునూరి మధుసూదన్,ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపీపీ జ్యోతి నాయక్,కో- ఆపరటివ్ బ్యాంక్ లో డిసిసిబి వైస్ ఛైర్మన్ కుందూరు వెంకటేశ్వర్ రెడ్డి,పోలీస్ స్టేషన్ లో ఎస్సై బండి శ్రావణ్ కుమార్, వ్యవసాయ మార్కెట్లో సెక్రెటరీ నిరంజన్ అదేవిధంగా వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, వివిధ పార్టీలు,యూనియన్లు,కుల సంఘాలు జెండా ఎగురవేసి 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.



## బాలికల ఉన్నత పాఠశాలలో గణతంత్ర వేడుకలు



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 26 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ బాలికల ఉన్నత పాఠశాలలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన గణతంత్ర వేడుకలకు ముల్కనూర్ గ్రామ సర్పంచ్ మాడుగుల కొమురయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పుల్ల ప్రభావతి జాతీయ జెండాను ఆవిష్కరించి, గీతాలాపన చేశారు.గణతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలలో నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానోపాధ్యాయురాలు ప్రభావతి రాజ్యాంగ పీటిక, రాజ్యాంగ పరిరక్షణ, గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను గూర్చి విద్యార్థులకు వివరించారు. పాఠశాలలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి చైర్మన్ జి.రవి,ఉపాధ్యాయులు ఇందిర, సుకన్య, జ్యోతి, అనురాధ, అరుణ, శ్యామల, రేణుక, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## హక్కులు సిద్ధించిన శుభ దినం...గణతంత్ర దినోత్సవం...

- కేసముద్రం మండల కేంద్రంలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



**మహబూబాబాద్/కేసముద్రం/జనవరి 26/అక్షరం న్యూస్:** భారత దేశ స్వాతంత్ర్యం అనంతరం భారత రాజ్యాంగం అమలు ద్వారా ప్రజలకు తమ స్వేచ్ఛ హక్కులు సిద్ధించిన శుభ దినం గణతంత్ర దినోత్సవమని ఎంపీపీ చంద్రమోహన్,జెడ్పిటీసి శ్రీనాథ్ రెడ్డి,మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్ లు అన్నారు.శుక్రవారం నాడు కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీపీ చంద్రమోహన్,జెడ్పిటిసి శ్రీనాథ్ రెడ్డి,మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్ లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం మండల అధ్యక్షులు వల్లందాసు రవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జెండాకు వందనం చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ..భారత దేశ స్వాతంత్ర్యం అనంతరం భారతదేశాన్ని సర్వసత్తాక, సామ్యవాద,లౌకిక,ప్రజాస్వామ్య,గణతంత్ర రాజ్యంగా నిర్మించుకున్న భారత రాజ్యాంగం 1950 జనవరి 26న అమలులోకి వచ్చిన రోజును గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నామని కొనియాడారు.గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా నడుచుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బట్టు శ్రీనివాస్,ఎంపిటీసీల ఫోరం మండల అధ్యక్షులు సట్ల వెంకన్న,ఎంపిటిసి ఆగె మంజుల వెంకన్న,ఎంపిటిసి కొమ్ము స్వాతి రాహుల్,అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మందుల కృష్ణమూర్తి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెల్పుగొండ ఏలీయా,కేసముద్రం స్టేషన్ పట్టణ అధ్యక్షులు జల్లంపల్లి శ్రీను,కేసముద్రం స్టేషన్ ఉపసర్పంచ్ ముత్యాల నాగమణి శివకుమార్,పందుల సంజీవ,ఎల్.హెచ్.పి.ఎస్ రాష్ట్ర నాయకులు హరి నాయక్,వీరు నాయక్,కంటిపూడి అరుణ్ మాదిగ,బిర్రు యుగెందర్ మాదిగ,పోలేపాక నాగరాజు,సోమారపు మదార్,మంద సాయి బాబా,అన్నెపాక వెంకన్న,మిట్టగడుపుల ఆదాం,దండు శ్రీను, మిట్టగడుపుల బిక్షపతి,జల్లే యాకాంబ్రం, మిట్టగడుపుల జలెందర్,ఇస్సంపల్లి మల్లయ్య,మిట్టగడుపుల మహేందర్,తుంపిల్ల వెంకన్న,కట్కూరి ప్రేమ్ కుమార్,అంబటి మహేందర్ రెడ్డి,అల్లం నాగేశ్వర్ రావు,నజీర్ అహ్మద్,చిలువేరు సమ్మయ్య గౌడ్, రావుల మురళీ,దామరకొండ ప్రవీణ్ కుమార్,చోప్పరి శేఖర్,శివారపు శ్రీధర్,కంచ వెంకన్న,జయరాజు, నద్దునూరి అశోక్ స్టాలిన్,సామల నర్సయ్య,కముటం శ్రీనివాస్,శీలం రమేష్,మహ్మద్ రఫీ,జంపాల రమేష్, ఎల్ఐసి స్వామి,రడం శ్రీను,గద్దల యాకస్వామి, మిట్టగడుపుల యాకయ్య,వల్లందాసు శ్రీనాథ్, జల్లంపల్లి సుధాకర్,గుండె రామచందర్,వి.నవీన్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు....

## జెండా ఎగురవేసిన ముస్లిం యువత

**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా) జనవరి 26, అక్షరం న్యూస్:** సుల్తానాబాద్ పట్టణం లోని దర్గహ్ కూడలి వద్ద ముస్లిం సోదరులు గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు.జెండా ఎగుర వేసి జాతీయ గీతం ఆలపించారు. గణ తంత్ర దినోత్సవ ప్రత్యేకతలను గుర్తు చేసుకున్నారు. జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ముస్లిం సంఘాల అధ్యక్షులు, పెద్దలు, పుర ప్రముఖులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



# నోటిఫికేషన్ ప్రకారం గురుకుల ఉద్యోగాలు భర్తీ చేయాలి

- మహిళా అభ్యర్థులు ఆవేదన
- మహిళలకు న్యాయం చేయాలి

గురుకుల రిజల్ట్ తొందరగా ఇవ్వాలి
వర్టికల్ విధానాన్ని అమలు చేయాలని మహిళలు కొత్త ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు




**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 26/అక్షరం న్యూస్:** గురుకులం నోటిఫికేషన్ ప్రకారము ఉద్యోగాలు భర్తీ చేయాలని మహిళా అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నోటిఫికేషన్ వచ్చినప్పుడు పురుష అభ్యర్థులు కోర్టులో కేసు వేయకుండా కేవలం రిజల్ట్ వచ్చినంక వారు రిజల్ట్ చూసుకొని కేసు వేయడం ఎంతవరకు న్యాయమని మహిళా అభ్యర్థుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కేవలం మహిళా గురుకులాలలో మహిళలకు నిబంధన గురుకులాల్లో మాత్రమే ఉంది. అంతేకాకుండా రాజ్యాంగం కలిగించిన 33% కూడా అమలు చేయాలనిచేయాలని ప్రభుత్వాన్ని కోరుకున్నారు. ఇతర రాష్ట్రాలతో సంబంధం లేకుండా మన రాష్ట్ర సంబంధించిన విధానాన్ని అవలంబించాలని ప్రభుత్వాన్ని కోరుకున్నారు. మహిళలు నోటిఫికేషన్ ప్రకారము ఇతర ఇతర ప్రాంతాలకు వెళ్లి కోచింగ్ తీసుకోవడం జరిగింది. గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ఆధారంగా భార్యా పిల్లలను వదిలిపెట్టి కష్టపడి కోచింగ్ తీసుకోవడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు అంతేకాకుండా. ఆర్థికంగా నష్టపోయేవాన్ని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పురుష అభ్యర్థులకు ఇది న్యాయమా! నోటిఫికేషన్ ప్రకారం మహిళలకు ఉద్యోగాలు కేటాయించాలి. గత ప్రభుత్వము మహిళల కోసం ఉద్యోగాలు కావాలని మహిళల కోసమే ఉద్యోగాలు కేటాయించారు. కానీ పురుష అభ్యర్థులు నోటిఫికేషన్ వ్యతిరేకంగా రిజల్టు వచ్చినాక రిజల్ట్ చూసుకొని. పురుష అభ్యర్థులు కేసు వేయడం ఎంతవరకు న్యాయమని మహిళా అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నోటిఫికేషన్ గత ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చినాక పురుష అభ్యర్థులు కోర్టుకెళ్లి కేసు వేస్తే బాగుండేది. ఎగ్జామ్ రాసిన తర్వాత కి వచ్చిన తర్వాత రిజల్ట్ చూసుకొని కోర్టులో కేసు వేయడం ఇంతవరకు న్యాయమని మహిళా అభ్యర్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**కొత్త ప్రభుత్వం మహిళలకు న్యాయం చేయాలి..**

కొత్తగా ఏర్పడిన ప్రభుత్వము గౌరవనీయులైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురుకుల నోటిఫికేషన్ ప్రకారం మహిళలకు కేటాయించడం ఉద్యోగాలు మహిళలకు చాలని రేవంత్ రెడ్డి ని మహిళలు వేడుకుంటున్నారు. పురుష అభ్యర్థులు నోటిఫికేషన్ వచ్చినప్పుడు కోర్టులో కేసు వేయకుండా రిజల్ట్ వచ్చినాక రిజల్ట్ చూసుకొని రిజల్ట్ వచ్చిన వాళ్ళు మాత్రమే కోర్టులో కేసు వేయడం ఎంతవరకు న్యాయమని గురుకుల మహిళా అభ్యర్థులు అంటున్నారు. కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం గురుకులాలలో మహిళలకు కేటాయించిన ఉద్యోగాలు మహిళకే కేటాయించాలని వేడుకుంటున్నారు. అలాగే ఇటీవల బాధ్యతలు టీఎస్పీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మిగతా సభ్యులకు మహిళా లోకం కృతజ్ఞతలు తెలుపుతూ,గురుకుల నోటిఫికేషన్ ప్రకారమే మహిళలకు ఉద్యోగాలు ఇచ్చి న్యాయము చేయాలని వేడుకుంటున్నారు.

# అన్నారుగూడెం హైస్కూల్లో వైభవంగా గణతంత్ర వేడుకలు..





- హాజరైన సర్పంచ్ మారెళ్ళ మమత, ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు
- మహనీయుల వేషధారణలో ఆకట్టుకున్న విద్యార్థులు..

**ఖమ్మం/తల్లాడ జనవరి 26 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని అన్నారుగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గణతంత్ర దినోత్సవ వేడుకలు వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా హెచ్ఎం, ఎంఈఓ దామోదర్ ప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ మారెళ్ళ మమత, ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు మహనీయుల వేషధారణలో చేసిన పాత్రలు, వేషధారణ ఎంతో ఆకట్టుకున్నాయి. రిపబ్లిక్ డే సందర్భంగా ఆట పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. అనంతరం సర్పంచ్, ఎంపీపీ లను స్కూల్ యాజమాన్యం శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ విజయమ్మ, ఉప సర్పంచ్ భాగ్యమ్మ, సెక్రటరీ వేణు, ఉపాధ్యాయులు మాదినేని నరసింహారావు, ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ స్ఫూర్తితోనే కాంగ్రెస్ ప్రభుత్వ పాలన...





- మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి
- ఖమ్మం, కూసుమంచిలోని క్యాంపు ఆఫీసుల్లో జాతీయ జెండావిష్కరణ..

**ఖమ్మం/తల్లాడ జనవరి 26 (అక్షరంన్యూస్): ఖమ్మం** : దేశ సర్వసత్తాక ప్రజాస్వామ్యానికి భారత రాజ్యాంగం దిక్సూచిగా నిలుస్తోందని మంత్రి పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం, కూసుమంచిలోని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగం అమలులోకి వచ్చిన ఈ రోజు సుదినం అని అభివర్ణించారు. ఇదే స్ఫూర్తితో మంత్రి పొంగులేటి అన్ని వర్గాల సంక్షేమానికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. ఆరు గ్యారెంటీలు ఒక్కొక్కటిగా అమలవుతున్నాయని, కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో అందరికీ సంక్షేమ ఫలాలు దక్కుతాయని భరోసా ఇచ్చారు. ప్రధాన సమస్యలన్నీ పరిష్కరించుకుందామని, మౌలిక సదుపాయాల కల్పన దిశగా అడుగులు పడుతున్నాయని తెలిపారు.

లిఆటో అడ్డాల వద్ద :లి ఐ ఎన్ టీ యూ సీ ఆధ్వర్యంలో ఐటీ హబ్ ఎదురుగా ఉన్న ఆటో స్టాండ్, పాత బస్టాండ్, టీటీడీ ఎదురుగా ఉన్న ఆటో స్టాండ్ల వద్ద, తారకరామ ఆటోనగర్ లో ఫోర్ వీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో, జలగంనగర్, మేకల నారాయణ నగర్ తో పాటు పలుచోట్ల నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొని దయాకర్ రెడ్డి పతాకావిష్కరణ చేశారు.

రక్తదానం శిబిరంలో....లి గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని మోషే బేతెస్థ స్వస్థత ప్రార్థన సేవా మందిరంలో ఫాస్టర్ మోషే సాల్మాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఈ రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులను దయాకర్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, జిల్లా నాయకులు ముదిరెడ్డి నిరంజన్ రెడ్డి, చావా శివరామకృష్ణ, కొంగర జ్యోతిర్మయి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం ఎంపీపీలు వజ్జా రమ్య, బోడ మంగీలాల్, కాంగ్రెస్ పార్టీ తిరుమలాయపాలెం మండలాధ్యక్షుడు బెల్లం శ్రీను, మాజీ ఎంపీపీలు జూకూరి గోపాల్ రావు, కొప్పుల అశోక్, నాయకులు మద్ది మల్లారెడ్డి, జొన్నలగడ్డ రవి, మియాభాయ్, ముస్తఫా, షేక్ ఇమామ్, అజ్మీరా అశోక్ నాయక్, చంద్రూ నాయక్, కానుగుల రాధాకృష్ణ, మొక్కా శేఖర్ గౌడ్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ డి. వెంకటేశ్వర్లు, మాజీ కార్పొరేటర్ రుదావత్ రమాదేవి, చల్లా రామకృష్ణారెడ్డి, శ్రీకళారెడ్డి, పెండ్ర అంజయ్య, ఐ ఎన్ టీ యూ సీ నాయకులు విప్లవ్, నాగరాజు, ప్రసాద్ వీరితో పాటు పలువురు సర్పంచ్ లు , ఉప సర్పంచ్ లు , ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# గణతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న వైరా ఎమ్మెల్యే






**ఖమ్మం/ వైరా జనవరి 26 (అక్షరంన్యూస్):** వైరా కేంద్రం లో గణతంత్ర వేడుకల ను ఘనంగా నిర్వహించారు. గణతంత్ర వేడుకల సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు సంస్థ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగరవేశారు. నియోజకవర్గ కేంద్రంలోని వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఎగరవేశారు. రాజ్యాంగ నిర్మాతలైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని నిర్మించిన మహోన్నత వ్యక్తి అని కొనిఆడారు. భారతదేశంలో అన్ని వర్గాల ప్రజలకు రిజర్వేషన్లు కల్పించి గొప్ప పేరు తెచ్చుకున్నారని అన్నారు. జనవరి 26 గణతంత్ర వేడుకలు జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలోని కూరుకుపోయిందని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించేందుకు కృత నిశ్చయంతో ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, మాజీ మార్కుఫైడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా కాంగ్రెస్ మండల అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, టిపిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, వైరా కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు పమ్మి అశోక్, పోదెల హరినాథ్, రాంపూడి రోషయ్య, పణితి సైదులు, మిట్టపల్లి నాగి, ధారణ రాజశేఖర్ పణితి శ్రీనివాసరావు, గంగారావు, కట్ల సంతోష్, నంద్రు నాగరాజు, బానోత్ లక్ష్మి భాయ్, కర్నాటి హనుమంతరావు. తదితరులు పాల్గొన్నారు.

## నూతనకల్లులో జాతీయ జెండాను ఎగరవేసిన సర్పంచ్ తూము శ్రీనివాసరావు...



**ఖమ్మం/ తల్లాడ జనవరి 26 (అక్షరంన్యూస్):** తల్లాడ మండలంలోని నూతనకల్లు గ్రామపంచాయతీలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ పతాకాన్ని గ్రామ సర్పంచ్ తూము శ్రీనివాసరావు శుక్రవారం ఎగరవేశారు. ఈ సందర్భంగా స్కూల్లో జరిగిన వేడుకలకు ఆయనతో పాటు గ్రామ పెద్దలు హాజరయ్యారు. గ్రామంలో రిపబ్లిక్ డే సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. గ్రామ పెద్దల అందరి సహకారంతో ప్రతి ఒక్క విద్యార్థికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయుడు శ్రీనివాసరావు, శెట్టిపల్లి లక్ష్మణరావు, గణేశుల రవి, కళ్యాణపు వెంకటయ్య, కళ్యాణపు పెద్ద శ్రీనివాసరావు, కళ్యాణపు శ్రీనివాసరావు, అడపా అనిల్, శెట్టిపల్లి చంద్రయ్య, కళ్యాణపు కృష్ణయ్య, చేదే వెంకన్న, తెనాలి సత్యం, ఉప సర్పంచ్ సీతారాములు, సెక్రటరీ ఇజాజ్, ఏఈవో శ్రీదేవి, పాల్గొన్నారు.

## నేటి యువతరం మెచ్చే జావా 350 బైక్...తుమ్మల యుగంధర్




**ఖమ్మం/ తల్లాడ జనవరి 26 (అక్షరంన్యూస్):** నేటితరం కుర్రకారు మెచ్చే బైక్ జావా 350 అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తనయుడు తుమ్మల యుగంధర్ అన్నారు..ఖమ్మం పట్టణంలోని మమత రోడ్లో జావా యజడి షోరూమ్ లో జావా 350 నీ తుమ్మల యుగంధర్ లంచనంగా ప్రారంభించారు.. ఈ సందర్భంగా జావా యజిడి షోరూం ఖమ్మం యువతకోసం అందుబాటులోకి తీసుకొచ్చిన యజమాని గౌతం, కృష్ణ, భార్గవ్ లను అయన అభినందించారు..

ఈ సందర్భంగా ఆయన షోరూంలోని నూతన జావా యజిడి రకాలను చూసి నేటి యువతరం హందాగ నడిపే ఏకైక బండి జావా అని అన్నారు..పూర్వ కాలంలో జావా యజిడి గ్రామాల్లో ఒకరిద్దరూ నడుపుతుంటే మాలాంటి వాళ్ళు ఎప్పటికైనా యజిడి పై ఒక్కసారైనా రైడ్ చేయాలనీ కూతుహలంగా ఉండేదని యుగంధర్ తన చిన్న నాటి జ్ఞాపకాలను నేమరవేసుకున్నారు.. ప్రస్తుతం మార్కెట్లో జావా యజీడి బండ్లకు తెగ డిమాండ్ ఉందని యుగంధర్ తెలిపారు.. యజిడి షోరూంలు ఖమ్మం, కొత్తగూడెంలో ఏర్పాటు చేయటం యువకులకు వరప్రదాయినిగా మారిందని యుగందర్ కొనియాడారు..తుమ్మల యుగంధర్ లాంచ్ చేసిన జావా యజిడి 350 మోడల్ 2,18 లక్షలకు మార్కెట్లో అందుబాటులో ఉందని షోరూం నిర్వాకులు గౌతం, కృష్ణ, భార్గవులు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సాదు రమేష్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు.

## హేమంత్ సిరిసిల్ల అంబాసిడర్‌గా మారాలి

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**రాజన్న సిరిసిల్ల/ స్టాపర్/ జనవరి -26 (అక్షరం న్యూస్):** పవర్లూమ్ క్లాత్ ఫోల్డింగ్ మిషన్ తయారుచేసిన కుసుమ రామయ్య బాలుర ఉన్నత పాఠశాల, సిరిసిల్ల పదవ తరగతి విద్యార్థి జక్కని హేమంత్ ను నేడు సిరిసిల్ల గ్రంథాలయంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సిరిసిల్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి అభినందించి సన్మానించారు. ప్రభుత్వపరంగా సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. నేత కార్మిక కుటుంబాల్లో అత్యున్నత ప్రతిభ దాగి ఉందని దానికి నిదర్శనమే హేమంత్ తయారు చేసిన పరికరం అని అన్నారు. జిల్లా అధికారులతో మరియు రాష్ట్రస్థాయి అధికారులతో మాట్లాడి హేమంత్ కు ప్రభుత్వపరంగా అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు. హేమంత్ సిరిసిల్ల కి మరో అంబాసిడర్ గా మారాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆకాంక్షించారు. హేమంత్ ను ప్రోత్సహించిన కుటుంబ సభ్యులను కుసుమరామయ్య పాఠశాల ఉపాధ్యాయులను ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ మల్లారపు పురుషోత్తం, సైన్స్ ఉపాధ్యాయులు పాకాల శంకర్ గౌడ్, హేమంత్, కుటుంబ సభ్యులు జక్కని సుధాకర్, రామకృష్ణ , నరేష్ లు పాల్గొన్నారు.

## యువత సరైన దారిలో నడిస్తేనే దేశ ప్రగతి ఉజ్వలమవుతుంది...!

- గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



**రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, జనవరి - 26 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని మార్కెట్ కమిటీ కార్యాలయంలో మరియు చందుర్తి మండల కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వేములవాడ ఎమ్మెల్యే పాల్గొని జాతీయ జెండా ను ఎగురవేసి.. ప్రసంగించారు. పాఠశాలలో విద్యార్థులు చేసే ప్రతిజ్ఞ.. నేర్చుకున్న విలువలు బడి వరకే పరిమితమవుతున్నాయని... వాటిని పాటించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు.. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా.. దేశభక్తులుగా తయారు చేయాలని సూచించారు. గణతంత్ర దినోత్సవం రోజు మాత్రమే రాజ్యాంగ స్ఫూర్తిని పట్టించుకొని మిగతా రోజుల్లో వదిలేస్తే ప్రయోజనమేముందని... నిత్య స్ఫూర్తి కలిగేలా వ్యక్తి నిర్మాణం జరగాలన్నారు. యువత విలువలతో ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని... సమాజం మారాలంటే మార్పు మన నుంచి మొదలవ్వాలి... అప్పుడే రాజ్యాంగ స్ఫూర్తికి అర్థం, పరమార్థం ఉంటుందన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కాళశాలలో గణతంత్ర దినోత్సవం నిర్వహణ




**మద్నూర్ /జనవరి 26(అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** మద్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కాళశాలలోగణతంత్ర దినోత్సవం నిర్వహించడం జరిగింది. ఘనతంత్ర దినోత్సవ కార్యక్రమం లో లెక్చరర్ల బృందం సభ్యులు విద్యార్థులకు గణతంత్ర దినోత్సవం ప్రాముఖ్యత వాటి యొక్క విశిష్టత తెలిపారు. విద్యార్థులు మంచిగా చదివి ఉన్నత స్థానలలో స్థిరపడాలని కోరారు. లెక్చరర్లు చెప్పే పాఠ్య పుస్తక పాఠాలను ఇష్టం, శ్రద్ధ తో చదవాలని కోరారు. పాఠాలు వినేటప్పుడు ఏకగ్రతాను ఏర్పార్చుకోవాలని కోరారు. బట్టి పట్టే విధానాన్ని పూర్తి స్థాయిగా వదిలి ఇష్టం మరియు శ్రమ, కష్టం తో చదివలాని కోరారు. జూనియర్ కాలశాల ఏర్పాటుకు భూ దానం చేసిన దాత ఇనాని సెట్ కుటుంబ సభ్యులకు ప్రత్యక ధన్యవాదాలు తెలిపారు. జూనియర్ కాళశాలలో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు ఉన్నందున కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి మంచి భవిష్యత్తును ఏర్పార్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపాల్ హైగ్రీవ్, లెక్చరర్లు గంగాధర్, సంపాత్, పి. శ్రీనివాస్, ఖయ్యుమ్, ధనంజయ్, సంతోష్, రాజ్ కుమార్, ఇనోద్దీన్, అశోక్, స్వప్న, కళాశాల కార్యాలయ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## డిటిఎఫ్ ట్రాన్స్‌ఫోర్స్ దాడులు.. గంజాయి స్వాధీనం



**మెదక్ బ్యూరో/ జనవరి 26 (అక్షరం న్యూస్):** డి టి ఎఫ్ ట్రాన్స్‌ఫోర్స్ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించారు. గంజాయి అమ్ముతున్న వ్యక్తిని అదుపులోకి తీసుకొని 150 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎక్సైజ్ అధికారుల అదుపులో మెదక్ పట్టణం కు చెందిన పాషా అదుపులో తీసుకున్నారు. 3 గంజాయి మొక్కలు. సొత్తు, కేసు పత్రాలు, అక్రమాస్తులు స్వాధీనం చేసుకొని నిందితుడిని మెదక్ ఎస్‌హెచ్‌ఓకు అప్పగించి న్యాయస్థానం ముందు హాజరుపరిచి జ్యుడిషియల్ రిమాండ్‌కు తరలించి మెదక్ సబ్ జైలులో ఉంచారు. ఈ దాడుల్లో చంద్రయ్య, ఎల్లయ్య, హెచ్ సి లు ఈసీలు కె.రాజు, నరేష్, హరీష్, నవీన్, రవి పాల్గొన్నారు. గంజాయిని అక్రమంగా విక్ర యిస్తున్నట్లు గుర్తించిన వారికి తెలియజేయ వలసిందిగా అందరినీ కోరుతున్నాను మరియు వారి పేర్లు గోప్యంగా ఉంచబడతాయి. నుండి. అబ్దుల్ రజాక్, జిల్లా ప్రొహి బిషన్ ఎక్సైజ్ అధికారి తెలిపారు.

## ఉత్తమ పోలీస్ అధికారిగా వంగర ఎస్సై

**- ఉత్తమ సేవలకు ఉత్తమ పోలీసు అధికారి అవార్డు**



**హనుమకొండ/భీమదేవరపల్లి/జనవరి 26 (అక్షరం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగర ఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు ఉత్తమ పోలీసు అధికారిగా ఎంపికయ్యారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకలలో హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.ప్రజలతో స్నేహ పూర్వకంగా మమేకమై శాంతి భద్రతల పర్యవేక్షణలో ఆయన తనదైన ముద్ర వేసారు. వెంకటేశ్వర్లు గతంలో కాజీపేట్ లో విధులు నిర్వర్తించి, బదిలీపై గత సంవత్సరం మార్చిలో వంగర పోలీస్ స్టేషన్ కు వచ్చారు.ఆయనకు అవార్డు రావడం పట్ల భీమదేవరపల్లి మండల ప్రజలు శుభాకాంక్షలు తెలిపి, " ఫ్రెండ్లి పోలీస్".... అని అభినందిస్తున్నారు. కాగా ముల్కనూర్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుల్ ముక్కెర తిరుపతికి ఉత్కృష్ట సేవా పథకం, బెస్ట్ ఎంప్లాయ్ గా హెూంగార్డు రమ అవార్డు అందుకున్నారు.

## "అక్షరం తెలుగు దినపత్రిక" క్యాలెండర్ ఆవిష్కరించిన గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లగొండ తిరుపతి గౌడ్



**కరీంనగర్, తిమ్మాపూర్ జనవరి 26 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండలం మన్నెంపల్లి గ్రామంలో కరీంనగర్ గౌడ్ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లగొండ తిరుపతి గౌడ్ అక్షరం తెలుగు దినపత్రిక క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అవసరమైన విషయాలను వారి కష్టాలను ఎప్పటికప్పుడు వెలికితీస్తూ ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకొస్తూ వారి సమస్యల పరిష్కారానికి అక్షరం పత్రిక కృషి చేస్తుందన్నారు.అధికారులు కానీ ప్రజా ప్రతినిధులు కానీ ప్రజల సమస్యలు తీర్చకుంటే నిర్భయంగా ప్రజల వైపు ఉంటూ ప్రజలకు న్యాయం జరిగే విధంగా పత్రిక కృషి చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షుడు రావుల శ్రీనివాస్ గౌడ్, మన్నెంపల్లి గౌడ సంఘం అధ్యక్షుడు కొయ్యడ రాములు గౌడ్, రావుల మల్లేశం గౌడ్, తాళ్లపెల్లి కిరణ్ గౌడ్, సుధగొని తిరుపతి గౌడ్, కందుకూరి హరికృష్ణ పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు. జిల్లా కలెక్టర్ అందించిన ప్రశంసా పత్రాలు...!



**రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 26 (అక్షరం న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పెద్ద దవాఖానా ( వంద పడకల ఆసుపత్రి ) లో పలు విభాగాలలో విధులు నిర్వహిస్తున్న వారికి భారత 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. అంకిత భావంతో పనిచేస్తున్న సేవలకు గుర్తించి ఈ ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ప్రశంసా పత్రం అందుకున్న వారు డాక్టర్ నవీన్, డాక్టర్ ప్రణతి, టీ నాగరాజు సూపరిండెంట్ ఇంచార్జ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, సీనియర్ అసిస్టెంట్ గోపి, నర్సింగ్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి ప్రశంస పత్రాలను అందుకున్నారు.

## గణతంత్ర దినోత్సవం లో పాల్గొన్న ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు

**మద్నూర్ / జనవరి 26(అక్షరం న్యూస్ - కామారెడ్డి ):** జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు మద్నూర్ కేంద్రంలోని తహసీల్ కార్యాలయ ఆవరణలో ఏర్పార్చిన గణతంత్ర దినోత్సవం కార్యాలయం లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే లక్ష్మి కాంత రావు రాకతో ఆయా పాఠశాల విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా స్వాగతం పలుకడం జరిగింది. సమావేశంలో ఎమ్మెల్యే కాంత రావు ఘనతంత్ర దినోత్సవం యొక్క విశిష్టత, ప్రాముఖ్యత ను తెలియజేశారు. విద్యార్థులకు వారి యొక్క నైపుణ్య ప్రతిభకు సమావేశంలో బహుమతులు అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే కు సమావేశంలో శాలువా పుష్ప గుచ్చం అందించి ఘనంగా సన్మానం చేశారు సమయ పాలన అనుసారం ఆయా ప్రభుత్వ కార్యాలయాలలో జాతీయ జెండాలను ఆవిష్కరించడం జరిగింది . ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంత రావు, గ్రామ సర్పంచ్ ధరస్వార్ సురేష్, ఉప సర్పంచ్ విట్టల్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



# గుర్తింపు సంఘం ఆద్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 26/అక్షరం న్యూస్:** 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా గోదావరిఖని భాస్కర్ రావు భవన్ ఆవరణలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఆద్వర్యంలో బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి లు పాల్గొని కార్మిక సోదరులకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ మన భారత రాజ్యాంగం 26 జనవరి 1950 నాడు అమల్లోకి వచ్చిన సందర్భంగా గణ తంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్నామని, దేశంలో ఉన్న ప్రజల కోసం, కార్మికుల కోసం సామాజిక న్యాయం కోసం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి ఫలితంగా మన భారత రాజ్యాంగం రూపొందించబడిందని వారన్నారు. ఈ రాజ్యాంగం వలన భారత దేశ ప్రజలకు సమాన హక్కులు స్వేచ్ఛ లభించిందని, కానీ మన దేశాన్ని రాష్ట్రాలను పాలించే నాయకుల స్వార్థం వల్ల ప్రజలకు రాజ్యాంగ ఫలాలు సరిగా అమలు కావడం లేదని వారన్నారు. దేశంలో ఉన్న ప్రజలకు, కార్మికులకు తినడానికి తిండి, ఉండడానికి ఇల్లు, కట్టుకోవడానికి బట్ట ఉండాలనే నినాదం తో ఏఐటియుసి దేశానికి స్వాతంత్ర్యం రాకముందు నుంచే ఉద్యమాలు చేయడం జరిగిందని వారు తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ ప్రజలకు ఆర్థిక స్వాతంత్ర్యం రాలేదని , ప్రజా, కార్మిక హక్కుల కోసం రాజ్యాంగ బద్ధంగా ఏఐటియుసి పోరాడుతుందని వారు పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను ఏఐటియుసి వ్యతిరేకిస్తూ నిరంతరం పోరాటాలు చేస్తుందని వారన్నారు. దేశ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉన్నప్పుడే రాజ్యాంగం కు విలువనిచ్చిన వారమవుతామని వారు పేర్కొన్నారు. దేశ ప్రజలందరూ రాజ్యాంగం కి లోబడి పని చేయాలనీ వారన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి నాయకులు మాదన మహేష్, రంగు శ్రీనివాస్, గండి ప్రసాద్, ఎస్ వెంకట్ రెడ్డి, మిట్ట శంకర్, మానాల శ్రీనివాస్, పర్లపెల్లి రామస్వామి, నాగేందర్, ప్రభుదాస్, సంపత్, దొంత సాయన్న, చక్రపాణి, సిద్ధమల్ల రాజు, కే.శ్రీనివాస రావు, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ తో పాటు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలు మరువలేనివి...

**- ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతాం...**
**- జాతీయ జెండాను ఎగరవేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్.**
**- నియోజకవర్గ ప్రజలకు కార్మికులకు, కర్షకులకు 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు**



**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 26/అక్షరం న్యూస్:** ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతామని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ అన్నారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తో పాటు గోదావరిఖని ప్రధాన చౌరస్తా, లక్ష్మీ నగర్ లో జాతీయ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం నియోజకవర్గ ప్రజలకు, కార్మికులకు, కర్షకులకు రామగుండం ఎమ్మెల్యే గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్ మాట్లాడుతూ.. మహనీయుల త్యాగాలు మరువలేనివని కొనియాడారు. యువత మహనీయులను ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనలో ప్రజా ప్రభుత్వాన్ని ఇప్పుడిప్పుడే పునర్నిర్మించుకుంటున్నామని అన్నారు. గత బీఆర్ఎస్ పాలనలో ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొన్న ప్రజలకు ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు నేరుగా చేరే విధంగా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇప్పటికే ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేర్చుతూ ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకుంటున్నామన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి రామగుండం నియోజకవర్గ సమస్యలను తీసుకెళ్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. ప్రజావాణి పేరుతో ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు నేరుగా ప్రజల నుండే దరఖాస్తులను స్వీకరించి ప్రజా సమస్యల పరిష్కారానికై కృషి చేస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలను వంద రోజుల్లో అమలు చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే ఆరు గ్యారంటీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు, పది లక్షల ఆరోగ్య బీమా సౌకర్యంతో పాటు ఇతర పథకాలను ప్రజల కోసం ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంటా కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ తహసిల్దార్ అవార్డు అందుకున్న. తాసిల్దార్ యాకన్న

**ఓదెల/పెద్దపల్లి 26(అక్షరం న్యూస్ ):** 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణ పెరేడ్ గ్రౌండ్ మైదానంలో 75వ గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్. ముజమ్మీల్ ఖాన్ చేతుల మీదుగా ఉత్తమ తాసిల్దార్ అవార్డు అందుకున్న బి యాకన్న ఎం ఏ ఈ నేపథ్యంలో శాసనసభ సభ నియోజకవర్గ ఎన్నికలలో భాగంగా మొత్తం ఎన్నికల విధులు నిర్వహించే అధికార్లకు శిక్షణ అందిచడంలో విశిష్ట సేవలు మరియు ప్రతి పోలింగ్ ఏజెంట్ నుండి పోలింగ్ అధికారి వరకు గ్రామ క్షేత్రస్థాయిలో బి. ఎల్. ఓ నుండి రిటర్నింగ్ అధికారి వరకు సమన్వయ అధికారిగా తనదైన ముద్ర వేసి ఎలాంటి చిన్న ఆటంకాలు లేకుండా నిరాడంబరంగ జిల్లా ఎన్నికల అధికార్ల ఆదేశాల మేరకు విజయవంతంగా నిర్వహించినందుకు ఓదెల మండలం లో భాద్యతలు తీసుకున్న రోజు నుండి ఇప్పటికి ప్రతి తన దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను పరిష్కారం చేసే దిశగా చేస్తున్న నిరంతరం విధి నిర్వహణ లో తనదైన ముద్ర వేసిన వీరికి జిల్లా కలెక్టర్ చేతులు మీదుగా ఉత్తమ తహసీల్దార్ అవార్డు తీసుకున్న సందర్భంగా ఓదెల మండల నాయకులు ప్రజలు అధికారులు ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమం లో ఓదెల మండల డిప్యూటీ తహసీల్దార్ అనిల్ కుమార్ , గిర్దావర్ రాజేందర్ సీనియర్ అసిస్టెంట్ వైశాలి , ఎమ్. పి.ఎస్. ఓ. మల్లేష్ మండల సర్వేయర్ మంజుల, జూనియర్ అసిస్టెంట్ అనిల్ , మరియు రెవిన్యూ సూపర్ న్యూమరి ఉద్యోగులు రజిత, వేంకటేష్, కిరణ్, మౌనిక, రాజేశ్వరి , నర్సింగం, బాపు, రాజాం. తో పాటు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.



# మెదక్ కలెక్టరేట్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు...





**- ఉత్తమ సేవలు అందించిన అధికారులకు అవార్డులు**

**మెదక్ బ్యూరో/ జనవరి 26( అక్షరం న్యూస్):** మెదక్ జిల్లా కలెక్టరేట్ లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉత్తమ సేవలందించిన అధికారులకు అవార్డులను పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు గౌరవ జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, మెదక్ లక్ష్మీ శారద ముఖ్య అతిదిగా హాజరై 75 వ గణతంత్ర దినోత్సవం" సందర్భంగా మెదక్ జిల్లా కోర్టు నందు జాతీయ పతకాన్ని ఎగురవేశారు. అనంతరం మదర్ చిల్డ్రన్స్ హెల్త్ సెంటర్ మెదక్ లో లీగల్ ఏ ఐ డీ క్లిక్ ను ప్రారంభించారు. అనంతరం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సదస్సులో . లక్ష్మీ శారద , ఛైర్పర్సన్ కమ్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి మెదక్ మాట్లాడుతూ లీగల్ సర్వీసెస్ అనేది 4 విభాగాలుగా పనిచేస్తుందని వివరించారు. లీగల్ ఎయిడ్ క్లినిక్ అనేది ప్యానెల్ అడ్వకేట్, పారా లీగల్ వాలంటీర్ ద్వారా చట్టం , సమస్యలకు అనగా సివిల్ కేసులు, బ్యాంకు కేసులు, ఫైనాన్స్ కేసులు, ప్రైవేట్ కేసులు, కుటుంబ తగదాలు, ఆస్తి తగాదాలు మొదలగు కేసులకు సంబందించి ఉచిత న్యాయ సహకారం అందించడం కోసం ఈ లీగల్ ఎయిడ్ క్లినిక్ పనిచేస్తుందని తెలియజేసారు. లాయర్ల దగ్గరికి, కోర్టుల చుట్టూ తిరగడానికి భయపడకుండా న్యాయ సహాయం ప్రజల దగ్గరికి తీసుకుని రావడానికి ఈ లీగల్ ఎయిడ్ క్లినిక్ ఏర్పాటు చేయబడిందని వివరించారు. ఉచిత న్యాయ సహాయం అనేది భారత రాజ్యాంగం మనకు కల్పించిన హక్కు అని వివరించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సి హెచ్ జితేందర్ , సెక్రటరీ కమ్ సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, మెదక్‌బీ రిటా లాల్చంద్ , జూనియర్ సివిల్ జడ్జి, మెదక్‌బీ కల్పన , మొబైల్ కోర్టు మేజిస్ట్రేట్, మెదక్‌బీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, మెదక్ రజీమున్నిసా బేగం బీ ప్యానల్ అడ్వకేట్ శ్రీ కరుణాకర్ అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, మెదక్ సిద్ధా గౌడ్ బీ అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్, మెదక్ సిద్ది రాములు , డాక్టర్. షర్మిల, ఆర్ ఎం వో మెదక్ డాక్టర్. తిరుమలేష్, పెడియాట్రీషియన్, మెదక్ టౌన్ సి.ఐ శ్రీ వెంకటేశం , పోలీస్ సిబ్బంది, కోర్టు సిబ్బంది, హాస్పిటల్ సిబ్బంది, తదితరులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం వేడుకల్లో పాల్గొన్న కౌన్సిలర్ శివారెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 26/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపాలిటీ కొకపేట్ గ్రామంలో వార్డ్ ఆఫీస్ దగ్గర రాజీవ్ గృహకల్ప కాలనీలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో కౌన్సిలర్ జి.శివారెడ్డి పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండాను ఎగరవేసి విద్యార్థులకు స్వీట్లు అందజేశారు. కార్యక్రమంలో స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫుట్బాల్ టీం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవం



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 26/ అక్షరం న్యూస్ : రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్ దేవ్ పల్లి జిహెచ్ఎంసి గ్రౌండ్లో ఫుట్బాల్ టీం గణతంత్ర దినోత్సవం వేడుకల్లో నిర్వహించారు.

## ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 26/ అక్షరం న్యూస్ : నార్సింగి మున్సిపల్ కార్యాలయం జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం కౌన్సిలర్ ఉషారాణి కొబ్బరికాయ కొట్టి, ప్రజలందరికీ 75 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ పతాకావిష్కరించిన సోమ శ్రీనివాస్



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 26/ అక్షరం న్యూస్ : 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా బాబుల్ రెడ్డి నగర్ గాంధీ చౌరస్తాలో సోమ శ్రీనివాస్ గుప్త జెండా ఎగరవేశారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ పతాకావిష్కరించారు. అనంతరం పాఠశాలల్లోని నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పి. జగన్, వీ.మల్లేష్, బీ.లింగము, సోమ సందీప్, కిషోర్, బీ.రవి, సిహెచ్.శ్రీరామ్, ఈ.కిరణ్, ఎం. అరుణ్, చెన్నయ్య, సి.రమేష్, జహంగీర్, వీ.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన శ్రీధర్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 26/ అక్షరం న్యూస్ : : కాటేదాన్ హమాలీ యూనియన్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పడమటి శ్రీధర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఎగరవేశారు.

## ఎస్పీ కార్యాలయంలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

**జిల్లా ప్రజలకు, పోలీస్ అధికారులు సిబ్బందికి 75 వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ రోహిత్ రాజు....**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ జనవరి 26/అక్షరం న్యూస్ :

జిల్లా ఎస్పీ కార్యాలయంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఉదయం 8:20 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ప్రజలకు పోలీస్ అధికారులకు, సిబ్బందికి ఎస్పీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ఫలితం, నేడు మనమంతా స్వేచ్ఛావాయువులను పీలుస్తూ ఈ రోజు 75వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని, కావునా వారిని ఎప్పుడూ మనం వారి త్యాగాలను స్మరించుకోవాలని అన్నారు. వారి ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన చట్టం ప్రకారం పారదర్శకతతో ధనిక, పేద తేడా లేకుండా విధులనునిర్వర్తించాలని, అందరినీ సమానంగా చూసి సమన్వయం అందించి ప్రజల్లో పోలీస్ శాఖకు మంచి పేరు సాధించాలని సూచించారు. తెలంగాణ పోలీసులు దేశంలోనే అత్యంత ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న పోలీసు వ్యవస్థ గా మంచి గుర్తింపు ఉంది దానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు సాంకేతికతను అలవర్చుకోవాలని తెలిపారు. ప్రతి ఉద్యోగి బాధ్యతతో సక్రమంగా విధులు నిర్వర్తించి ప్రజల ఆదరాభిమానాలు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి టి.సాయి మనోహర్, ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయ్ బాబు డీసీఆర్బీ డిఎస్పీ మల్లయ్య స్వామీ, కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, పాల్వంచ డిఎస్పీ వెంకటేష్, సైబర్ క్రైమ్స్ డిఎస్పీ కృష్ణయ్య, ఇల్లందు డీఎస్పీ రమణ మూర్తి, జిల్లా పోలీస్ కార్యాలయ ఏవో జయరాజు, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు శ్రీనివాసరావు, సిఐలు, ఎస్సైలు డిటిఓ ,ఐటీ కోర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 26/ అక్షరం న్యూస్ : 75 వ గతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని డివిజన్ అధ్యక్షుడు ఆడీకే జనార్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. డివిజన్ పరిధిలోని కాటేదాన్ బీజేపీ పార్టీ ఆవరణలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రాజేంద్ర నగర్ నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డిలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యువకులు తదితరులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. ముందుగా ప్రజలందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. భారత దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే గంతంత్ర దినోత్సవం కార్పొరేటర్ పేర్కొన్నారు. భారత దేశానికి స్వాతంత్రం సాధించడానికి ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశం కోసం తమ ప్రాణాలను అర్పించారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బీజేఎంసీ 22వార్డ్ లో జాతీయ జెండా ఆవిష్కరణ



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 26/ అక్షరం న్యూస్ : 75 వ గణతంత్ర దినోత్సవం సందర్బంగా బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిదిలోని 22 వార్డులోని డీడి కాలనీ, వినాయక నగర్, అదర్శనగర్, గాయత్రి నగర్, బ్యాంక్ కాలనీలలో ఏర్పాటుచేసిన జాతీయ జెండాను మేయర్ బుర్ర మహేందర్ గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానికులు పాల్గోన్నారు.

## బీజేఎంసీ 7వ వార్డ్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మేయర్



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 26/ అక్షరం న్యూస్ :**

బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7 వ వార్డ్ లోని పద్మ శ్రీ, రాధా నగర్, తిరుమల గార్డెన్స్, డాక్టర్స్ కాలనీ, పీఎన్‌టీ కాలనీ, బీ- బ్లాక్, నర్సారెడ్డి కాలనీలో గణతంత్ర వేడుకల్లో జెండావిష్కరణ కార్యక్రమాన్ని మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ పాల్గొని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి, సుమన్ గౌడ్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనతంత్ర దినోత్సవం



చొప్పదండి/కరీంనగర్,జనవరి 26 (అక్షరం న్యూస్ )

ఏబీవీపీ చొప్పదండి శాఖ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.జెండా ఆవిష్కరణ ఆనంతరం జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఏబీవీపీ నగర కార్యదర్శి రాజన్నల సాగర్ మాట్లాడుతూ ఈ గణతంత్ర దినోత్సవం సందర్భంగా మన సరిహద్దులను కాపాడుతూ మన దేశ భద్రతకు భరోసానిస్తూ మన సైనిక దళాలలో సేవలందిస్తున్న భారతీయులందరికీ మన కృతజ్ఞతలు తెలియజేస్తామని అన్నారు. వారి అంకితభావం మరియు త్యాగం మా అత్యంత గౌరవం మరియు ప్రశంసలకు అర్హమైనదని అన్నారు.పూర్వ , ప్రస్తుత కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా75 వ ఘనతంత్ర దినోత్సవం

- పాల్గొన్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం
- అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్



చొప్పదండి/ కరీంనగర్,జనవరి 26 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి అంబేద్కర్ సంఘం అధ్యక్షులు పెద్దెల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో 75 వ గణతంత్ర దినోత్సవాన్ని స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక శాసనసభ్యులు మేడిపల్లి సత్యం పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంతరం జెండా ఆవిష్కరణ చేసినారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజ్యాంగం యొక్క విశిష్టతను తెలుపుతూ భారత రాజ్యాంగం వచ్చిన తర్వాత ప్రతి పౌరుడు స్వచ్ఛందంగా స్వేచ్ఛగా వారి యొక్క హక్కులను పొందడం జరిగిందని, అలాగే భారత రాజ్యాంగ అమలుకు వచ్చిన తర్వాత వారు చేసినటువంటి రిజర్వేషన్ వలన ఈరోజు నేను చొప్పదండి నియోజకవర్గం ఎమ్మెల్యే గా గెలుపొందడం జరిగింది అని,రాజ్యాంగం యొక్క విశిష్టతను కొనియాడం జరిగిందని అన్నారు.

ఇట్టి కార్యక్రమములో పట్టణం, మండల నాయకులు , స్థానిక మున్సిపల్ కౌన్సిలర్లు, మండల స్థాయి ప్రజా ప్రతినిధుల,మండల అధికారులు ఎంపీడీవో, ఎమ్మార్వో, సీఐ, ఎస్ఐ , ఎంపీటీసీలు వివిధ గ్రామాల సర్పంచులు, అంబేద్కర్ యువజన సంఘం రిటైర్డ్ ఉద్యోగులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ పాటశాల లో రంగోలి పోటీలు

- బహుమతి ప్రదాత పేరం కృష్ణ




చొప్పదండి/ కరీంనగర్ జనవరి 26 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం రాగంపేటజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని రాగంపేట గ్రామానికి చెందిన రిటైర్డ్ అటవీ శాఖ ఉద్యోగి పేరం కృష్ణ తన సతీమణి స్వర్గీయ విజయలక్ష్మి జ్ఞాపకార్థం రంగోలి పోటీలు నిర్వహించి విజేతలకు చేతి గడియారాలు , స్కూల్ బాగులు, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కన్సోలేషన్ బహుమతులు అంద చేశారు. సీనియర్స్ జూనియర్స్ విభాగాలు గా నిర్వహించిన ఈ పోటీల్లో ఆరుగురు విద్యార్థినులు వెన్నెల శివ ప్రియ,మయురి, హర్షిత,అంకిత,చాయశ్రీ లు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు అందుకున్నారు.ఈ పోటీల్లో ముగ్గురు బాలురు సంతోష్, రఘుచరన్, అజయ్‌అనే ముగ్గురు బాలురు పాల్గొని బహుమతులు పొందడం విశేషం.ఈ పోటీలను అంగన్ వాడి టీచర్ బొడ్ల సరోజన నిర్వహించగా, సర్పంచ్ మామిడి లత రాజేశం,ఎంపీటీసీ ఫోరమ్ అధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు లచ్చయ్య,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, బొడ్ల రాములు, వార్డ్ సభ్యులు బహుమతుల ప్రధానం చేశారు.

## జిల్లా గ్రంథాలయ సంస్థలో ఘనంగా 75వ, గణతంత్ర దినోత్సవం వేడుకలు




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ కొత్తగూడెం/ జనవరి 26/అక్షరం న్యూస్ :

జిల్లా గ్రంథాలయ సంస్థ ఆవరణలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల కలెక్టర్ మధుసూదన రాజు జాతీయ జెండా ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోపరేటివ్ అధికారి వెంకటేశ్వరరావుతో పాటు గ్రంథాలయ ఆఫీసు ఇంచార్జ్ ఎం.నవీన్ కుమార్, గ్రంథ పాలకురాళ్లు డి.వరలక్ష్మి దేవి, జి.మణి మృదుల, గ్రంథాలయ సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూమిని కాపాడండి







- మైలార్ దేవ్ పల్లి టీఎన్జీవో కాలనీలో ప్రభుత్వ భూమికే ఎసరు పెడుతున్న కబ్జాకోరులు
- అధికారుల నిర్లక్ష్యానికి అన్యాక్రాంతమవుతున్న ప్రభుత్వ స్థలం
- ఏకంగా దొంగకే తాళంచెవులు ఇచ్చిన చందంగా వ్యవహరిస్తున్న వైనం...
- అయినా ఉలుకు లేదు.. పలుకు లేదు..

రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 26/ అక్షరం న్యూస్ : దొంగకి తాళం చెవులు ఇచ్చిన చందంగా ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసుకోండి అన్న చందంగా రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలో కబ్జారాయుళ్లు రెచ్చిపోతున్నారు. ఏకంగా ప్రభుత్వ స్థలాలకే ఎకనామం పెడుతున్నారు. అయినా అధికారులు మాత్రం చూసి చూడనట్లుగా వ్యవహరిస్తు న్నారు. అధికారులకు తెలిసి ఈ కబ్జాలు జరుగుతున్నాయా లేక, అధికారుల సహకారంతోనే ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తున్నారా అనే సందేహాలు కలుగుతుందని స్థానికులు తెలుపుతున్నారు. సర్కిల్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లి టీఎన్జీవో కాలనీలలో ప్రభుత్వ భూమి కబ్జా చేసి నిర్మాణం చేపడుతున్నారు. గతంలో ఈ నిర్మాణాన్ని కూల్చివేసినా తిరిగి నిర్మాణాలను చేపడుతుండటం గమనార్హం. మరి కూల్చిన నిర్మాణాలను తిరిగి నిర్మాణం చేపడుతున్నారంటే అధికారుల పాత్ర అనుమానాలకు తావిస్తుందని స్థానికులు అంటున్నారు. ఏకంగా రాజేంద్రనగర్ తహశీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తు్న వారు ప్రభుత్వ భూమిని కబ్జా చేయడం అనే ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి. అధికారులు ఇంత తతంగం కొనసాగిస్తున్నారంటే ఇలాంటి ప్రభుత్వ స్థలాలు ఎన్ని అన్యాక్రాంతమవుతున్నాయనే సందేహాలు కలుగకమానడం లేదని స్థానికుల ప్రధాన ఆరోపణ. ఇలాంటి కబ్జాలకు పాల్పడుతుంటే అధికారులు అంతంత మాత్రంగానే పట్టించుకోవడం, ఇక ప్రజా ప్రతినిధులు సైతం ఎలాంటి చొరవ చూపకపోవడం కూడా అనేక సందేహాలకు దారి తీస్తుందని స్థానికులు మండిపడుతున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ దొందు దొందే అన్న చందంగా వ్యవహరించడం బాధకరమని స్థానికులు వివరిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అక్రమంగా కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

కబ్జాలకు పాల్పడుతున్నా మౌనమేలా..?

ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారని తెలిసినా అధికారులు ఎందుకు మౌనంగా ఉంటారని స్థానికులు మండిపడుతున్నారు. అధికారులకు తెలిసి కబ్జాలు జరుగుతున్నాయా లేక మరేవైనా కారణాలు ఉన్నాయా అంటూ స్థానికులు సందేహం వ్యక్తం చేస్తున్నారు. మైలార్ దేవ్ పల్లి టీఎన్జీవో కాలనీ లో ప్రభుత్వ భూమి కబ్జా చేసి నిర్మాణం చేస్తుండటం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. గతంలో కూల్చివేసిన నిర్మాణాలు తిరిగి నిర్మాణం చేస్తుంటే రెవెన్యూ అధికారులు నిద్రపోతున్నారా అని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా గజం స్థలం అక్రమిస్తే కూల్చివేసే అధికారులు వారి దగ్గర విధులు నిర్వహించే వారి మీద ప్రేమ ఎందుకు ప్రదర్శిస్తున్నారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వారికో న్యాయం సామాన్యులకో న్యాయమా అని స్థానికులు మండిపడుతున్నారు.

## మారుతి ఆటో యూనియన్ అధ్యక్షులుగా పిట్టల ప్రశాంత్ ముదిరాజ్ ఎన్నిక



ఓదెల/ పెద్దపల్లి జనవరి 26(అక్షరం న్యూస్ )

ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలో శుక్రవారం రోజున మారుతి ఆటో యూనియన్ సభ్యులందరూ కలిసి అధ్యక్షులుగా పిట్టల ప్రశాంత్ ముదిరాజ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఉపాధ్యక్షులు గా తిప్పారపు రమేష్, ప్రధాన కార్యదర్శిగా బొంగోని అనిల్ , క్యాషియర్ గా ఆనం సతీష్, సంయుక్త కార్యదర్శి ఎండి యాకుబ్ పాషా, ప్రధాన కార్యదర్శి ఎం డి ఆసిఫ్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా మారుతి ఆటో యూనియన్ అధ్యక్షులుగా ఎన్నికైన పిట్టల ప్రశాంత్ ముదిరాజ్ మాట్లాడుతూ. మారుతి ఆటో యూనియన్ కుటుంబ సభ్యులంతా నాపై నమ్మకంతో రెండవసారి అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు పేరు పేరునా ఆటో యూనియన్ సోదరులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆటో సోదరులకు ఎప్పుడు ఏ ఆపద వచ్చినా వారి వెంటే ఉంటూ వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని తెలిపారు.

## హుస్నాబాద్ పట్టణ బట్టల వర్తక సంఘం నూతన అధ్యక్షుడిగా బూర్ల రాజయ్య..



హుస్నాబాద్ /సిద్దిపేట జనవరి 26(అక్షరం న్యూస్ )

హుస్నాబాద్ పట్టణ బట్టల వర్తక సంఘం నూతన అధ్యక్షుడిగా బూర్ల రాజయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వర్తక సంఘం సభ్యులు తెలిపారు.గౌరవ అధ్యక్షులుగా వెల్దండి శివరాజ్యం, ఉపాధ్యక్షులుగా వెనిశెట్టి వెంకటేశ్వర్లు, వెల్దండి చంద్రమౌళి, కార్యదర్శిగా దూలం సంపత్, కోశాధికారిగా వెల్దండి నాగభూషణం, సహాయ కార్యదర్శిగా బత్తుల శ్రీనివాస్, కార్యవర్గ సభ్యులుగా సాధుల యాదగిరి, వేముల రాజేశం, శిబిరాల రమేష్, నన్ను శ్రీనివాస్, బూర్ల అశోక్, కూరపాటి రాజన్న, బండి భరత్, గజవెల్లి రాజ్ కుమార్, వెల్దండి శ్రీనివాస్, చేర్యాల సంపత్, అమిరిశెట్టి సుభాష్, ఎంపికైనట్లు తెలియజేశారు.ఈ సందర్భంగా బట్టల వర్తక సంఘం నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ నూతన కార్యవర్గం ఎంపిక పట్ల ఎంపికైన కార్యవర్గ సభ్యులు బట్టల వర్తక సంఘం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఉత్తమ రికార్డ్ అసిస్టెంట్ గా: ఎండి ఆరిఫ్



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 26/అక్షరం న్యూస్:ప్రభుత్వ జూనియర్ కళా శాల ఎల్లారెడ్డిలో రికార్డ్ అసిస్టెంట్ గా విధు లు నిర్వహిస్తున్న ఎండి ఆరిఫ్ 75 వ గణ తంత్ర దినోత్సవ సందర్భంగా కామారెడ్డి జి ల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్ కామారెడ్డి ఎ మ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి చే తుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా జిల్లా స్థాయిలో అవార్డును పొందడం అభినంద నీయమని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ హేమచందర్ తెలిపా రు.ఎండిఆరిఫ్ 2002 సంవత్సరం నుండి ప్రభుత్వ ఉద్యోగిగా వివిధ స్థాయిలలో ప నిచేస్తూ జిల్లా స్థాయిలో అవార్డుపొందడం అభినందనీయమని తెలిపారు. ఈ సంద ర్భంగా మహమ్మద్ ఆరిఫ్ మాట్లాడుతూ తన సేవలను గుర్తించి ఉత్తమ ఉద్యోగిగా ప్రశంసించడం ఆనందంగా ఉందని తెలిపా రు.తమ కళాశాల నుండి ఉత్తమ ఉద్యోగి గా జిల్లా స్థాయిలో ఎంపిక కావడం ఎంతో సంతోషంగా ఉందని కళాశాల అధ్యాపక బృందం సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసచారి అధ్యాపకేతర బృందం విద్యార్థిని విద్యార్థు లు ఆనందం వ్యక్తం చేశారు

## స్పందన మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో గణతంత్రవేడుకలు



హన్మకొండ జిల్లా /సుబే దారి /అక్షరం న్యూస్: హనుమకొండ లోని స్పందన మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో గణతంత్ర దినోత్సవాన్ని నిర్వహించారు ముఖ్య అతిథులు గా ది. నేషనల్ కన్జుమర్ రైట్స్ కమిషన్ తెలంగాణ రాష్ట్ర వైస్ చైర్మన్, అనురాగ్ హెల్పింగ్ సొసైటీ ప్రెసిడెంట్ డాక్టర్ అనితా రెడ్డి , జ్యోతి ప్రజ్వలన చేసి , జెండా ఎగుర వేసి ప్రారంభించారు, ఈ సందర్భంగా డాక్టర్ అనితా రెడ్డి మాట్లాడుతూ భారత గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా.. .ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు మహ నీయుల ఆశయాలను స్ఫూర్తి గా తీసికొని దేశభక్తి తో ఉండాలని అన్నారు, చిన్నతనం నుండే మహనీయుల చరిత్రలను వారి త్యాగనిరతిని పిల్లలకు తెలియచేయాలని అన్నారు, పిల్లలు దేశభక్తి గీతాలను పాడారు, సంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు, అనంతరం డాక్టర్ అనితా రెడ్డి పిల్లలకు పండ్లు, బిస్కెట్లు, స్వీట్లు, అల్పహరం అందించడం జరిగింది, మానసిక దివ్యాంగుల మధ్య జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, వీరికి చేసే సేవ విశ్వమానవ సేవ అని డాక్టర్ అనితా రెడ్డి అన్నారు, అందరికి గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియచేసారు, ఈ కార్యక్రమం లో డాక్టర్ అనితా రెడ్డి, వసుధ, హరిత, రాజేందర్ రెడ్డి, పిల్లలు పాల్గొన్నారు.

## ఉత్తమ యంపివో కు అవార్డు అందుకున్న ఎ సత్యనారాయణ



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జనవరి26 (అక్షరం న్యూస్ ) ప్రభుత్వం ప్రతి సంవత్సరం వివిధ ప్రభుత్వ శాఖలలో విధి నిర్వహణలో సమర్థవంతమైన సేవలను అందించిన అధికారులకు వారి సేవలను గుర్తించి ప్రతిభా పురస్కారాలను అందించడం జరుగుతుంది. అందులో భాగంగానే మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు ప్రజలకు ఉత్తమమైన సేవలను అందించినందుకు గాను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో యంపివో గా ఎ సత్యనారాయణ ఉత్తమ అవార్డు కు ఎన్నికయ్యారు. ఇట్టి అవార్డును మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ గ్రౌండ్స్ లో జరిగిన 75 వ గణతంత్ర దినోత్సవం లో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ బాగా పోలిస్ అధికారి ఎస్పీ చేతులమీదుగా ఉత్తమ సెక్రటరీ అవార్డును అందుకున్నారు. ఉత్తమ యంపివో ఎ సత్యనారాయణ కు పలువురు అభినందనలు తెలియజేశారు.

## గ్రీన్ భద్రాద్రి వారితో విప్ప మొక్కలను నాటిన ఐటీడీఏ పీవో ప్రతీక్ జైన్



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జనవరి 26 /అక్షరం న్యూస్ : గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఈరోజు ఐ.టీ.డీ.ఏ. పీ.వో. ప్రతిక్ జైన్ చే గ్రీన్ భద్రాద్రి వారి ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా పి.ఓ. మాట్లాడుతూ గ్రీన్ భద్రాద్రి వారు గత 13 సంవత్సరాల నుంచి విరివిగా మొక్కలు నాటడం చాలా ఆనందదాయకమని కానీ, మీరు భవిష్యత్తులో రాములవారికి ప్రసాదంగా భావించే విప్ప మొక్కలు నాటడం ద్వారా గిరిజనులకు దేవత వృక్షంగా భావించే విప్ప మొక్కలను నాటడం చాలా ఆనందదాయకమని, గ్రీన్ భద్రాద్రి వారు వెయ్యి విప్ప ముక్కలను నాటవలసిందిగా పిఓ కోరడమైనది. దీనికి మా వంతు సహాయ సహకారాలు ఎప్పుడు గ్రీన్ భద్రాద్రి వారికి ఉంటాయని వారు తెలియజేశారు. భవిష్యత్తులో మీరు విప్పమొక్కలను విరివిగా నాటాలని ఇదే విధంగా ప్రతి ఒక్కరూ విప్ప మొక్కలను నాటడం ద్వారా అవి పెద్ద వృక్షాలుగా మారి వాతావరణ కాలుష్యాన్ని నిర్మూలించడమే కాక, భవిష్యత్ తరానికి చక్కటి ఆహ్లాదకర వాతావరణాన్ని కల్పించిన వారమవుతావని తెలియజేశారు. ఐటిడిఏ డి.టి.డబ్ల్యు.ఓ. డేవిడ్ , రమణయ్య, గణేష్, గ్రీన్ భద్రాద్రి అధ్యక్షులు బెల్లంకొండ రాంబాబు, కార్య దర్శి శ్రీరంగం సంపత్, కోశాధికారి విష్ణు మొలకల సుబ్రహ్మణ్యం, గౌరవ అధ్యక్షులు జి.ఎస్ .శంకర్రావు, డాక్టర్ గోళ్ళ భూపతిరావు, బోణాల నాగ సూర్యనారాయణ, కామిశెట్టి కృష్ణార్జున రావు, ఉపాధ్యక్షులు పూసం రవికుమారి గంగాధర వీరయ్య, బండారు తిలక్ , న్యాయ సలహాదారు పామరాజు తిరుమలరావు, ఉప్పాడ రాంప్రసాద్ రెడ్డి, డాక్టర్ కృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ జనవరి 26/ అక్షరం న్యూస్ : టిఎన్జీవో ప్రెసిడెంట్ దేక్క నరసింహారావు మరియు అసోసియేట్ అధ్యక్షులు కటుకూరి నాగభూషణం గార్ల ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని స్థానిక టీఎన్జీవోస్ కార్యాలయం నందు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల ఫలితంగానే ఆనాడు భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించిందని, అట్టి నేతలందరినీ సందర్భోచితంగా మననం చేసుకోవాలని తెలియజేశారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రటరీ గగ్గురి బాలకృష్ణ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల విరోచిత పోరాట ఫలితంగా భారతదేశంకు స్వాతంత్రం సిద్ధించిందని, అట్టి భారతదేశానికి దశ దిశ ఒక దిక్సూచి ఈ రాజ్యాంగమని, దీన్ని మన భారత ప్రభుత్వం గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటుందని తెలియజేస్తూ,ప్రతి ఒక్క భారతీయ పౌరుడు రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ట్రెజరర్ పడిగ రసింహారావు జిల్లా నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్యామల శ్రీనివాస్, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు సాదిక్ పాషా, గాంధీ లింగమూర్తి పుల్లారావు బాలకృష్ణ వెంకట నరసయ్య డేవిడ్రాజ్ అంజిబాబు అపర్ణ విజయ కుమారి శ్రీదేవి అన్వర్ నాగేశ్వరరావు వెంకటేష్ భాస్కర్ మరియు వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



హన్మకొండ జిల్లా /వరంగల్ కమిషనరేట్ /అక్షరం న్యూజ్ : 75వ భారత గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ మైదానంలో రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకల్లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి, వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝాతో కలిసి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు.వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జి డబ్ల్యూఎంసి కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా , అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్ జీ, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి ఎం. ఏ. బారీ, ఆయా శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా అధికారులు, పుర ప్రముఖులు కలెక్టర్ ను కలిసి పరస్పరం గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధులకు శాలువాలతో సన్మానించారు.అనంతరం ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి కలెక్టర్ సిక్తా పట్నాయక్, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, అదనపు కలెక్టర్లు రాధిక గుప్తా, మహేందర్ జీ ప్రశంసాపత్రాలు బహూకరించారు.

# సేవ'కు సత్కారం...!

**దేవదాసు కు బెస్ట్ ప్రిన్సిపాల్ అవార్డు**



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ జనవరి 26 /అక్షరం న్యూస్ : సేవకు చిరునామా అతడు.గిరి బిడ్డల ప్రగతికి నిత్య కృషివలుడు. ఏజెన్సీ నుంచి ఎందరో బాలికలను ఉన్నత శిఖరాల వైపు మళ్ళించాడు. విద్య, క్రీడలు, సాంస్కృతికంగా గిరి బిడ్డలు జైత్రయాత్రకు కీలకంగా వ్యవహరించాడు. సేవకు చిరునామా అయిన ఎం.దేవదాసును ప్రభుత్వం గుర్తించింది. ఉత్తమ ప్రిన్సిపాల్ గా గౌరవించింది. ఇందుకు సంబంధించిన వివరాలు. భద్రాచలం గిరిజన గురుకుల ప్రిన్సిపాల్ గా ఎం. దేవదాసు పనిచేస్తున్నారు. దాదాపు 2 వేల మందికి పైగా గిరిజన బాలికలు ఇక్కడ విద్యనభ్యసిస్తున్నారు. వీరందరికీ నిత్య సేవలందించటమే కర్తవ్యంగా ప్రిన్సిపాల్ దేవదాసు పనిచేస్తున్నారు. ఈ కళాశాలలో విద్యనభ్యసించిన ఎంతోమంది గిరిజన బాలికలు జేఈఈ మెయిన్స్, నీట్ తదితర పరీక్షల్లో రాణించి ఇంజనీర్లుగా, డాక్టర్లుగా స్థిరపడ్డారు. ఎంతోమంది విద్యార్థినిలు క్రీడల్లో దేశస్థాయిలోనే రాణించారు. సాంస్కృతిక పరంగా కూడా ఎన్నో అవార్డులు ఈ కళాశాలకు, పాఠశాలకే దక్కాయి.పరిక్ష ఫలితాల్లో ఎప్పుడు అగ్రస్థానం ఈ విద్యాసంస్థదే. భద్రాచలం గిరిజన గురుకులంలో చదివిన గిరిజన బాలికలు రాష్ట్రస్థాయి ర్యాంకులు కైవసం చేసుకుంటున్నారు. అందుకేనేమో కాబోలు, ఈ కళాశాల పనితీరును గ్రహించిన భద్రాచలం ఐటిడిఏ అధికారులు ప్రిన్సిపాల్ ఎం దేవదాసును ఎన్నోసార్లు అభినందించారు. తమిళనాడు రాష్ట్రానికి చెందిన ఉన్నతాధికారులు ఈ కళాశాలకు వచ్చి...ఇక్కడ నిర్వహిస్తున్న తరగతులు, ఇతరత్రా అంశాలు పరిశీలించి వారి రాష్ట్రంలో గురుకులాల ఏర్పాటుకు గతంలో పరిశీలించటం జరిగింది అంటే ఈ విద్యాసంస్థ నాణ్యతను అర్థం చేసుకోవచ్చు. రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల వేదికకు కూడా ఇదే గురుకులాన్ని ఉన్నతాధికారుల ఎప్పుడు ఎంచుకుంటున్నారు. ఇటీవల తెలంగాణ రాష్ట్ర స్థాయి ఇగ్నైట్ ఫెస్ట్ కూడా ఇదే కళాశాలలో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. అంకిత భావంతో పనిచేసే ప్రిన్సిపాల్ ఎం దేవదాసు, టీచింగ్, నాన్ టీచింగ్ స్టాఫ్ సేవలను పలుమార్లు రాష్ట్ర అధికారులు కూడా ప్రశంసించడం జరిగింది

### ఉత్తమ ప్రిన్సిపాల్ అవార్డుకు దేవదాస్ ఎంపిక

గిరి బిడ్డల ఉన్నత లక్ష్యంగా పనిచేస్తున్న భద్రాచలం గిరిజన గురుకుల పాఠశాల కళాశాల ప్రిన్సిపాల్ ఎం. దేవదాసు సేవలను ప్రభుత్వం గుర్తించింది. శుక్రవారం కొత్తగూడెం కలెక్టరేట్ లో జరిగిన రిపబ్లిక్ డే వేడుకలో అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ డా.ప్రియాంక అలా చేతుల మీదుగా ఎం దేవదాసు బెస్ట్ ప్రిన్సిపల్ అవార్డు, ప్రశంసా పత్రం స్వీకరించారు.సేవకు తగిన గుర్తింపు లభించిందని పలువురు ప్రిన్సిపాల్ ఎం దేవదాసుని సందర్భంగా ఈ అభినందించారు

# భళా...ఐఏఎస్...

- **నేలపై కూర్చుని పిల్లల కళా ప్రదర్శనలు తిలకించిన ఐఏఎస్**



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం /జనవరి 26/ అక్షరం న్యూస్ : ఆయన ఓ ఐఏఎస్ అధికారి. అయినా తనకు సాదాసీదాగా ఉండటమే ఇష్టం. ఎంతలా అంటే.. నేలపైన కూర్చొని నేను సైతం సాధారణ మానవున్నే అనేలా...ఈ అరుదైన సంఘటన భద్రాచలం ఐటీడీఏ ప్రాంగణంలో చోటుచేసుకుంది. ఐటీడీఏ ప్రాంగణంలో శుక్రవారం రిపబ్లిక్ డే వేడుకలను ఘనంగా జరిపారు. ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి శ్రీ ప్రతిక్ జైన్ సతీ సమేతంగా ఈ వేడుకకు హాజరయ్యారు. జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం పిఓ ఐటిడిఏ అభివృద్ధికి సంబంధించిన నివేదికను సమర్పించారు.అనంతరం పిల్లలు ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలకు సిద్ధమయ్యారు. వేదిక పైన సాంస్కృతిక ప్రదర్శనలు సాగుతుండగా, వేదికకు ముందు అతిథులు కుర్చీలో కూర్చునేలా ఏర్పాట్లు జరిగాయి. కానీ ఇందుకు భిన్నంగా ఐటీడీఏ పీవో శ్రీ ప్రతీక్ జైన్ కుర్చీలన్నీ తీసివేపించి నేలపైనే కూర్చున్నారు. తనతో పాటు తన సతీమణి, భద్రాచలం ఐటిడిఏ ఏపీవో జనరల్ శ్రీ డేవిడ్ రాజ్ , ఇతర ఐటీడీఏ యూనిట్ అధికారులు నేలపైనే కూర్చొని ఆధ్యాంతం సాంస్కృతిక కార్యక్రమాలను వీక్షించారు. పిల్లలు డాన్స్ లు చేస్తూ ఉంటే... చప్పట్లు కొడుతూ వారిని ఉత్సాహపరిచారు. ఒక ఐఏఎస్ స్థాయి అధికారి నేలపై కూర్చొని సాంస్కృతిక ప్రదర్శనలు చూసిన సంఘటన స్థానికంగా చర్చనీయాంశమైంది. హంగు, ఆర్భాటాలతో హడావుడి చేసే ఈ రోజుల్లో...సాధారణ వ్యక్తిగా ఐటీడీఏ పీవో ఐఏఎస్ స్థాయి అధికారి ఇలా రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొనడం పలువురుని ఆశ్చర్యపరిచింది. భళా..యువ ఐఏఎస్ అధికారి ప్రతీక్ సార్ అంటూ... పలువురు ప్రశంసించారు

## యువ చైతన్య యూత్ కీ ఆర్థిక సహాయం అందజేత



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జనవరి 26/ అక్షరం న్యూస్ : స్వామి వివేకానంద జయంతి సందర్భంగా వివేకానంద యూత్ కీ ఆర్థిక సహాయంగా రూ.60 వేల చెక్‌ను అందజేశారు. అందులో భాగంగా గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని పెద్దపులి కిషన్ ఖానాపూర్ యువ చైతన్య యూత్ కీ ఆర్థిక సహాయంగా రూ. 60 వేల చెక్ ను గ్రామస్తుల సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమం లో కౌన్సిలర్ అమరేందర్ రెడ్డి , మాజీ సర్పసంచ్ మన్నే గండయ్య, కృష్ణ , మాజీ ఎంపీపీ తలారి మల్లేష్ , బీ ఆర్ ఎస్ పార్టీ గండిపేట్ మండల అధ్యక్షుడు నర్సింహా , దుద్దాల లక్ష్మినారాయణ, గణేష్ , చంద్రమౌళి , రాకేష్ , పి.శంకర్, డి.రవీందెర్, తదితరులు పాల్గొన్నారు.

## మండల కేంద్రం లో ఘనంగా గణతంత్ర వేడుకలు

మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జనవరి 26(అక్షరం న్యూస్ ):మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలలో జాతీయ జెండాలను శుక్రవారం రోజున ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రాము స్థానిక పోలీసు స్టేషన్ లో ఎస్సై దిలీప్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో అపర్ణ వివిధ గ్రామాల్లో ఆయా సర్పంచ్ లు జాతీయా జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

## విద్యార్థిని సన్మానించిన ఎమ్మెల్యే



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/జనవరి 26/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ని డిగ్రీ కళాశాలలో ఓటర్స్ డే సందర్భంగా నిర్వహించిన ఉపన్యాస పోటీలో కళాశాల లో ప్రథమ స్థానాన్ని జిల్లా స్థాయిలో ద్వితీ య స్థానాన్ని సంపాదించిన బి ఎస్ సి చ దువుతున్న విద్యార్థి మొహమ్మద్ హాషం అలి నీ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు శాలువాతో సన్మానించి శుభాకాంక్ష లు తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ జ డ్పిటిసి షేక్ గయాజుద్దీన్ చెన్న లక్ష్మన్ శకా వత్ అలీ తదితరులు పార్టీ నాయకులు కా ర్యకర్తలు పాల్గొన్నారు

## ప్రెస్ క్లబ్ లో 75వ గణతంత్ర దినోత్సవం



ఓదెల/ పెద్దపల్లి జనవరి 26(అక్షరం న్యూస్ ) 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పొత్కపల్లి ప్రెస్ క్లబ్ ఆవరణంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఇరుకుల వీరేశం అనంతరం మాట్లాడుతూ నిత్యం నిజాం లాంటి వార్తలను ప్రజల మధ్యలకు తీసుకపోతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా జర్నలిస్టులు పనిచేస్తున్నారని ఎందరో మహానుభావుల త్యాగ ఫలం ఈ గణతంత్ర దినోత్సవం అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సెరుకు శంకర్ తిరుపతి రెడ్డి దేవేందర్ రెడ్డి పని సుదర్శన్ రాచర్ల తిరుపతి సల్పాల ప్రశాంత్ నల్లగొండ వెంకటేష్ అంబాల కుమార్ శ్రీరాముల కొమురయ్య మహేష్ యాదవ్ ఎండి షబీర్ తోపాటు తదితరులు పాల్గొన్నారు

## మండల కేంద్రంలో ఘనంగా గణతంత్ర వేడుకలు



మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ జనవరి 26(అక్షరం న్యూస్ ):మండల వ్యాప్తంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం రోజున ఘనంగా నిర్వహించారు. మండల వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలలో జాతీయ జెండాలను శుక్రవారం రోజున ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రమాదేవి , స్థానిక పోలీసు స్టేషన్ లో ఎస్సై నగేష్ , మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు , వివిధ గ్రామాల్లో ఆయా సర్పంచ్ లు జాతీయా జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డా. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



కామారెడ్డి జిల్లా/ ఎల్లారెడ్డి/జనవరి 26/అక్షరం న్యూస్: ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలో ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్ర వారం స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రా వు ఆర్ డి ఓ ప్రభాకర్ తో కలిసి కల్యాణ ల క్ష్మి షాదీ ముబారక్ చెక్కులను లబ్ధిదారుల కు అందజేశారు నియోజకవర్గంలోని 8మండలాలకు చెందిన 164 మంది లబ్ధిదారుల కు చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమం లో ఎల్లారెడ్డి తాసిల్దార్ మహేందర్ కుమార్ లింగంపేట తాసిల్దార్ సుధాకర్ లింగంపేట్ ఎంపీడీఓ మల్లికార్జున్ నాగిరెడ్డిపేట తాసి ల్దార్ లక్ష్మణ్ ఎల్లారెడ్డిఎంపీపీ మాధవి బా ల్రాజ్ గౌడ్ నాగిరెడ్డిపేట ఎంపీపీ రాజదాస్ తదితరులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కా ర్యకర్తలు పాల్గొన్నారు.



సుల్తానాబాద్ పట్టణంలో గణతంత్ర దినోత్సవం రోజున ఝాన్సి లక్ష్మి బాయి వేశాధరణ తో ఓ పసి పాప...

## జిల్లా కోర్టులో ఘనంగా రిపబ్లిక్ డే వేడుకలు...



ఖమ్మం/తల్లాడ జనవరి 26 (అక్షరంన్యూస్)

75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం ఖమ్మం జిల్లా కోర్టు ఆవరణలో జిల్లా బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి జగ్జీవన్ కుమార్ హాజరై మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ...స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత భారత దేశ పౌరులందరిని ఒక ప్రజాస్వామ్య వ్యవస్థలో నడిపించడానికి, స్వాతంత్ర్య పోరాట ఆశయాలను నెరవేర్చడానికి భారత ప్రభుత్వానికి రాజ్యాంగం లేనందున 1935 భారత ప్రభుత్వ చట్టం ఆధారంగా పాలన కొనసాగిందని అన్నారు. కొత్తగా దేశ రాజ్యాంగాన్ని రూపొందించుటకు 1947 ఆగస్టు 28న డా. బాబా సాహెబ్ అంబెద్కర్ అధ్యక్షతన రాజ్యాంగ నిర్మాణ కమిటీని ఏర్పాటు చేసి అతి పెద్ద రాజ్యాంగాన్ని లిఖించుకున్నామన్నారు. బ్రిటిష్ కాలంనాటి భారత ప్రభుత్వ చట్టం 1935 రద్దు చేస్తూ, జనవరి 26, 1950 నుండి నూతన రాజ్యాంగం అమలులోకి తెచ్చుకున్నామన్నారు. నాటినుండి భారత దేశం సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యంగా అవతరించిందని, ప్రజలందరూ సంపూర్ణ స్వేచ్ఛను, సమానత్వాన్ని, లౌకికత్వాన్ని, న్యాయాన్ని పూర్తి స్థాయిలో హక్కుగా పొందారని గుర్తు చేశారు. అనంతరం న్యాయవాదులకు నిర్వహించిన ఆటల పోటీల యొక్క బహుమతులు అందజేశారు.. న్యాయమూర్తులు.కే ఉమాదేవి, మహమ్మద్ అబ్దుల్ జావిద్ భాష, కే ఆషారాణి, ఆర్ శాంతి లత, వి .మాధవి, కే.దీప, పి గోపిక నాగ శ్రావ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దిరిశాల కృష్ణారావు, కార్యదర్శి మన్నేపల్లి బసవయ్య, ఉపాధ్యక్షులు లక్ష్మీనారాయణ, తదితర బార్ కార్యవర్గం మరియు సీనియర్, జూనియర్ న్యాయవాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ వినూత్న కార్యక్రమం..

- **హెల్మెట్ ధరించిన వారికి పండ్లు అందించడం, హెల్మెట్ ధరించని వారికి పూల అందించడం.**
- **మీ కోసం మీ కుటుంబం వేచి ఉంది ట్రాఫిక్ నియమాలను, సురక్షితంగా ఉండండి.**
- **ట్రాఫిక్ నియమాలు పాటిద్దాం- ప్రమాదాలు నివారిద్దాం.**
- **రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు సహకరించాలి.**
- **పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ దిలీప్ కుమార్.**



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జనవరి - 26 (అక్షరం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని తిప్పాపూర్ ఆర్టీసీ బస్టాండ్ వద్ద రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా శుక్రవారం మోటారు వాహనాల నిబంధనలను వా ప ా న దా ర ు ల క ు తెలియజేయడానికి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వేములవాడ ట్రాఫిక్ ఎస్సై దిలీప్ కుమార్, తన సిబ్బందితో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. హెల్మెట్ ధరిస్తే ప్రమాదాల నుండి తప్పించుకోవచ్చని, వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి ప్రయాణం చేయాలని, హెల్మెట్ ధరించిన వారికి పండ్లు, ధరించని వారికి పూలను ఇచ్చి వారికి హెల్మెట్ గురించి అవగాహనను కల్పించారు. రోడ్డుపై ప్రయాణిస్తున్నప్పుడు రహదారి నియమాలను పాటించాలని సూచించారు. మోటార్ వాహన నిబంధనలను పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరు ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని ఆయన కోరుతు 75 వ గణతంత్ర శుభాకాంక్షలు తెలిపినారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609

# అంగరంగ వైభవంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు..

- ముువ్వన్నెల త్రివర్ణ పథకాన్ని ఎగరవేసిన జిఎం చింతల శ్రీనివాస్.
- జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు.
- గాలిలోకి బెలూన్ లను ఎగురవేసిన జిఎం చింతల శ్రీనివాస్ సింగరేణి అధికారులు.



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/జనవరి 26/అక్షరం న్యూస్:
75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఆర్జీ–1 జియం ఆఫీసు మరియు జవహార్ లాల్ నెహ్రూ క్రీడా మైదానం నందు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్జీ–1 జియం చింతల శ్రీనివాసు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాలాపన చేసి, యస్.అండ్ పి.సి ప్రయివేట్ సెక్యూరిటీ గార్డ్స్ సింగరేణి, వివిధ పాఠశాలల విధ్యార్థిని విద్యార్థుల మార్చ్ పాస్ట్ పరేడ్ ద్వారా గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకొని జియం మాట్లాడుతూ భారతీయులంతా ఐక్యమత్యంగా కలసి మెలసి ఉండాలని, కుల, మత, జాతి బేధాలు లేకుడా భారతీయులంత ఒకటే అనే సిద్ధాంతంలో ముందుకు సాగాలని, త్వరలోనే మన దేశం కూడా అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని, ప్రతి ఒక్క భారతీయుడు దేశభక్తిని కలిగి ఉండాలని, దేశ ఔన్నత్యాన్ని నలువైపుల చాటడానికి ప్రతి ఒక్కరూ విధిగా కృషి చేయాలని, అలాగే ప్రభుత్వరంగ సంస్థలలో సింగరేణి సంస్థ దేశం లోనే ఉత్తమమైన సంస్థ అని ఇందులో భాగస్వాములైన ప్రతి ఒక్కరిని అభినందించారు. సింగరేణి కాలరీస్ కంపెనీ ఈ సంవత్సర వార్షిక ఉత్పత్తి లక్ష్యాలను సాధించడానికి ప్రతి ఒక్క ఉద్యోగి కష్టపడి, అంకిత భావంతో, కలసి మెలసి పనిచేసి రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించి, దేశ ప్రగతిలో మన వంతు కర్తవ్యాన్ని చాటుకోవాలని వారు తెలియజేస్తూ అందరికి 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రామగుండం ఏరియా 1 లో ఉత్తమ ఉద్యోగులుగా ఎంపికైన ఉద్యోగులు:: 1. పొనగంటి లింగయ్య, కోల్ కట్టర్ , జీడికే.1 %ఴ% 3 ఇంక్లైన్, 2. మీసాల మల్లయ్య, సపోర్ట్ మెన్, జీడికే–2%ఴ2ూా% ఇంక్లైన్, 3. చింతల తిరుపతయ్య, కంటిన్యుస్ మైనర్ ఆపరేటర్, జీడికే–11 ఇంక్లైన్, 4. సూరం మోహన్ రెడ్డి, జనరల్ మజ్దూర్, జీడికే– సీఎం(2,2%ూాఴ%5), 5. బొటికా మొండి, సపోర్ట్ మెన్, జీడికే.1 %ఴ% 3 ఇంక్లైన్, 6. ఎరవెల్లి రాజయ్య, కోల్ కట్టర్, జీడికే–2%ఴ2ూా% ఇంక్లైన్, 7. ఖాజా తాజుద్దీన్, ఎలక్ట్రిషియన్, జీడికే.11 ఇంక్లైన్, 8. బోనుకల వెంకట స్వామి, చైన్‌మెన్ జీడికే– సీఎం(2,2%ూాఴ%5) స్టేడియం నందు జియం సన్మానం చేయడం జరిగినది. ఉత్తమ సింగరేణియన్: పేరాటి భగవాన్ రెడ్డి, ఎల్హెచ్డి/ ఎస్ఎల్ ఆపరేటర్, జీడికే–11 ఇంక్లైన్, ఉత్తమ అధికారి: అనిల్ గబాలే, కాలరీమేనేజర్, జీడికే–సీఎం(2,%ఴ%5), వీరిని సెంట్రల్ కొత్తగూడెంలో సన్మానం ఉంటుందని జియం తెలిపారు. అనంతరం వివిధ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు చేసిన దేశభక్తి సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి ఇందులో సింగరేణి హైస్కూల్, సెక్రెట్ హార్ట్ హైస్కూల్, సెంట్ పాల్ హైస్కూల్, శ్రీ వివేకానంద హై స్కూల్, గవర్నమెంట్ హై స్కూల్, శ్రీరామ విద్యానికేతన్, శ్రీ ఉషోదయ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిఎం సేఫ్టి ఆర్.జి.రీజియన్ సాంబయ్య, జిఎం క్వాలిటి ఆర్.జి రీజియన్ కే.వి.రావు, ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరి అరెల్లి పోషం, డిప్యూటి జనరల్ సెక్రటరి మడ్డి ఎల్లయ్య, ఎస్.ఓ.టు.జీఎం ఎం.రామ్ మోహన్, ఏజీఎం పర్సనల్ లక్ష్మి నారాయణ, ఏజీఎం ఐఈడి ఆంజనేయులు, ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, డీజీఎం సివిల్ నాగేశ్వర్ రావు, డీజీఎం ఫైనాన్స్ శ్రీమతి ఎస్.ధనలక్ష్మి బాయి, డివైసిఎంఓ కిరణ్ రాజ్ కుమార్, డీజీఎం ఏరియా వర్క్ షాప్ మదన్ మోహన్, డీజీఎం క్వాలిటి శ్రీధర్, ఫారెస్ట్ అధికారి అబిలాష్, సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, పర్సనల్ మేనేజర్ కిరణ్ బాబు, నరేన్ చక్రవర్తి, సీనియర్ పిఓ బంగారు సారంగ పాణి, శ్రావణ్ కుమార్, డివైఎస్ఈ వసంత్ కుమారు మైన్స్ మేనేజర్లు, సంక్షేమ అధికారులు మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రజలకు సంక్షేమ పథకాలు చేరవేసేలా అధికారులు కృషి చేయాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్
- సమీకృత కలెక్టరేట్లో అత్యంత ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు.



నాగర్ కర్నూల్ జనవరి 26(అక్షరం న్యూస్)
పేద ప్రజల సంక్షేమానికి తమ శాఖల వారీగా అధికారులు తోడ్పాటునందించాలని నాగర్ కర్నూల్ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం జిల్లా సమీకృత అధికారుల కార్యాలయంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ ఉదయం 8:15 గంటలకు జాతీయ జెండాను ఆవిష్కరించారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కే సీతారామారావు, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ లు పుష్పగుచ్చాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం అదనపు కలెక్టర్ సమీకృత కార్యాలయ ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీసులచే గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చిత్ర పటాలకు పూలమాల వేసి నివాళి అర్పించారు. అధికారులకు కార్యాలయ సిబ్బందికి ఆయన 75వ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రజావాణి సమావేశ మందిరంలో అధికారులు సిబ్బందికి ఏర్పాటుచేసిన తేనీటి విందు సమావేశంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ పాల్గొని మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు ప్రతి సంక్షేమ పథకాలు అందిచేలా అధికారులు అందుబాటులో ఉంటూ, జిల్లా అభివృద్ధికి తమ శాఖల వారీగా తోడ్పాటు అందించాలని కోరారు.
ఈ కార్యక్రమంలో రెవిన్యూ అదనపు కలెక్టర్ కె సీతారామారావు, కలెక్టరేట్ ఏవో డి. చంద్రశేఖర్, సమీకృత జిల్లా కార్యాలయంలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, పాత్రికేయులు, వివిధ శాఖల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మల్లన్న ను దర్శించుకున్న మాజీ మంత్రి కొప్పుల మాజీ ఎమ్మెల్యే దాసరి



ఓదెల/పెద్దపల్లి జనవరి 26(అక్షరం న్యూస్ )
ఓదెల భ్రమరాంబ సమేత మల్లిఖార్జున స్వామి వారిని శుక్రవారం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గారితో కలిసి దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ఈ.ఓ ఆలయ ఛైర్మెన్ మరియు డైరెక్టర్లు వారిఇరువురికి స్వామి ప్రతిమను బహూకరించి ప్రసాదాన్ని అందించారు. అనంతరం ఎల్లమ్మ తల్లీ, శివాలయం, రామాలయం లను సందర్శించి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. ఎంపీపీ రేణుక జడ్పీటీసీ, మాజీ సర్పంచ్, ఆకుల మహేందర్ ఉప సర్పంచ్, టి కుమార్ ఛైర్మన్ ఛైర్మన్ మేకల మల్లేష్ డైరెక్టర్లు డాక్టర్ సతీష్ చింత మొగిలి కుమార్ స్వామి సర్పంచులు కరక మల్లారెడ్డి వస్త్రం నాయక్ గ్రామ నాయకులు, మండల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఉప సర్పంచ్ లు, రైతు సమితి మండల, గ్రామ కో ఆర్డినేటర్ లు, ఆలయ సిబ్బంది ,బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రెపరెప లాడిన ముువ్వన్నెల పతాకం...

### ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



నాగర్ కర్నూల్ జిల్లా/తెలకపల్లి/జనవరి 26(అక్షరం న్యూస్)
మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాల్లో శుక్రవారం 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండలంలోని తాసిల్దార్, ఎంపీడీవో కార్యాలయాలు ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలు పాఠశాలలు గురుకులాలు స్వచ్ఛంద రక్షకభట మండల వ్యవసాయ శాఖ ఎం ఈ ఓ బ్యాంక్ సింగిల్ విండో కార్యాలయాలలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ముువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మురళీమోహన్ ఎంపీపీ కొమ్ము మధు ఎంపీడీవో భాస్కర్ ఎం ఈ ఓ చంద్రుడు నాయక్, ఏవో సందీప్ కుమార్ రెడ్డి, ఎంపీ ఓ వెంకట్ తో పాటు సింగిల్విండో చైర్మన్ డి భాస్కర్ రెడ్డి వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య డైరెక్టర్లు, ప్రభుత్వ ప్రైవేటు కళాశాలల పాఠశాలల కరస్పాండెంట్ లు ప్రిన్సిపల్స్ నిర్వాహకులు ప్రధానోపాధ్యాయులు గ్రామ పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీలు పంచాయతీ కార్యదర్శులు వార్డు సభ్యులు ప్రజా ప్రతినిధులు యువకులు యూత్ సభ్యులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు.



## స్వామి వివేకానంద వేశాధారణలో చిన్నారి ప్రతీక్ష

మహబూబాబాద్ జిల్లా/ కొత్తగూడ/ జనవరి 26(అక్షరం న్యూస్ ):గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలం కేంద్రంలోని బోల్ల ప్రవీణ్ కుమార్తె అయిన ప్రతిక్ష స్వామి వివేకానంద వేషాధారణ ధరించడంతో అందరి మనుస్సులను అక్కట్టు కుంది. నేటి బాలలే రేపటి భావితర పౌరులు అన్నట్టుగానే ఈ చిన్నారి ఆదర్శంగా నిలుస్తుందని చిన్నారిని అందరు అభినందించారు.

# ఎంపీ వద్దిరాజు రవిచంద్ర మెగాస్టార్ చిరంజీవికి శుభాకాంక్షలు...



ఖమ్మం/ తల్లాడ జనవరి 26 (అక్షరంన్యూస్)
సుప్రసిద్ధ సినీ హీరో మెగాస్టార్ చిరంజీవికి భారత ప్రభుత్వం పద్మవిభూషణ్ పురస్కారాన్ని ప్రకటించడం పట్ల రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మదర్ థెరిస్సా నుంచి స్ఫూర్తినొందిన చిరంజీవి బ్లడ్,ఐ బ్యాంక్స్ నెలకొల్పి సమాజానికి విశేష సేవలందించారని ఎంపీ రవిచంద్ర ఒక ప్రకటనలో కొనియాడారు. అలాగే, రాజ్యసభ సభ్యుడిగా, కేంద్ర మంత్రిగా తెలుగు వారికి, దేశానికి సేవలందించారని పేర్కొన్నారు. ఆంధ్రా విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్, సినిమా రంగంలో రఘుపతి వెంకయ్య, మూడు సార్లు నంది అవార్డులు,కేంద్ర ప్రభుత్వం ద్వారా పద్మభూషణ్ అందుకోవడం,ఇప్పుడు పద్మవిభూషణ్ పురస్కారం ప్రకటించడం సంతోషదాయకమన్నారు. చిరంజీవి 155 సినిమాలలో నటించి కోట్లాది మంది అభిమానాన్ని చూరగొన్నారని ఎంపీ వద్దిరాజు ప్రశంసించారు. ఇలాగే, ఆయన మరిన్ని సినిమాలలో నటిస్తూ, సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ మరెన్నో పురస్కారాలు అందుకోవాలని, మరింత పేరుప్రఖ్యాతులు సంపాదించాలని ఎంపీ రవిచంద్ర ఆకాంక్షించారు.

# నష్టపోయిన కుటుంబానికీ చేయూతనీచ్చిన జవహర్ లాల్ యువజన సంఘం



మహబూబాబాద్ జిల్లా / కొత్తగూడ/ జనవరి 26(అక్షరం న్యూస్ ): మండలంలోని క్రిష్టాపురం గ్రామానికి చెందిన బంగారి సమ్మయ్య ఇల్లు ఇటీవల విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో పూర్తిగా దగ్ధం కాక ఆయా కుటుంబానికి జవహర్ లాల్ యువజన సంఘం సర్పంచ్ మల్లెల రణధీర్ బాసటగా నిలిచి మానవత్వాన్ని చాటుకొని ఆయా కుటుంబానికి నిత్యావసర సరుకులు,చేద్దర్లు బియ్యం వంట సామాగ్రి తో పాటు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు, యువజన సంఘం ముసాయిదా, యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ గ్రామంలో శుక్రవారం మేదరి సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కొంటు సంపత్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.

రమేశ్ మొలుగూరి, సబ్‌ఎడిటర్

# ఉత్తమ సీనియర్ అసిస్టెంట్‌గా అవార్డు అందుకున్న ధనలక్ష్మి



మహబూబాబాద్ జిల్లా/ గంగారం/ జనవరి26 (అక్షరం న్యూస్ ) ప్రభుత్వం ప్రతి సంవత్సరం వివిధ ప్రభుత్వ శాఖలలో విధి నిర్వహణలో సమర్థవంతమైన సేవలను అందించిన అధికారులకు వారి సేవలను గుర్తించి ప్రతిభా పురస్కారాలను అందించడం జరుగుతుంది. అందులో భాగంగానే మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలోని ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు ప్రజలకు ఉత్తమమైన సేవలను అందించినందుకు గాను మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ ధనలక్ష్మి ఉత్తమ అవార్డు కు ఎన్నికయ్యారు. ఇట్టి అవార్డును మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ గ్రౌండ్స్ లో జరిగిన 75 వ గణతంత్ర దినోత్సవం లో మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ బాగా పోలీస్ అధికారి ఎస్పీ చేతులమీదుగా ఉత్తమ సెక్రటరీ అవార్డును అందుకున్నారు. ఉత్తమ సీనియర్ అసిస్టెంట్ గా అవార్డు ధనలక్ష్మి కు పలువురు అభినందనలు తెలియజేశారు.

# కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందుకున్న ఎస్సై శ్రీధర్ కానిస్టేబుల్ శ్రీనివాస్



ఓదెల// పెద్దపల్లి జనవరి 26(అక్షరం న్యూస్)
75 గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ గ్రామంలో జరిగిన గణతంత్ర దినోత్సవం సందర్భంగా పొత్కపల్లి పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై ఎన్. శ్రీధర్ కానిస్టేబుల్ పి.శ్రీనివాస్ లకుశుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగాఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.డిసిపి ఎం.చేతన, అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ, శ్యామ్ ప్రసాద్ లాల్, సమక్షంలో ప్రశంసా పత్రం అందుకున్నారు పోలీస్ స్టేషన్లో బాధ్యతలు చేపట్టిన నుండి ప్రతి సమస్యను పరిష్కారం చేసే దిశగా చేస్తూ నిరంతరం కలవకుండా రామగుండం కమిషనర్ ఆదేశాల మేరకు అన్ని సమస్యలకు పరిష్కారం చేసినందుకు ప్రశంస పత్రాలను అందుకున్నారు

# బి ఆర్ ఎస్ యూత్ ప్రెసిడెంట్ దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు..



జనవరి 26(అక్షరం న్యూస్) ప్రగతి నగర్ లోని రెండవ వార్డులో ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రెసిడెంట్ దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో అర్నవి అపార్ట్మెంట్ సర్కిల్ వద్ద గణతంత్ర దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రంగరాయ ప్రసాద్, 8వ డివిజన్ కార్పొరేటర్ సురేష్ రెడ్డి,2వ డివిజన్ కార్పొరేటర్ చిట్ల దివాకర్ , ఎన్ ఎం సి ఆర్గనైజింగ్ సెక్రటరీ సాంబశివరెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు..

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609